మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :182 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 4-10-2026 పేజీలు 15 వేల 5/-



పిల్లల డిజిటల్ భద్రతకు..

సమిష్టి కృషి

- న్యాయ సేవల కార్యక్రమాలకు పూర్తి మద్దతు
- విక్రమ్ నాథ్ ఆధ్వర్యంలో దక్షిణాది ప్రాంతీయ సదస్సు
- అర్జున్‌రామ్ మెఘ్వాల్ సమక్షంలో కార్యక్రమ ప్రారంభం
- పిల్లల రక్షణలో తల్లిదండ్రుల పాత్ర కీలకం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 3:
ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ నేరాల నుంచి పిల్లలను రక్షించేందుకు న్యాయ సేవల ప్రాధికార సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. డిజిటల్ వేదికలపై పిల్లల భద్రతను బలోపేతం చేయడానికి రూపొందిస్తున్న అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామానికి చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పిల్లల రక్షణ, సంక్షేమం విషయంలో ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో "డిజిటల్ వేదికలపై పిల్లలకు రక్షణ, సులభంగా న్యాయం అందించడం -- ఆన్‌లైన్ లైంగిక వేధింపులను అరికట్టడం, పిల్లలకు అనుకూల న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడం" అనే అంశంపై హైదరాబాద్‌లో దక్షిణాది ప్రాంతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్‌రామ్ మెఘ్వాల్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి, జాతీయ న్యాయ సేవా ప్రాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు జస్టిస్ విక్రమ్ నాథ్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ అలోక్ అరాధే, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. సదస్సులో మాట్లాడిన



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలు, పిల్లల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం పలు ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. భరోసా కేంద్రాలు, బాలల సంరక్షణ విభాగాలు, సంక్షేమ కమిటీలు, ప్రత్యేక న్యాయస్థానాలు, న్యాయ సేవా సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వివరించారు. మహిళలు, పిల్లలకు ఒకేచోట పోలీసు, వైద్య, న్యాయ, మానసిక సలహా సేవలు అందించే భరోసా కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు. దేశంలోనే తొలి బాలల అనుకూల న్యాయస్థానాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

మిగతా 13లో...

త్వరలోనే ఎంఆర్ఎఫ్ఏ ఒప్పందం: ఐఏఎఫ్ చీఫ్



న్యూఢిల్లీ, అక్టోబరు 3:
ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మల్టీ రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్(ఎంఆర్ఎఫ్ఏ) ఒప్పందం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ఖరారయ్యే అవకాశం ఉందని ఐఏఎఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ తెలిపారు. ఈ నెల 8న ఎయిర్‌ఫోర్స్ డే సందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. మనకున్న మొత్తం సైనిక బలంలో వైమానిక శక్తి కీలకమై నదని, ఏఐ సాయంతో దాని సామర్థ్యాలను పెంచుకోవాల్సి ఉందని చెప్పారు. మనకు ఏఐ ఆధారిత దళం ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. యుద్ధ సన్నద్ధతకు స్వయం సమృద్ధి అత్యంత కీలకమన్నారు. రాబోయే సంవత్సరాల్లో ఐఏఎఫ్‌కు ఏటా 36 నుంచి 40 యుద్ధ విమానాలు అవసరమని, వాటి ఇంజన్లను దేశీయంగా ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందని ఐఏఎఫ్ చీఫ్ స్పష్టం చేశారు. స్వదేశీ యుద్ధ విమానాల తయారీ కార్యక్రమం అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్(ఏఎంసీఏ) ఆలస్యమైతే ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తామని పేర్కొన్నారు. భారత్‌కు సుఖోయ్-57 (ఎస్‌యూ-57) జెట్‌లను రష్యా ఆఫర్ చేసిందని, దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వెల్లడించారు.

శ్రీసిటీలో బాయిలర్ పేలుడు విషాదం

- నలుగురు కార్మికుల మృతితో తీవ్ర విషాదం
- చంద్రబాబు ఆదేశాలతో సహాయక చర్యలు
- లోకేశ్, అనిత సంతాపం వ్యక్తం

తిరుపతి, అక్టోబర్ 3:
తిరుపతి జిల్లా శ్రీసిటీలోని ఓ ప్రైవేటు పరిశ్రమలో శనివారం జరిగిన బాయిలర్ పేలుడు ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఫ్యాక్టరీలో ఉన్న వాటర్ బాయిలర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలిపోవడంతో నలుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో మరో వ్యక్తి తీవ్రంగా గాయపడగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో పరిశ్రమ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో కార్మికులు తమ విధుల్లో నిమగ్నమై ఉన్నట్లు సమాచారం. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు.



మిగతా 13లో...

ఓట్ల తొలగింపుపై

కాంగ్రెస్ ఆందోళన

- అక్టోబర్ 6న జిల్లా కేంద్రాల్లో నిరసనలు
- నవంబర్ 1న ఢిల్లీ ముట్టడికి పిలుపు
- ఎన్నికల సంఘం తీరుపై మహేష్ గౌడ్ విమర్శలు



మహిళా అభ్యర్థిపై

వ్యాఖ్యలు కలకలం

- ప్రచారంలో వ్యక్తిగత విమర్శలపై దుమారం
- సత్యభామకు అండగా నిలిచిన విజయ్
- ఎన్నికల వేళ తమిళ రాజకీయాల్లో ఉద్రిక్తత



ధరాపురం, అక్టోబర్ 3 :
తమిళనాడులో ధరాపురం ఉపఎన్నిక ప్రచారం సందర్భంగా టీవీకే అభ్యర్థి పి. సత్యభామపై డీఎంకే అధ్యక్షుడు ఎం.కె. స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీశాయి. సత్యభామను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యల్లో ఆమె శరీరాకృతిని ప్రస్తావించినట్లు ఆరోపణలు రావడంతో టీవీకే నాయకులు, పలువురు నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం ఎన్నికల ప్రచారంలో వ్యక్తిగత విమర్శలు, మహిళల గౌరవం వంటి అంశాలపై పెద్ద చర్చకు కారణమైంది. ఈ వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే వ్యవస్థాపకుడు విజయ్ తీవ్రంగా స్పందించారు. ఎన్నికల ప్రచారంలో ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలు చర్చించాల్సిన సమయంలో మహిళా అభ్యర్థిని వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకోవడం తగదని ఆయన పేర్కొన్నారు. రాజకీయ భేదాభిప్రాయాలు ఉండొచ్చని, కానీ మహిళల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదని స్పష్టం చేశారు. మహిళలపై అవమానకరమైన వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని విజయ్ తెలిపారు. సత్యభామకు తాను సంపూర్ణ మద్దతుగా నిలుస్తానని పేర్కొంటూ, రాజకీయ నాయకుడిగానే కాకుండా మహిళల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ తరహా వ్యాఖ్యలు రాజకీయ సంస్కృతికి హానికరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా, స్టాలిన్ వ్యాఖ్యలను టీవీకే మహిళా గౌరవాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని ఆరోపిస్తూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. మహిళలను అవమానించే వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని టీవీకే డిమాండ్ చేసింది. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ చర్చ కొనసాగుతోంది. అక్టోబర్ 6న జరగనున్న ధరాపురం ఉపఎన్నికకు ముందు టీవీకే, డీఎంకే మధ్య మాటల యుద్ధం మరింత వేడెక్కింది. ఒకవైపు పాలన, ప్రజా సమస్యలపై విమర్శలు కొనసాగుతుండగా, మరోవైపు వ్యక్తిగత వ్యాఖ్యల వివాదం ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉత్కంఠభరితంగా మార్చింది. ఉపఎన్నిక ఫలితం రాష్ట్ర రాజకీయాల్లో కీలక ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

డంపింగ్ యార్డులో కార్మికుడి మృతి

- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్
- రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి
- భద్రతా లోపాలపై విచారణ చేపట్టాలి
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



తుమ్మలతో

సర్వోత్తం రెడ్డి భేటీ


- రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి మర్యాదపూర్వక సమావేశం
- తుమ్మల నాగేశ్వర్ రావుతో ఎన్నికల అంశాల చర్చ

జవహర్ ద్వీప్‌కు

ప్లాస్టిక్ రహిత గుర్తింపు

- దేశంలోనే తొలి చమురు టెర్మినల్‌గా ఘనత
- స్వచ్ఛత కార్యక్రమంలో అధికారిక ప్రకటన
- పోర్టు ప్రాంతాల్లో విస్తృత పరిశుభ్రత చర్యలు

ముంబై, అక్టోబర్ 3:
ముంబైలోని జవహర్ ద్వీప్ దేశంలోనే తొలి ప్లాస్టిక్ రహిత చమురు టెర్మినల్‌గా గుర్తింపు పొందింది. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమం-2026లో ఈ ప్రకటన చేశారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ చేపట్టిన చర్యల ఫలితంగా ఈ గుర్తింపు లభించినట్లు అధికారులు తెలిపారు. ముంబైలోని ఇందిరా డాక్ పరిధిలో గల గ్రే గేట్ వద్ద నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో కేంద్ర ఓడరేవులు, నౌకాయాన శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణపై అవగాహన పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పోర్టు పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఇందిరా డాక్ దక్షిణ ప్రాంతం, సముద్ర పరిశుభ్రత చర్యలు, ఓడరేవు సదుపాయాల పరిసరాలు, ఇతర కీలక ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తలు ఇందులో పాల్గొన్నారు. పోర్టు ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా



నిరోధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే పదార్థాల వినియోగాన్ని తగ్గించి, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

మిగతా 13లో...



ప్రేమ వ్యవహారం

విషాదాంతం

- ప్రియురాలిపై దాడి చేసిన యువకుడు
- భవనం పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నం
- చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఎల్‌నినో పరిస్థితుల్లో చెక్‌డ్యామ్ నిర్మాణంతో రైతులకు ఎంతో ప్రయోజనం

కట్టుకాచారం గ్రామంలో 35 నెలల్లో రూ.13.50 కోట్లతో అభివృద్ధి, కార్యక్రమాలు

బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి





నేలకొండపల్లి అక్టోబర్ 2 మీడియా టుడే ప్రతినిధి

ప్రజా ప్రభుత్వం పేదల ఇంటికే సంక్షేమాన్ని చేరవేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం నేలకొండపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.తో కలిసి మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కట్టుకాచారం గ్రామంలో పాలేరు వాగుపై రూ.6.65 కోట్ల వ్యయంతో నిర్మించిన చెక్‌డ్యామ్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం కట్టుకాచారం పీపీవీ నుంచి బట్టుకుంటవాగు వరకు రూ.2.50 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.రూ.6.65 కోట్లతో నిర్మించిన చెక్‌డ్యామ్‌ను ప్రారంభించడం ఎంతో సంతృప్తినిచ్చిం దని అన్నారు. ఈ చెక్‌డ్యామ్‌తో కట్టుకాచారం, కొత్తగూడెం, పరిసర గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. కట్టుకాచారం పీపీవీ నుంచి బట్టుకుంటవాగు వరకు రూ.2.50 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి తెలిపారు.రాయగూడెం నుంచి తక్కెళ్లపాడు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు, కట్టుకాచారం గ్రామ అంతర్గత రోడ్లకు రూ.52 లక్షలు, విద్యుత్ లైన్ల మార్పిడికి రూ.7.50 లక్షలు, తాగునీటి వసతుల కోసం రూ.3.50 లక్షలు, అంగన్‌వాడీ భవనం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కట్టుకాచారం గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 35 నెలల్లో సుమారు రూ.13.50 కోట్లతో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎల్‌నినో పరిస్థితులు నెలకొన్నాయని, దీంతో నీటి లభ్యతపై ప్రభావం పడుతోందని మంత్రి అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కట్టుకాచారం వద్ద చెక్‌డ్యామ్ నిర్మాణం పూర్తవడం రైతులకు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. చెక్ డ్యామ్ వల్ల భూగర్భ జలాలు పెరగడంతో పాటు సాగునీటి లభ్యత మెరుగుపడు తుందని అన్నారు. చెక్‌డ్యామ్ నిర్మాణంతో రైతులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా తాగునీటి సమస్య కూడా ఏర్పడుతోందని, ఎల్‌నినో ప్రభావంతో అనేక గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఎదురవు తున్నాయని మంత్రి తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి కూడా సవాలుగా మారుతున్న నేపథ్యంలో తెలంగాణలో విద్యుత్ సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని చెప్పారు.తెలంగాణను ప్రపంచంలోని అభివృద్ధి చెందిన ప్రాంతాలతో పోటీ పడేలా ముందుకు తీసుకెళ్లేందుకు విద్యుత్ ఎంతో అవసరమని మంత్రి అన్నారు. సౌర, తదితర ప్రత్యామ్నాయ వనరుల నుంచి విద్యుత్‌ను సమకూర్చుకు నేందుకు రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను వారి ఇంటి వద్దకే అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మఇల్లుఅర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి కులం, మతం, రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీలకు మద్దతు ఇచ్చే అర్హులైన కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని తెలిపారు.మొదటి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటికే 2.25 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. రెండవ విడతలో సుమారు 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని, హైదరాబాద్‌లో మరో లక్ష ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నామని వివరించారు .చెక్‌డ్యామ్‌తో2 50ఎకరాలఆయకట్టుకుసాగునీరు ఇటీవల సమీప గ్రామంలో పర్యటించిన సమయంలో చెక్‌డ్యామ్ వల్ల రైతులు ఎంతో సంతోషంగా ఉన్నట్లు గమనించామని తెలిపారు. కట్టుకాచారం వద్ద నిర్మించిన చెక్‌డ్యామ్ ద్వారా సుమారు 250ఎకరాల ఆయకట్టుకుసాగునీటి ప్రయోజనం కలుగుతుందని అన్నారు.ఈ చెక్‌డ్యామ్‌తో భూగర్భ జలాలు కూడా మెరుగుపడతాయని, గ్రామంలో నీటికి ఇబ్బంది లేకుండా నీటి లభ్యత పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రూ.6.65 కోట్ల వ్యయంతో చేపట్టిన చెక్‌డ్యామ్ నిర్మాణ పనులను కేవలం ఆరు నెలల్లోనే పూర్తి చేసినట్లు చెప్పారు.ప్రస్తుత సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో ఈ చెక్‌డ్యామ్ రైతులకు, గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి నేలకొండపల్లి మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ వాసంతి, ఎస్‌ఈ ఎం. వెంకటేశ్వర్లు, పీఆర్ ఎస్‌ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్‌ఈ యుగంధర్ రావు, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ సైదులు, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలిగోవిందరావు. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్. సీతారాములు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జెర్రీ పోతుల సత్యనారాయణ. బొడ్డు బొందయ్య. అనాసాగరం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ మదర్ సాబ్. బోదులబండ గ్రామపంచాయతీ సర్పంచ్. కట్టెకోల నాగార్జున.రాయి గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ బోయినవేణు.ప్రజాప్రతినిధులువివిధ శాఖల అధికారులు, రైతులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న ఆశా కార్యకర్త

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 3):



అచ్చంపేట పట్టణంలోని ఏడవ వార్డు పరిధిలోగల మహేంద్ర నగర్ కాలనీకి చెందిన ఆశా వర్కర్ కల్పన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఈ సందర్భంగా హైదరాబాదులోనే నేమ్స్ ఆసుపత్రి వైద్యులు ఆమెకు రెండు కాళ్ళను తొలగించారు భర్త లేదు, కొడుకు, కూతురు, ఉన్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం మరో మూడు లక్షలు అవసరం ఉందని వైద్యులు తెలుపగా దాతలు సహాయం కోసం ఆశా కార్యకర్త కల్పన ఎదురుచూస్తుంది. తనను దాతలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు. ఎండి సయ్యద్

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 3):



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం రెండో శనివారం మరియు ప్రభుత్వ సెలవుల్లో విద్యార్థుల మెదడు పై భారం మోపి స్పెషల్ క్లాసులోపేరిట నడుపుతున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలుతీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్ డిమాండ్ చేశారు.అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ప్రవేట్ పాఠశాలల్లో ఆదివారం రెండో శనివారం మరియు ప్రభుత్వ సెలవుల్లో విద్యార్థుల మెదడుపై భారం మోపుతూ స్పెషల్ క్లాసుల పేరిట నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కి వినతి పత్రం సమర్పించారుఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి సయ్యద్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు ఆదివారంమరియు రెండో శనివారం ప్రభుత్వ సెలవుల్లో విద్యార్థుల మెదడుపై భారం మోపే విధంగా స్పెషల్ క్లాసులు నడుపుతున్నారని నడిపే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓకి వినతి పత్రంలో తెలియజేశామని అన్నారు అదేవిధంగా స్పెషల్ క్లాసులు మరియు ఆదివారాలు పాఠశాలలు నడపడం అది ప్రభుత్వాన్ని బంధాలకు విరుద్ధమని వారు అన్నారు వెంటనే అధికారులు స్పందించి అట్టి వారాలో ప్రభుత్వ సెలవులు నడిపే పాఠశాలల ను సందర్శించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోలేని ఎడల యూఎస్ఎఫ్ఐ గా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు అన్నారు.

బ్యాడ్మింటన్‌లో సంగారెడ్డి పోలీసుల సత్తా

బంగారు, కాంస్య పతకాలు సాధించిన సిబ్బంది -పతక విజేతలకు ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందనలు

సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,అక్టోబరు 3.

తెలంగాణ పోలీస్ అకాడమీ, హైదరాబాద్‌లో నిర్వహించిన 5వ తెలంగాణ బ్యాడ్మింటన్ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో సంగారెడ్డి జిల్లా పోలీసు సిబ్బంది సత్తా చాటారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి బంగారు, కాంస్య పతకాలను సాధించారు. దీంతో జిల్లా పోలీసు శాఖకు క్రీడా రంగంలో మరోసారి గుర్తింపు లభించింది.50 ఏళ్లకు పైబడిన వయస్సు విభాగంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఈ.డి. సజీవ్ అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించారు. అదే విధంగా మహిళల ఓపెన్ డబుల్స్ విభాగంలో సంగారెడ్డి జిల్లా పోలీసు సిబ్బంది శ్రావ్య, ధరణి జోడీ కాంస్య పతకం సాధించింది. రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా తరపున పాల్గొని పతకాలు సాధించడం పట్ల పోలీసు అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.పతకాలు సాధించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ శాలువాతో సత్కరించి అభినందించారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖకు గౌరవం తీసుకురావడం అభినందనీయమని అన్నారు.పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించడంతో పాటు క్రీడల్లోనూ తమ ప్రతిభను చాటాలని ఎస్పీ సూచించారు. క్రీడలు పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విధి ఒత్తిడిని అధిగమిం చేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.జిల్లా పోలీసు శాఖ తరపున రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను ప్రోత్సహిస్తామని ఎస్పీ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖకు



మరింత పేరు తీసుకురావాలని పతక విజేతలకు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఏఆర్ డీఎస్పీ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఎస్ఆర్ సీడ్స్ వారి ఆధ్వర్యంలో బ్రహ్మోస్ బీజీ 2 ప్రదర్శన



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03(మీడియా టుడే)

ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల్ కమాన గ్రామంలో ఎల్ఎస్ఆర్ సీడ్స్ వారి ఆధ్వర్యంలో బ్రహ్మోస్ బీజీ 2 పత్తి రకాన్ని ప్రదర్శించడం జరిగింది. లోబాడీ. పత్రు పత్తి చేనులో నిర్వహించడం జరిగింది. 13 గ్రామాల రైతులు సుమారు 356 మంది వీక్షించడం జరిగింది . దీంట్లో కంపెనీ ప్రతినిధులు ఎన్. తిరుపతి మరియు డిస్ట్రిబ్యూటర్ (శ్రీరామ ఆగ్రో ఏజెన్సీస్ లక్షట్ పేట), డీలర్స్ (వైష్ణవి ట్రేడర్స్ వాంకిడి) రైతులు పాల్గొనడం జరిగింది కంపెనీ ప్రతినిధులు వచ్చి ఎన్. తిరుపతి ఆర్ ఎమ్ మాట్లాడుతూ "బ్రహ్మోస్ " బీజీ 2 విత్తనము ఇది చాలా బరువైన కాయ పెద్ద కాయలు మరియు ఎక్కువ కొమ్మలు వస్తుంది అలాగే దిగుబడిని ఎక్కువగా ఇస్తుంది అలాగే పురుగు మరియు దోమ, పేను బంక మొదలగు తెగుళ్ళని తట్టుకోగల శక్తి ఉన్నది అని వెల్లడించారు. రైతు పత్రు మరియు ఇతర రైతులు కూడా సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి సేల్స్ ఆఫీసర్స్ కే.నరేష్ . ఇతర జిల్లాలోనీ సేల్స్ ఆఫీసర్స్ మహేందర్, జీవన్ , సత్యనారాయణ కూడా వీక్షించడం జరిగింది.

12 ఏళ్ల నిరీక్షణకు తెర - ఆటో కార్మికుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం

ఆటో మీటర్ రీడింగ్, రేట్ల సవరణపై INTUC నేతల హర్షం

కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కీలక నిర్ణయం

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) , అక్టోబర్ 3

: హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలోని ఆటో కార్మికుల చిరకాల డిమాండ్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం చూపడంపై ×మీఖజ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సుమారు 12 ఏళ్ళుగా సవరించని ఆటో మీటర్ రీడింగ్, ఛార్జీల రేట్లను సవరించే నిర్ణయం తీసుకోవడం ద్వారా ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించిందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ×మీఖజ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, ×మీఖజ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గోదా మల్లేష్, ×మీఖజ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న ఆటో కార్మికుల న్యాయమైన డిమాండ్‌పై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్పందించడం అభినందనీయమన్నారు.ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, పెరుగుతున్న నిర్వహణ ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వారికి ఉపశమనం కలిగించే విధంగా ఉందని వారు తెలిపారు. కార్మికుల జీవనోపాధికి భరోసా కల్పించడంతో పాటు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా మీటర్ రీడింగ్, రేట్లను సవరించడం స్వాగతించదగిన నిర్ణయమని పేర్కొన్నారు.

ప్రజా భవన్‌లో జీవో విడుదల

ఈ మేరకు సంబంధిత జీవోను అక్టోబర్ 2, 2026న ప్రజా భవన్‌లో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విడుదల చేసినట్లు ×మీఖజ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ మరియు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ఎమ్మెల్సీ, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల తరపున కృతజ్ఞతలు



ఆటో కార్మికుల సమస్యలను కేవలం హామీలకే పరిమితం చేయకుండా, వాటిపై నిర్ణయాలు తీసుకుని అమలు దిశగా ముందుకు సాగుతున్న ప్రభుత్వానికి ×మీఖజ నాయకులు ఆటో కార్మికుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఆటో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం భవిష్యత్తులోనూ మరిన్ని చర్యలు చేపట్టాలని వారు కోరారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ×మీఖజ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

కోదాడలో 37వ ది చెన్నై షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

దసరా, దీపావళి సందర్భంగా ప్రజలు సదవకాశాన్ని వినియోగించుకోవాలి

వ్యాపార రంగంలో అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్ష

కోదాడ, అక్టోబర్ 03 (మీడియా టుడే)–



కోదాడలో నూతనంగా ఏర్పాటు చేసిన 37వ చెన్నై షాపింగ్ మాల్‌ను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెన్నై షాపింగ్ మాల్ యాజమాన్యం వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధిస్తూ అంచెల ంచెలుగా ఎదగాలని ఆకాంక్షిం చారు. దసరా, దీపావళి పండుగల సందర్భంగా ప్రజలు షాపింగ్ మాల్‌లో అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం సేల్స్ కౌంటర్‌ను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించగా, తొలి కొనుగోలును కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి చేశారు.ప్రారంభోత్సవం సందర్భంగా వేద పండితులు మంత్రోచ్చరణల మధ్య ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఆశీర్వదించారు. అనంతరం చెన్నై షాపింగ్ మాల్ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ బాబు, వైస్ చైర్మన్ మల్లీశ్వరి , మున్సిపల్ కమిషనర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సరూర్‌నగర్‌లో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) , అక్టోబర్ 3:

సరూర్‌నగర్‌లోని చెరుకుతోట కాలనీ కమ్యూనిటీ హాల్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ ముఖ్యంగా పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం అవసరమన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు రేషన్ సేవలు మరింత సులభతరం కావడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని సూచించారు.స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బేర బాలన్న, చిక్కుల శివప్రసాద్, ఆకుల అరవింద్, ఇమ్రాన్ అలీ, రంజిత్, భాస్కర్, ఆసిఫ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గ్రీన్ హోమ్స్ నుంచి గాంధీనగర్ చౌరస్తా వరకు రోడ్ డివైడర్ పనులకు శంకుస్థాపన

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 03 న్యూస్



మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో రహదారి మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా బడంగ్‌పేట్ సర్కిల్ నాదర్‌గుల్ డివిజన్‌లో రోడ్ డివైడర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.నాదర్‌గుల్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హోమ్స్ కాలనీ నుంచి గాంధీనగర్ చౌరస్తా వరకు చేపట్టనున్న రోడ్ డివైడర్ పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు.ప్రధాన రహదారిపై పెరుగుతున్న రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం, రహదారి భద్రతను మెరుగుపరచడం, వాహనదారులు మరియు ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడం లక్ష్యంగా ఈ పనులను చేపడుతున్నట్లు తెలిపారు.రోడ్ డివైడర్ నిర్మాణం పూర్తయితే రహదారిపై ట్రాఫిక్ నిర్వహణ మరింత సులభతరం కావడంతో పాటు ప్రమాదాల నివారణకు కూడా దోహదపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట పట్టణం నగర్ రాం నగర్ కాలనీలో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 3):



అచ్చంపేట పట్టణంలోని నగర్ రామ్ నగర్ కాలనీలో శనివారం మున్సిపల్ కమిషనర్ అధికారులు కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పర్యటించారు.కాలనీవాసులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, డ్రైనేజీ తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రజలు తెలిపిన సమస్యలను సంబంధిత మున్సిపల్ అధికారులు కమిషనర్ వార్డ్ ఆఫీసర్ కి వెంటనే సమస్యను తెలియజేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు, వార్డు సిబ్బంది, పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 03:రామన్నపేట,ప్రతినిధి



వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు కందుల హనుమంతు మేడి ముకుంద మాట్లాడుతూ ఈనెల .6.న. హైదరాబాదులో ఉపాధి హామీ కమిషనర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు పేదల కడుపులు కొట్టి. పెద్దలకు దోచి పెట్టే విధంగా చర్యలు చేపడుతున్నదని కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతున్నదని కేంద్ర ప్రభుత్వం 60. శాతం రాష్ట్ర ప్రభుత్వము 40. శాతం కొర్రీలు పెడుతూ పనికి పేదలను దూరం చేసే కుట్ర జరుగుతున్నదని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు భావనగంటి నాగేష్,వల్ల మల్ల నరసింహ,కొమ్ము అంజయ్య,బొడిగ రజిత, రవి తదితరులు పాల్గొన్నారు

జిల్లా కాంగ్రెస్ నాయకులు జెల్లా వెంకటేశం జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 03: రామన్నపేట,ప్రతినిధి

పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జెల్లా వెంకటేశం పుట్టిన రోజు సందర్భంగా జిల్లా పరిషత్ విశ్రాంతిభవనంలో శాలువాలు కప్పి సన్మానించి.కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపనారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్, ఉప సర్పంచ్ మోటే రమేష్,మాజీ ఎంపిటిసి సాల్వేర్ అశోక్,గుత్త నర్సిరెడ్డి,బొడ్డు సాలయ్య, మొహమ్మద్ నాసర్, గోదాస్ శ్రీమన్నారాయణ, మొహమ్మద్ అక్రమ్,కేశవ్ దాస్ వెంకటేశం,కోట సుధాకర్,సాల్వేర్ లింగం, బొడ్డు శంకరయ్య,కొండ శేఖర్ గౌడ్,కొమ్ము శేఖర్, గొరిగే శేఖర్,గొలుసుల ప్రసాద్,మొహమ్మద్ రిజ్వాన్,మిర్జా ఇనాయ తుల్లా,బేక్ ముహమ్మద్ అజార్,మహమ్మద్ జానీ, లవణం సాయి,కక్కిరేణి రవీందర్,తెల్ల ప్రసాద్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జువాజి శ్రీకాంత్,పట్టణ మహిళా అధ్యక్షురాలు ఖైరబోయిన శోభ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే అక్టోబర్03:



జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం రోజు కొడకండ్ల మండల కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ , మండల కాంగ్రెస్ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి అందించిన సేవలను, ఆయన అహింసా మార్గం, సత్యాగ్రహ స్ఫూర్తిని స్మరించుకున్నారు. గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , ధర్మారపు బిక్షపతి , మండల యూత్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్, సో సైటీ డైరెక్టర్ గుండెబోయిన ఉప్పలయ్య, బొమ్మరబోయిన శివ కుమార్, పనస శ్రీనివాస్.ఏఎంసీ డైరెక్టర్ బత్తుల వెంకన్న సోమరపు శ్రీకాంత్ , నాగరాజు. వార్డు సభ్యులు వంశీ.నాయిని కనకయ్య, సోమరపు ఐలయ్య , అందే మల్లయ్య, అందే ఎల్లయ్య,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బస్తీ బాటలో ప్రజల సమస్యలపై ఆరా

11వ వార్డు గంగాభవాని వీధిలో పర్యటించిన ప్రజాప్రతినిధులు



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 3)

అచ్చంఫ్ఫపేట పట్టణంలోని 11వ వార్డు రాంనగర్ కాలనీ, గంగాభవాని వీధిలో బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా శనివారం టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రజల వద్దకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమస్యలను మున్సిపల్ కమిషనర్ మురళి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే చర్యలు చేపట్టి పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశించారు.కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, విద్యుత్ స్తంభాలు, మంచినీటి సౌకర్యం వంటి మౌలిక వసతులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, మాజీ అంతటి రజిత, మల్లేష్, మహమ్మద్ రఫీ, 11వ వార్డు మధునాగుల సంధ్య, చందు, కోఆప్షన్ సభ్యుడు, ఎంపీటీసీ రాములు, మద్దిమడుగు దేవస్థానం మాజీ చైర్మన్ విష్ణుమూర్తి, కాంగ్రెస్ యువజన నేత సాత్పాటి రవికుమార్, ఎం.డి. ఖాదర్, కాశన్న యాదవ్, గంగాభవాని కాలనీ అధ్యక్షుడు సునీల్ కుమార్ యాదవ్, రవికుమార్, వరదరాజు, శ్రీనివాస్, మేస్త్రి తిరుపతయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లింగాల గురుకులంలో మౌలిక వసతుల మెరుగుదలకు తక్షణ చర్యలు,

విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన పనులు చేపట్టాలి.

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్.



మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 3):

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని లింగాల మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గురుకుల విద్యాలయ ప్రాంగణంలో జేసీబీ సహాయంతో చేపడుతున్న పరిసరాల శుభ్రత పనులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న వసతులు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు, టాయిలెట్లు, భవనాల పరిస్థితి తదితర మౌలిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.గురుకులంలోని టాయిలెట్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు పాత భవనాలకు పెయింటింగ్ వేయించాలని, అవసరమైన చోట్ల భవనాల మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనుల నిర్వహణలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులకు పరిశుభ్రమైన,సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం అధికారుల బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. గురుకులంలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులను మెరుగుపరచి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎమ్మార్వో వెంకటేష్, లింగాల గ్రామ సర్పంచ్ ఈశ్వరమ్మ, సంబంధిత అధికారులు ఉన్నారు.

ఓబీసీ కులగణన సాధన కోసం అక్టోబర్ 4న శంషాబాద్‌లో భారీ బహిరంగ సభ

ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 03 న్యూస్

జాతీయ జనగణనలో ఓబీసీ కులాల గణన చేపట్టాలనే డిమాండ్‌తో టీపీసీసీ ఓబీసీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 4న శంషాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి తెలిపారు.కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) పిలుపు మేరకు, సభకు మద్దతుగా ప్రశాంతి హిల్స్ డివిజన్ 58లో సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 4వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు శంషాబాద్ గొల్లపల్లి రోడ్డులో జరిగే భారీ బహిరంగ సభకు మహేశ్వరం నియోజకవర్గం నుంచి వేలాది మంది తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, మహిళా నాయకులు, యువజన నాయకులు, చీఖ×, రాజ సెల్, ×చీఖజ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని గోపాల్ రెడ్డి కోరారు. జాతీయ జనగణనలో ఓబీసీ కులాల గణన చేపట్టడం ద్వారా ఆయా వర్గాలకు సంబంధించిన సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సమగ్ర సమాచారం అందుబాటులోకి వస్తుందని, ఈ అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ ప్రెస్‌మీట్‌లో రాష్ట్ర నాయకులు మట్ట సత్యనారాయణ, గడివేముల కృష్ణ, చీఖ× జనరల్ సెక్రటరీ అక్కిరెడ్డి దీక్షిత్, రాజ సెల్ అధ్యక్షులు మదరి శ్రీనివాస్, ధరావత్ స్వామి నాయక్, నక్క బాలకృష్ణ, లక్ష్మాచారి, మహిళా అధ్యక్షురాలు కాట్నే పద్మశ్రీ, రాష్ట్ర మహిళా సెక్రటరీ అరుణ, అంజయ్య, గట్టు వీరయ్య, పన్నాల సురేష్, టిట్ల కృష్ణ, గుడేటి నర్సింహా, ఆలమూరు శ్రీనివాస్ రావు, జగన్, పుల్లయ్య, తీర్మాల్ రెడ్డి, శ్రీనివాస్ రావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం

సాగు విధానం, నీటి లభ్యతపై రైతులతో వివరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్.

మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 3):

ఆయిల్‌ఫామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా మెరుగైన ఆదాయాన్ని అందించే ప్రత్యామ్నాయ పంటగా ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు.శనివారం అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం పోలిశెట్టిపల్లి గ్రామంలో రైతులు శ్యాంసుందర్ రెడ్డి, హనుమంత రెడ్డి తమ 8 ఎకరాల వ్యవసాయ భూమిలో ఆయిల్‌ఫామ్ సాగు కోసం తీసుకువచ్చిన 400 మొక్కలను ఏర్పాటు చేస్తున్న విధానాన్ని అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్ర తో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆయిల్‌ఫామ్ సాగుకు అవసరమైన నీటి లభ్యత, మొక్కల నాటే విధానం, మొక్కల సంరక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తలు, ఇప్పటివరకు అయిన వ్యయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయిల్‌ఫామ్ సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అనంతరం పోలిశెట్టిపల్లి క్లస్టర్ రైతు వేదికలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపై జరిగిన కార్యక్రమాన్ని వీక్షించారు.అనంతరం వీరాంజపల్లి గ్రామంలో సెంట్రల్ కిచెన్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు అవసరమైన కూరగాయలు,ఆకుకూరలు, పండ్ల తోటల సాగు, పెంపకానికి అనువైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యంగా రాష్ట్రంలో సెంట్రల్ కిచెన్‌ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.



అవసరమైన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను స్థానికంగా సాగు చేసి వినియోగించుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, అచ్చంపేట డివిజన్ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

వన్యప్రాణి సంరక్షణకు చట్టాలపై అవగాహన అవసరం

అమ్రాబాద్ డివిజన్ ఫ్రంట్‌లైన్ సిబ్బందికి లా ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్‌షాప్.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 3):

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా అమ్రాబాద్ డివిజన్ ఫ్రంట్‌లైన్ సిబ్బందికి వన్యప్రాణి సంరక్షణ చట్టాలు, చట్టపరమైన ప్రక్రియలు మరియు కేసుల నమోదుపై శనివారం అవగాహన కల్పించేందుకు లా ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్‌షాప్ నిర్వహించారు. సెంటర్ ఫర్ వైల్డ్‌లైఫ్ స్టడీస్, హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ సంయుక్తంగా తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ సహకారంతో అచ్చంపేటలోని చెంచుసింఘా హాల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సెంటర్ ఫర్ వైల్డ్‌లైఫ్ స్టడీస్‌కు చెందిన న్యాయవాది తిరుపతి వన్యప్రాణి సంబంధిత కేసుల్లో చట్టపరమైన అంశాలు, లీగల్ డాక్యుమెంటేషన్ అండ్ సీజర్ విధానాలు కేసుల నమోదులో అనుసరించాల్సిన ప్రక్రియలు, చట్టపరమైన లోపాల విశ్లేషణ (లీగల్ గ్యాప్ ఎనాలిసిస్) తదితర అంశాలపై ఫ్రంట్‌లైన్ సిబ్బందికి వివరించారు. అలాగే వన్యప్రాణి సంరక్షణ చట్టం--1972 దానికి జరిగిన ఇటీవలి సవరణలు, వాటి అమలుకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు.అటవీ ప్రాంతాల్లో అక్రమ వేట, వన్యప్రాణుల అక్రమ రవాణా, వన్యప్రాణి ఉత్పత్తుల అక్రమ వ్యాపారం వంటి నేరాలను సమర్థవంతంగా అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి చట్టపరమైన పరిజ్ఞానం ఎంతో అవసరమని వక్తలు పేర్కొన్నారు. నేరం జరిగిన సందర్భంలో ఆధారాల సేకరణ, స్వాధీనం కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ డీఎఫ్ఓ రేవంత్ చంద్ర, అమ్రాబాద్ ఎఫ్‌డీఓ యశ్ చంద్ర ప్రకాశ్ సింఘాల్, హైటికాస్ నుంచి బాపురెడ్డి, అకీల్, నవీన్, ఎఫ్ఆర్ఓలు సవిత, వీరేష్, చంద్రకాంత్ రెడ్డి, డిప్యూటీ రేంజ్ అధికారులు, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, బయాలజిస్ట్ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.వన్యప్రాణి సంరక్షణలో అటవీ శాఖ ఫ్రంట్‌లైన్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నందున, వారికి చట్టపరమైన అంశాలపై నిరంతర శిక్షణలు అందించడం ద్వారా వన్యప్రాణులపై జరుగుతున్న నేరాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

నందుపల్లిలో ఘనంగా హజ్రత్ సయ్యదిన మహబూబ్ సుభాని దర్గా ఉర్సు ఉత్సవాలు

ప్రత్యేక ప్రార్థనలు, దువా నిర్వహించిన నిర్వాహకులు

- పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామస్థులు, ముస్లిం సోదరులు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి), అక్టోబర్ 3:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నందుపల్లి గ్రామంలో హజ్రత్ సయ్యదిన మహబూబ్ సుభాని రహమతుల్లా అలై దర్గా ఉర్సు ఇ షరీఫ్ గ్రంధోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో దువా చేశారు.ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో, పిల్లాపాపలతో ఎల్లప్పుడూ ఆనందంగా జీవించాలని ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత కొనసాగాలని ఆకాంక్షించారు.ఉర్సు ఉత్సవాలకు నందుపల్లి గ్రామస్థులు, ముస్లిం సోదరులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా దర్గా పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో నందుపల్లి గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ, ఉప సర్పంచ్, ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ ఎజాస్, గ్రామపంచాయతీ సభ్యులు దేశపాక సంతోష్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, ఉపాధ్యక్షులు మొహమ్మద్ సాదిక్, షేక్ హబీబ్, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజా పాషా, కోశాధికారి మొహమ్మద్ ఖయ్యూం ఖాన్ పాల్గొన్నారు.అలాగే కమిటీ సభ్యులు మొహమ్మద్ ఇస్మాయిల్, షేక్ ఖలీల్, మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ ఉస్మాన్, గ్రామ పెద్దలు షేక్ అబ్దుల్ కరీం, సయ్యద్ అలీ, మహమ్మద్ అజీజ్, షేక్ సాబీర్, మహేశ్వరం ముస్లిం సొసైటీ మండల కార్యదర్శి మొహమ్మద్ జలాలుద్దీన్, సభ్యులు మొహమ్మద్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.నందుపల్లి గ్రామ యువకులు షేక్ గౌస్ పాషా, సైఫ్, ఫయాజ్, అంజత్, మోసిన్, షరీఫ్, అన్వర్ తదితరులు ఉర్సు ఉత్సవాల నిర్వహణలో పాల్గొన్నారు.

ఏఐ-ఆధారిత మధుమేహ అంచనాపై పరిశోధనకు పీహెచ్.డీ



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 3 :

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకుడు సంతోష్ కుమార్ బెజుగం డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'రోగి సహాయం కోసం హైబ్రిడ్ డీప్ ఎన్సెంబుల్ నెట్ వర్కును ఉపయోగించి మధుమేహ అంచనా'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్, ఈఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి. జ్యోతి శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ పరిశోధన, ముందస్తు మధుమేహ ప్రమాద అంచనా కోసం ఒక తెలివైన, విశ్వసనీయమైన ఫ్రేమ్ వర్కును అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టినట్టు తెలియజేశారు. దీని ముఖ్య ఫలితాలలో ఒకటి, రోగి డేటాలోని సంక్లిష్ట నమూనాలను సంగ్రహించడానికి పరిపూరక అభ్యాస విధానాలను ఏకీకృతం చేసే ఒక ఆప్టిమైజ్డ్ సీరియల్ కాస్కేడెడ్ కన్వల్యూషనల్ ఎన్సెంబుల్ నెట్ వర్కు (రాజజుచీ)ను రూపొందించారన్నారు. ప్రతిపాదిత ఫ్రేమ్ వర్కు సుమారు 98.98 శాతం ప్రయోగాత్మక అంచనా కచ్చితత్వాన్ని సాధించిందని తెలిపారు. ఇది ముందస్తు ప్రమాద గుర్తింపు, ఏఐ-ఆధారిత రోగి సహాయం కోసం దాని సామర్థ్యాన్ని తెలియజేస్తోందన్నారు. ఈ పరిశోధన క్లినికల్ నిర్ణయ మద్దతు, ధరించగలిగే ఆరోగ్య సంరక్షణ సాంకేతికతలు, స్మార్ట్ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలలో భవిష్యత్ వినియోగానికి ఒక ఆశాజనకమైన పునాదిని అందిస్తుందని, ఇది మరింత వ్యక్తిగతీకరించిన, అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణకు దోహదపడుతుందని వివరించారు. డాక్టర్ సంతోష్ కుమార్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.ఎం.ప్రశాంత, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అనంతగిరి బస్సు ప్రమాద ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

సమాచారం తెలిసిన వెంటనే ఘటన స్థలానికి వెళ్లిన ఎమ్మెల్యే జిఎంఆర్ -వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులకు పరామర్శ.. -మృతుల కుటుంబాలకు ఓదార్పు..

మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచన.. -మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఎక్స్-గ్రేషియా..

10 లక్షల రూపాయలు ఎక్స్-గ్రేషియా ఇవ్వాలని డిమాండ్.. -మృతులు, క్షతగాత్రులంతా పటాన్ చెరు మండలం క్యాసారం గ్రామస్తులు..

బంధువుల అంత్యక్రియలకు వెళ్తున్న సమయంలో ప్రమాద ఘటన..



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 3 :

వికారాబాద్ జిల్లా అనంతగిరి ఘాట్ రోడ్డులో ప్రైవేటు బస్సు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు. బస్సులో ప్రయాణిస్తున్న వారంతా సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల పరిధిలోని క్యాసారం గ్రామస్తులు. సమాచారం అందిన వెంటనే హుటాహుటిన వికారాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులకు పరామర్శ. మెరుగైన వైద్య చికిత్స కోసం వెంటనే కార్పొరేట్ ఆస్పత్రులకు తరలించాలని అధికారులకు సూచన. మృతుల కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ప్రైవేట్ ట్రావెల్ డ్రైవర్ నిర్లక్ష్యం మూలంగానే ఘటన చోటుచేసుకుందని అన్నారు. ప్రమాద ఘటనపై పూర్తి విచారణ జరిపించి.. కారకులైన వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు, క్షతగాత్రులకు 10 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం సైతం బాధితులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఓకే గ్రామానికి చెందిన ఐదుగురు మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే

"డిజిటల్ వేదికలపై పిల్లలకు రక్షణ, సులభంగా న్యాయం అందించడం

ఆన్‌లైన్ లైంగిక వేధింపులను అరికట్టడం, పిల్లలకు అనుకూలమైన న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడం



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 03:
పిల్లలు ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ నేరాలకు గురికాకుండా వారికి అవసరమైన భద్రత, సంరక్షణ కోసం న్యాయ సేవల ప్రాధికార సంస్థ ౹+ూూూ సూచనలు, కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతునిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డిజిటల్ వేదికలపై పిల్లల రక్షణ కోసం వ్యవస్థలను బలోపేతం చేయడానికి న్యాయసేవల సంస్థలు చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రతి గ్రామానికి చేరేలా ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుందని చెప్పారు. జాతీయ న్యాయ సేవా ప్రాధికార సంస్థ చీూూూూ ఆధ్వర్యంలో "డిజిటల్ వేదికలపై పిల్లలకు రక్షణ, సులభంగా న్యాయం అందించడం : ఆన్‌లైన్ లైంగిక వేధింపులను అరికట్టడం, పిల్లలకు అనుకూలమైన న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడం" అన్న ఇతివృత్తంపై దక్షిణాది ప్రాంతీయ సదస్సు హైదరాబాద్‌లో ప్రారంభమైంది.ఈ సదస్సులో కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి, నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చీఫ్అశీఋశ్రీ వావస్త్రుశ్రీ వావతీజఱఅఎవం ూాఛ్ప్త్రశీతీఫఎ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ విక్రమ్ నాథ్ గారు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీఎస్ నరసింహ గారు, జస్టిస్ ఆర్ మహదేవన్ గారు, జస్టిస్ అలోక్ అరాధే గారు, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్యాట్రన్–ఇన్–చీఫ్, జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ గారు పాల్గొన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, ఒడిశా, సిక్కిం, తమిళనాడు, త్రిపుర హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ శ్యామ్ కోషి గారు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, ఒడిశా, తమిళనాడు హైకోర్టుల న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు, పలువురు మాజీ న్యాయమూర్తులు పాల్గొన్నారు.ఈ సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మహిళలు, పిల్లల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యతనిస్తోందని చెప్పారు. పోలీసులు, భరోసా కేంద్రాలు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ప్రత్యేక కోర్టులు, న్యాయ సేవా సంస్థలు వంటి అనేక వ్యవస్థలు పనిచేస్తున్నాయని వివరించారు."భరోసా కేంద్రాల్లో మహిళలు, పిల్లలకు ఒకేచోట పోలీసు సహాయం, వైద్య సేవలు, న్యాయ సహాయం, కౌన్సెలింగ్ అందిస్తున్నాం. దేశంలోనే తొలి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాం. పిల్లల రక్షణ కోసం పోలీసు శాఖలోని విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ూ౨ఎజు–భరోసా సైబర్ ల్యాబ్‌లు పనిచేస్తున్నాయి. జుఎఎజు= యాప్ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ భద్రతపై అవగాహన కల్పిస్తున్నాం అని అన్నారు.విద్యార్థులనే సైబర్ అంబాసిడర్లుగా తయారు చేసి, తమ తోటి విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పిస్తున్నాం. అన్ని శాఖలు కలిసి పనిచేస్తేనే పిల్లలకు రక్షణ, బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించగలం" అని అన్నారు."ఆర్థిక సహాయం నుంచి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం కల్పించడం వరకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. ౹+ూూూ పాఠశాల విద్యాశాఖతో అవగాహన ఒప్పందం (మీఖ) కుదుర్చుకుంది. ఉపాధ్యాయులు పిల్లలకు వారి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటివరకు 3,000 మందికి పైగా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు శిక్షణ ఇచ్చాం" అని తెలిపారు.సైబర్ నేరాల వలలో పిల్లలు పడకుండా ఇలాంటి కార్యక్రమాల్లో తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేయాలని చెప్పారు. సైబర్ నేరాల నియంత్రణ విషయంలో ప్రతి పిల్లవాడు, తల్లిదండ్రులు నియంత్రణ కోసం ప్రత్యేకంగా కేటాయించిన నంబర్ – 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం – 1098 నంబర్లు తప్పక గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు."సైబర్ నేరాల బారిన పడకుండా పిల్లలకు తల్లిదండ్రుల మద్దతు అవసరం. పిల్లలను తప్పుబట్టే విధంగా కాకుండా ఆసక్తితో అవగాహనతో పిల్లకు మద్దతుగా మార్గదర్శకత్వం చేయాలి. పిల్లలను సురక్షితంగా ఉంచేందుకు మనమంతా కలిసి పనిచేద్దాం. అందుకు ఈ సదస్సులో జరిగే చర్చలు, సూచనలు, సిఫారసులు యావత్ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తాయని విశ్వసిస్తున్నా" అని పేర్కొన్నారు.చీూూూూ ఆధ్వర్యంలో దక్షిణాది ప్రాంతీయ సదస్సుకు హైదరాబాద్ వేదిక కావడం సంతోషకరమని పేర్కొంటూ సదస్సునకు హాజరైన ప్రతినిధులందరికీ ముఖ్యమంత్రి గారు స్వాగతం పలికారు. ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలకు అత్యంత ముఖ్యమైన సైబర్ సెక్యూరిటీ అంశాన్ని ఇతివృత్తంగా ఎంచుకుని నివారణ చర్యల కోసం ఈ సదస్సు నిర్వహించడంపై ముఖ్యమంత్రి గారు జస్టిస్ విక్రమ్ నాథ్ గారికి, చీూూూూ కు ధన్యవాదాలు తెలిపారు."ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న తెలంగాణ హైకోర్టుకు, ౹+ూూూాకు ధన్యవాదాలు. న్యాయం అంటే కేవలం నేరస్తుడికి శిక్ష పడటం కాదు. న్యాయం అంటే బాధితుడి జీవితాన్ని తిరిగి నిలబెట్టడం. గౌరవాన్ని తిరిగి ఇవ్వడం. ముఖ్యంగా పిల్లలు కోల్పోయిన బాల్యాన్ని తిరిగి అందించడమే నిజమైన న్యాయం. న్యాయ సేవల ప్రాధికార సంస్థల కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.న్యాయ సేవల ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవల కోసం సిద్ధం చేసిన సంచార లోక్ అదాలత్ వీశీఎఱశ్రీవ వాశీని ూాఋశ్రీఫ్ వాహనాలను ఈ సందర్భంగా కేంద్ర మంత్రి, న్యాయమూర్తుల సమక్షంలో ముఖ్యమంత్రి ప్రారంభించారు.

బతుకమ్మ పండుగ నేపథ్యంలో పారిశుధ్య పనుల పరిశీలన

పారిశుధ్య పనులను పరిశీలించిన సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు



మల్లంపల్లి అక్టోబర్ 04 (మీడియా టుడే)
బతుకమ్మ పండుగ నేపథ్యంలో గ్రామంలో పారిశుధ్య పనులను సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు పరిశీలించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలు, పిచ్చిమొక్కలను బ్లేడ్ ట్రాక్టర్‌తో తొలగించే పనులను పాలకవర్గ సభ్యులతో కలిసి పరిశీలించారు. పండుగ రోజుల్లో ప్రజలు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య పనులను వేగవంతంగా పూర్తి చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కుమార్, కారోబార్ రమేష్, వార్డు సభ్యులు సిహెచ్. మహేందర్, పాషా, జింక వేణు, దయ్యాల చంద్రమౌళి, కొంగరి నరేందర్, కూచన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్ జీకి చిలుకూరు

మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పారెల్లి మహేష్ ఘన స్వాగతం!

చిలుకూరు,అక్టోబర్ 3 మీడియా టుడే



తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఇప్పుడు ఎక్కడ చూసినా సంస్థాగత మార్పులపైనే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై సరిహద్దు పట్టణమైన కోదాడ శనివారం ఒక అరుదైన, ఆసక్తికరమైన రాజకీయ ఘట్టానికి వేదికైంది. రెండు తెలుగు రాష్ట్రాల ఉమ్మడి బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి (సంఘటన మంత్రి)గా అత్యంత కీలకమైన బాధ్యతలు చేపట్టిన శ్రీ నూకల మధుకర్ జీ గారు, తొలిసారిగా విజయవాడ నుండి హైదరాబాద్‌కు రోడ్డు మార్గంలో వెళ్తుండగా కోదాడలో ఆయనకు లభించిన స్వాగతం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.హైవేపై వ్యూహాత్మక భేటీ!ఒకవైపు తెలంగాణలో మారుతున్న సమీకరణలు, మరోవైపు సంస్థాగతంగా పార్టీని క్షేత్రస్థాయి నుండి ప్రక్షాళన చేయాలనే అధిష్టానం ఆలోచనల మధ్య ఈ కలయిక జరిగింది. మధుకర్ గారు కోదాడ సరిహద్దుల్లోకి ప్రవేశించడమే ఆలస్యం... బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ తన అనుచర శ్రేణులతో కలిసి భారీ వ్యూహంతో అక్కడ వాలిపోయారు. జాతీయ రహదారిపైనే నూతన 'బాస్'కు శాలువాతో ఘన సత్కారం చేసి, పుష్పగుచ్ఛం అందించి తెలంగాణ గడ్డపైకి గ్రాండ్ వెల్‌కమ్ పలికారు.రసవత్తరంగా మారిన అంతర్గత చర్చలు!కేవలం ఇదొక మర్యాదపూర్వక భేటీ మాత్రమేనా? అంటే కాదనే అంటున్నారు ఇక్కడి రాజకీయ విశ్లేషకులు. ఎందుకంటే, సుదీర్ఘ కాలం తర్వాత ఒక పక్కా తెలుగు నేతకు సంఘటన మంత్రిగా పగ్గాలు అప్పగించడంతో, క్షేత్రస్థాయి లీడర్లలో ఉత్సాహం నరనరాన పాకింది. కోదాడ మార్గమధ్యలో జరిగిన ఈ సంక్షిప్త భేటీలోనే మండలాధ్యక్షులు పారెల్లి మహేష్ స్థానిక రాజకీయ పరిణామాలు, నియోజకవర్గంలో పార్టీ కేడర్ పరిస్థితిని నూతన సంఘటన మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. తెరవెనుక ఉండి చక్రం తిప్పడంలో దిట్ట అయిన మధుకర్ జీ కూడా మహేష్‌కు కీలకమైన దిశానిర్దేశం చేసినట్లు టాక్.కార్యకర్తల్లో జోష్.. ప్రత్యర్థుల్లో గుబులు!"లీడర్ మారితే వ్యూహం మారుతుంది.. వ్యూహం మారితే ఫలితం మారుతుంది" అనే చందంగా, విజయవాడ టు హైదరాబాద్ జర్నీలో కోదాడ స్టాప్ ఓవర్ ఇప్పుడు ఉమ్మడి నల్గొండ జిల్లా బీజేపీ శ్రేణుల్లో కొత్త ఊపు తెచ్చింది. పారెల్లి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మెరుపు భేటీ రాబోయే రోజుల్లో కోదాడ నియోజకవర్గ బీజేపీ రాజకీయాల్లో ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేయబోతోందో వేచి చూడాలి

బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంగన్ మిలాన్ కార్యక్రమం

అంగన్ మిలాన్ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు ఆశా వర్కర్లకు సన్మానం

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 03
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన అంగన్ మిలాన్ కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండలంలో మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మండల ఇంచార్జ్ మందుల లక్ష్మి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో పనిచేసే అంగన్వాడీ టీచర్, ఆయా, ఆశా వర్కర్లను శాలువాతో సన్మానించి, వారు అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారని, నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల్లో పనిచేసి ఇబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, అదేవిధంగా పిల్లల ఎదుగుదలకు పౌష్టిక ఆహారం అవసరమని, అందుకు అంగన్వాడి కేంద్రాల్లో మాత్రమే బలమైన ఆహారం లభిస్తుందని వారు తెలియజేశారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అంగన్వాడి పిల్లల సంరక్షణకు, బాలింతల కోసం పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని , కాబట్టి అందరూ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ



అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్, మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యురాలు చిన్నం అంజమ్మ, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మైసొల్ల రామనర్సు, జిల్లా నాయకులు బచ్చు శ్రీనివాస్, స్థానిక వార్డు మెంబర్ అరుణ్ కుమార్ మండల పదాధికారులు నాగరాజు, దయాకర్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అడ్వకేట్ హుస్సేన్‌కు ఘన సన్మానం

కూకట్‌పల్లి, అక్టోబర్ 03 (మీడియా టుడే ప్రతినిధి)



మేడ్చల్––మల్కాజ్‌గిరి జిల్లా వక్ఫ్ పరిరక్షణ, సమన్వయ కమిటీ సభ్యుడిగా అడ్వకేట్ హుస్సేన్ నియమితులైన సందర్భంగా మూసాపేట్ రాయల్ ఫంక్షన్ హాల్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరై హుస్సేన్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, న్యాయవాదులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగుల సదస్సు హాజరు కావాలని ప్రభుత్వ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వీరేశం కు ఆహ్వానం

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయబోయే దివ్యాంగుల సదస్సుకు

హాజరుకావాలని ప్రభుత్వ విప్ కు ఆహ్వానం అందిస్తున్న విశ్వవిద్యాలయాలు దివ్యాంగుల ఫోరం రాష్ట్ర కమిటీ

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే ,అక్టోబర్ 0 3: రామన్నపేట,ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయిన తెలంగాణలో దివ్యాంగుల సమస్యలు పరిష్కారం కావడంలేదని అందుకోసమే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సెమినార్ ఏర్పాటు చేస్తున్నామని అందులో దివ్యాంగుల కోసం ఏర్పాటైన.దివ్యాంగుల హక్కుల చట్టం2016 అమలు కోసం మేధావులతో ప్రొఫెసర్లతో రాజకీయ నాయకులతో విద్యార్థి సంఘ నాయకులతో దివ్యాంగుల సంఘ నాయకులతో సదస్సు ఏర్పాటు చేస్తున్నామని ఆ యొక్క సమావేశానికి ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సెమినార్ కు హాజరై దివ్యాంగులు ఎదుర్కొనే సమస్యలు రానున్న రోజులలో వారికి ఉపయోగపడే అంశాలు మాట్లాడాలని ఎమ్మెల్యే వీరేశమును విశ్వవిద్యాలయాల పోరం దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు కోరారు. రాష్ట్రంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై వీరేశం దృష్టికి తెలియపరిచారు. దివ్యాంగుల కొరకు ఏర్పడిన దివ్యాంగుల చట్టం అమలు కావడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం విప్ గా ముఖ్యమంత్రి



దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయాలని దివ్యాంగుల ఫోరం కోరింది. ఆ యొక్క సమావేశానికి హాజరు కావాలని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ అశోక్ కోరారు అందుకు ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందించి సమావేశానికి హాజరై దివ్యాంగుల సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ గుండ్లపల్లి నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల రక్షణకు చెత్త సేకరణ

అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు

ములుగు, అక్టోబర్ 3 (మీడియా టుడే):



వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా ములుగు గట్టమ్మ సమీపంలోని అటవీ ప్రాంతంలో అటవీశాఖ ఆధ్వర్యంలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అటవీ ప్రాంతాల్లో ప్రజలు పడవేసే ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, ఇతర వ్యర్థాలను తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు.ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో పడేసే ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వన్యప్రాణులు ఆహారంగా తీసుకునే ప్రమాదం ఉందని తెలిపారు. దీనివల్ల వాటి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడటంతో పాటు ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందన్నారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు అటవీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు అటవీ ప్రాంతాల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను పడవేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని, వన్యప్రాణుల సంరక్షణలో భాగస్వాములు కావాలని అటవీశాఖ అధికారులు కోరారు.

వికారాబాద్ జిల్లా అనంతగిరి ఘాట్ రోడ్డు బస్సు ప్రమాదంపై ఎమ్మెల్సీ డా. అంజిరెడ్డి సంతాపం



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 3 :
వికారాబాద్ జిల్లా అనంతగిరి ఘాట్ రోడ్డులో జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎమ్మెల్సీ డా. అంజిరెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని కేసారం నుండి వికారాబాద్ జిల్లా ధరూర్ మండలం చింతకుంటకు అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వెళ్తుండగా ఈ దుర్ఘటన జరగడం అత్యంత బాధాకరమన్నారు. ?ఈ ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి చెందడం పట్ల ఆయన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ?అధికారులతో ఫోన్ మాట్లాడిన ఎమ్మెల్సీ...ఈ ప్రమాద ఘటనపై వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ డా. అంజిరెడ్డి... వికారాబాద్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీలతో ఫోన్ లో మాట్లాడారు. ప్రమాద వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశాలు జారీ చేసారు. పరిస్థితి విషమంగా ఉన్న ఇద్దరు క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అధికార యంత్రాంగం తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని ఆయన భరోసానిచ్చారు.

కోదాడ ఆసుపత్రిలో శరవేగంగా నూతన భవన నిర్మాణాలు

ప్రజలకు నాణ్యమైన వైద్యమే ధ్యేయం: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్


కోదాడ, అక్టోబర్ 03 (మీడియా టుడే)–:



కోదాడ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన, మెరుగైన ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం కోదాడలోని ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా నిర్మించిన ఇన్‌పేషెంట్ విభాగాన్ని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా ఎస్పీ నరసింహలతో కలిసి కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు.రూ. 26 కోట్లతో 100 పడకల స్థాయికి పెంపుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా 30 పడకలుగా ఉన్న కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశామని వెల్లడించారు. దీనికోసం ప్రభుత్వం రూ. 26 కోట్లు మంజూరు చేసిందని, నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఆసుపత్రి పునరుద్ధరణ పనులతో పాటు నూతనంగా నిర్మించిన ఎగ్జిస్టింగ్ బ్లాక్, ఇన్‌పేషెంట్ విభాగాలు పూర్తికావడంతో వెంటనే ప్రజల వినియోగార్థం అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు.అన్ని రకాల సేవలు పునఃప్రారంభంశనివారం నుంచే ఆసుపత్రిలో అన్ని రకాల ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినందున కోదాడతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు, రోగులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికీ మెరుగైన, నాణ్యమైన వైద్య సహాయం అందించి బాధ్యతాయుతంగా సేవలు అందించాలని వైద్యాధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, లక్ష్మారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పెండెం వెంకటరమణ, డీసీహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ, డాక్టర్ సుబ్బారావు, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఇతర వైద్యులు, ప్రజా ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పటాన్ చెరు పోలీస్ స్టేషన్‌ల పరిధులు

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 3 :
పోలీస్ స్టేషన్ ల ప్రాదేశిక పరిధుల పునర్వ్యవస్థీకరణలో భాగంగా, ప్రభుత్వం ఆదేశాల ప్రకారం, కొన్ని గ్రామాలు, కాలనీలు కొత్తగా సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలోకి చేరాయి. ఇస్నాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి చేర్చబడిన 11 గ్రామాలు ఇస్నాపూర్, చిట్కుల్, చిన్న కంజర్ల, ఇంద్రేశం, లకారం, పెద్ద కంజర్ల, రుద్రారం, రామేశ్వరం బండ, బచ్చుగూడెం, ఇనోల్, ములుగోయిలు ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపాలిటీలకు చెందిన 11 గ్రామాల ప్రజలు ఇకపై ఇస్నాపూర్ పోలీస్ స్టేషన్ ద్వారా పోలీసు సేవలు అందిస్తారు. అదేవిధంగా, సీఎంసీ పరిధిలోని ముత్తంగి వార్డుకు చెందిన 7 గ్రామాలు, ఇంతకుముందు బీడీఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండగా, ఇకపై పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోకి చేర్చబడ్డాయి. గ్రామాలు ఘన్‌పూర్, వెనుముకుంట, కర్దనూర్, పాటి, వెలిమెల, వెలిమెల తండా, సందుగూడెం అలాగే, ఆర్‌సీ పురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 5 కాలనీలు కూడా ఇకపై పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోకి చేర్చబడ్డాయి. ఆ కాలనీలు బండ్లగూడ, మార్ఫ్బ నగర్, భోపాల్ రెడ్డి నగర్, నేతాజీ నగర్, బాలాజీ నగర్ ఈ నెల 02 తేదీ నుండి పై గ్రామాలు, కాలనీలకు సంబంధించిన శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తు, పెట్రోలింగ్, ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదు, దర్యాప్తు మరియు ఇతర అన్ని పోలీసు సేవలను పటాన్‌చెరు



పోలీస్ స్టేషన్ నిర్వహిస్తుంది. గ్రామాలు, కాలనీల ప్రజలు ఇకపై పోలీసు సేవలు, ఫిర్యాదులు, ఇతర పోలీసు సంబంధిత అవసరాల కోసం పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ సైబరాబాద్ ను సంప్రదించగలరని పటాన్ చెరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం రవీందర్ తెలిపారు.

అంగన్వాడీకేంద్రాలనుసందర్శించినభారతీయజనతాపార్టీ పాలేరునియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్




నేలకొండపల్లి అక్టోబర్ 3 మీడియా టుడే ప్రతినిధి
దేశాభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా.నవ భారత నిర్మాణానికై అహర్నిశలు కృషి చేస్తున్న మన గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ 25 ఏళ్ల సుదీర్ఘ నిస్వార్థ ప్రజా సేవను పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా. శనివారం నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామం లో చేపట్టిన 'అంగన్ మిలన్ సేవ' కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పాలేరు ఇంచార్జ్ నున్నారవి కుమార్.పాల్గొన్నారునేటి బాలలే రేపటి భావి భారత పౌరులను వారికి పౌష్టిక ఆహారం లోపం లేకుండా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఆరు నెలల పసిపిల్లల నుండి ఆరు సంవత్సరాల వయసు వరకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ సమయానికి టీకాలు,వ్యాక్సిన్లుఅందిస్తూ ఎంతో సేవ చేస్తున్నఅంగన్వాడీ కేంద్రాలలో ఉండే టీచర్లు ఆయాలు, గ్రామాల్లో ఆశా వర్కర్లు ఎంతో నిస్వార్థంగా సేవ చేస్తున్నారని. వారి సేవలను ఆయనకొనియాడారు.వారిని శాలువాతో సత్కరించాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు నిచ్చారని ఇందులో భాగంగా శనివారం అనాసాగరం గ్రామంలోని అంగన్వాడి వారిని శాలువాతో సత్కరించారు .ప్రజలకు సేవ చేయాలనే ప్రధాని మోదీ గొప్ప స్ఫూర్తిని చాటిచెప్పేలా చేపట్టిన ఈ కార్యక్రమంలో అనా సాగరం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొడ్డు రాంబాబు, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడుకోటిహనుమంతరావు జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మీగడ గోపి, జిల్లా నాయకులు వెలిగేటి గిరి, రాయల మురళి, వెలిగేటి వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ వైద్యుడిపై చర్యలు తీసుకోవాలి

ఆరేళ్ల బాలుడి మృతికి కారణమయ్యారంటూ కలెక్టర్‌కు తండ్రి ఫిర్యాదు

విచారణకు డీఎంహెచ్ఓకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి
నాగరాజు (అక్టోబర్ 03)

గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలుడు నాని మృతికి ఆర్ఎంపీ వైద్యుడు మహేందర్ గౌడ్ అందించిన వైద్యం కారణమైందని ఆరోపిస్తూ బాలుడి తండ్రి బోయ ఎల్లప్ప జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం..సెప్టెంబర్ 4న తన కుమారుడు నానికి జ్వరం రావడంతో తాటికుంటలో ఆర్ఎంపీగా పనిచేస్తున్న మహేందర్ గౌడ్‌ను సంప్రదించినట్లు తెలిపారు.రక్త పరీక్ష కోసం బాలుడి రక్త నమూనాను తీసుకెళ్లిన ఆర్ఎంపీ,మలేరియా,టైఫాయిడ్ జ్వరం ఉన్నట్లు చెప్పారని, అయితే ఎలాంటి పరీక్షా నివేదికను తమకు అందించలేదని తండ్రి ఆరోపించారు.అనంతరం సాయంత్రం బాలుడిని తన వద్దకు తీసుకురావాలని సూచించడంతో తీసుకెళ్లగా,బాటిల్ పెట్టడంతో పాటు రెండు ఇంజక్షన్లు ఇచ్చారని తెలిపారు. సుమారు 20 నిమిషాల తర్వాత ఇంటికి తీసుకెళ్లిన కొద్దిసేపటికే బాలుడు వాంతులు చేసుకోవడంతో ఆర్ఎంపీకి ఫోన్ చేసినట్లు చెప్పారు.ఆయన ఇంటికి వచ్చి బాలుడి శరీరంపై నీళ్లు పోసి, వెంటనే గద్వాలకు తీసుకెళ్లాలని సూచించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.దీంతో బాలుడిని గద్వాలలోని వైద్యుడి వద్దకు తీసుకెళ్లగా, గతంలో అందించిన చికిత్సకు సంబంధించిన మందులు,రశీదులు, వైద్య వివరాలను తీసుకురావాలని సూచించినట్లు తండ్రి తెలిపారు. ఆర్ఎంపీకి ఫోన్ చేసినప్పటికీ స్పందించకపోవడంతో బాలుడిని కర్నూలుకు తరలించినట్లు పేర్కొన్నారు.అక్కడ చికిత్స అందించినప్పటికీ సెప్టెంబర్ 6న బాలుడు మృతి చెందినట్లు తెలిపారు. అంతేకాకుండా,గతంలోనూ సదరు ఆర్ఎంపీ చికిత్సకు సంబంధించి గ్రామంలో మరణాలు చోటుచేసుకున్నాయని తమకు సమాచారం ఉందని ఫిర్యాదుదారు ఆరోపించారు.ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని కోరారు.బెదిరింపులు చేస్తున్నారని ఆరోపణతమ కుమారుడి మృతిపై ప్రశ్నిస్తుండగా ఆర్ఎంపీతో పాటు ఆయన సోదరుడు తమను బెదిరిస్తున్నారని బోయ ఎల్లప్ప ఆరోపించారు. తమ కుటుంబానికి భద్రత కల్పించడంతో పాటు,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారుల ద్వారా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.బాలుడి మృతికి వైద్య చికిత్సే కారణమా..? ఆర్ఎంపీకి వైద్యం అందించే అర్హత ఉందా..? రక్త పరీక్షలు నిజంగా నిర్వహించారా..? చికిత్సకు సంబంధించిన రికార్డులు ఎందుకు ఇవ్వలేదు..? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని బాధిత కుటుంబం కోరుతోంది.వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఈ అంశంపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని డీఎంహెచ్ఓకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం .అధికారుల విచారణలో వెలువడే వాస్తవాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది

ఇంచర్లలో తొలిముద్ద పథకానికి శ్రీకారం



ములుగు, అక్టోబర్ 03 (మీడియా టుడే):

ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం 'తొలిముద్ద' కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల చిన్నారులకు పౌష్టికాహారం అందించి, వారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదగడమే తొలిముద్ద పథకం లక్ష్యమన్నారు.రాష్ట్రంలోనే తొలిసారిగా ములుగు జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు, తాగునీటి వసతి, ఆటస్థలాలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కోరండ్ల పద్మ, ఆయా, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

కోస్గి: అనుమానాస్పదంగా మేస్త్రి మృతి



కోస్గి మీడియా టుడే అక్టోబర్ 03:

కోస్గి మున్సిపల్ కేంద్రంలో అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. కోస్గి పట్టణం 09 వ వార్డుకు చెందిన నర్సిములు(మేస్త్రి) శనివారం ఉదయం ఉర్దూ మీడియం సమీపంలోని ముళ్లపొదల్లో శవమై కనిపించాడు. గమనించిన స్థానికులు సమాచారం ఇవ్వడంతో బందువులు అక్కడికి చేరుకున్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం

సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు ఆధ్వర్యంలో కార్యక్రమం



మల్లంపల్లి, అక్టోబర్ 3: (మీడియా టుడే)

మల్లంపల్లి స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు సామూహిక అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు హాజరై, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన చేయించి అక్షరాభ్యాసానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలే చిన్నారుల భవిష్యత్తుకు తొలి బాటలని, ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం, పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కుమార్, వార్డు సభ్యుడు పాషా, కొంగరి నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేంద్రచారి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, బాలింతలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ఉచిత క్యాన్సర్ పరీక్షలు



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 3 :

సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆధ్వర్యంలో, పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం 268వ డివిజన్ పరిధిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆవరణలో మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. శిశిర ఆసుపత్రి, శ్రేష్ఠ్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలకు ఉచితంగా క్యాన్సర్ సంబంధిత పరీక్షలు, స్క్రీనింగ్ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి , రామచంద్రాపురం 268వ డివిజన్ బీజేపీ అధ్యక్షులు శ్రీ ఎన్. నర్సింగ్ గౌడ్ , డాక్టర్ సింధూ మాధవనేని , డాక్టర్ అర్వింద్ , డాక్టర్ స్పందన నల్లగండ్ల, డాక్టర్ శ్రవణ్ పాల్గొన్నారు.

మేడారంలో నేడు జిల్లా సర్పంచుల చైతన్య సదస్సు



ములుగు, అక్టోబర్ 03 (మీడియా టుడే):

ములుగు జిల్లా సర్పంచుల చైతన్య సదస్సును ఆదివారం (అక్టోబర్ 04) మేడారం సమ్మక్క--సారలమ్మ వద్ద నిర్వహించనున్నట్లు ములుగు జిల్లా సర్పంచుల సంఘం కన్వీనర్ ముష్నేపల్లి కుమార్ గౌడ్ తెలిపారు. ఉదయం 10:30 గంటలకు జరిగే సదస్సుకు ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల సర్పంచులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.సర్పంచుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా ఐక్యంగా, సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సదస్సుకు తెలంగాణ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు చింపు సత్యనారాయణ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు అశోక్‌రావు, రాష్ట్ర కార్యదర్శి సంపత్ నాయక్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరుకానున్నట్లు తెలిపారు.సర్పంచుల సమస్యలు, హక్కులపై చర్చించేందుకు నిర్వహిస్తున్న ఈ సదస్సుకు రెండు జిల్లాల సర్పంచులు పెద్ద సంఖ్యలో హాజరై తమ భాగస్వామ్యాన్ని అందించాలని కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

పేద ప్రజలకు పెద్ద కొడుకుగా కష్టసుఖాలలోతోడుగా నిలిచిన మంత్రి పొంగులేటి

ఏ ఎం సి మాజీ చైర్మన్ సీతారాములు



నేలకొండపల్లి అక్టోబర్ 3
మీడియా టుడే ప్రతినిధి

తెలంగాణ రెవిన్యూ, గృహనిర్మాణం మరియు సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గంలో పలు సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేస్తూ, పేదలపాటి పెన్నిధిగా పేదవారి కష్ట సుఖలలో వారికీ పిఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం చేస్తూ వారికి అండగా నిలబడుతున్నారని నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు.నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబలకు పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కొత్త కొత్తూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పొడుగు సైదులు కుటుంబనికి శ్రీనన్న పది వేల రూపాయలు పంపించ్చినారు అని అన్నారు. సర్పంచ్ మాళోతు కళావతి శ్రీనన్న ఆర్థిక సహాయాన్ని సైదులు కుటుంబనికి అందించినారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, వార్డ్ మెంబర్లు గుగులోత్ వెంకటి,చిక్కు భద్రకాళి, పాగర్తి శ్రీను, ఠాగూర్ రాంసింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావేళ్ళ జ్యోతి బాస్, మళోతు అయోధ్య రామయ్య, జాల కొండలు, సొసైటీమాజీ చైర్మన్ నల్లని మల్లిఖార్జునరావు, మాజీ సర్పంచ్ షేక్ మస్తాన్, భూక్యా రవి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సి.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా రూ.3.25 లక్షల చెక్కు అందజేత



కూకట్‌పల్లి, అక్టోబర్ 03 (మీడియా టుడే ప్రతినిధి) శనివారం (03-10-2026) కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా మూసాపేట్ డివిజన్‌కు చెందిన లిపాటిబండ్ల కృష్ణారావు (తండ్రి: రామయ్య)లికు సి.ఎం.ఆర్.ఎఫ్ ఎల్ఓసీ ద్వారా మంజూరైన రూ.3,25,000 చెక్కును అందజేశారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా నంద్రు కోటేశ్వరావు



మీడియా టుడే ఎర్రుపాలెం:

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలాల వారీగా నూతన అధ్యక్షుల ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఖమ్మం జిల్లా ఇన్చార్జి కందకుంట్ల విజయ మాదిగ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామానికి చెందిన నంద్రు కోటేశ్వరావును ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ నాయకులు తురగంటి అంజి మాదిగ,కూరపాటి సునీల్ మాదిగ, గట్టిగుండి కిషోర్ మాదిగ, చింతిరాల సురేష్ మాదిగ, సగ్గుర్తి శ్యామ్ మాదిగ సమక్షంలోమండల నూతన అధ్యక్షునిగా కోటేశ్వరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రప్రథమంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆశీస్సులతో నాకు ఈ పదవి అప్పజెప్పినందుకు కృష్ణ మాది కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నాపై నమ్మకంతో జిల్లా కమిటీ నాయకులు ఈ బాధ్యత అప్పజెప్పినందుకు పార్టీ విధివిధానాలకు ప్రణాళిక బద్ధంగా నడుచుకుంటానని, అందర్నీ సమన్వయంతో కలుపుకొని మండలంలోని ఎమ్మార్పీఎస్ ను మరింత బలోపేతం చేస్తానని, అట్టడుగు వర్గాల సమస్యల పరిష్కారం కోసం నాయకులు ,కార్యకర్తల సహ సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఏకగ్రీవానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ మండల నాయకులకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన అధ్యక్షుడికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు,కార్యకర్తలు అభినందనలు తెలిపారు

ప్రపంచ వారసత్వ రామప్ప శిల్పవైభవానికి విదేశీ ప్రతినిధుల ప్రశంసలు

కాకతీయుల నిర్మాణ పరిజ్ఞానం అద్భుతమని కొనియాడిన బృందం



ములుగు జిల్లా రామప్ప
అక్టోబర్03(మీడియా టుడే)

ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ శిల్పవైభవంపై విదేశీ ప్రతినిధులు ప్రశంసల జల్లు కురిపించారు. కాకతీయుల నిర్మాణ పరిజ్ఞానం, శిల్పుల కళానైపుణ్యం అద్భుతమని కొనియాడారు. అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 18 దేశాలకు చెందిన 28 మంది విదేశీ అధికారులు, పాత్రికేయులతో కూడిన బృందం శనివారం ములుగు జిల్లాలోని యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించింది. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని భారత సాంకేతిక, ఆర్థిక సహకార కార్యక్రమం కింద హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ రెండు వారాల సామర్థ్య వికాస శిక్షణను నిర్వహిస్తోంది. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 10 వరకు జరుగుతున్న ఈ ప్రత్యేక శిక్షణలో భాగంగా ప్రతినిధుల బృందం అధ్యయన పర్యటన చేపట్టింది.అల్జీరియా, భూటాన్, కాంబోడియా, ఈక్వడార్, ఫిజీ, ఘనా, లైబీరియా, మాల్దీవులు, మారిషస్, మొజాంబిక్, సీషెల్స్, సియెర్రా లియోన్, శ్రీలంక, టోగో, ఉజ్బెకిస్తాన్, వియత్నాం, జాంబియా, జింబాబ్వే దేశాలకు చెందిన అధికారులు, పాత్రికేయులు ఈ బృందంలో ఉన్నారు.రామప్ప దేవాలయ సందర్శన సందర్భంగా ఆలయ విశిష్టత, ప్రపంచ వారసత్వ గుర్తింపు ప్రాధాన్యం, శిల్పుల నైపుణ్యం, నిర్మాణ పద్ధతులను ఆలయ గైడ్ విదేశీ ప్రతినిధులకు వివరించారు. భూకంపాలను తట్టుకునేలా ఇసుక పునాది సాంకేతికతను వినియోగించడం, ఆలయ గోపుర నిర్మాణంలో బరువును తగ్గించేందుకు నీటిపై తేలే తేలికపాటి ఇటుకలను ఉపయోగించడం వంటి కాకతీయుల నిర్మాణ పరిజ్ఞానం బృంద సభ్యులను ఆశ్చర్యానికి గురిచేసింది.నల్లరాతిపై సున్నితమైన నగిషీలతో చెక్కిన నిలువెత్తు శిల్పాలను, నాట్య భంగిమలతో కూడిన శిల్పాలను ఆసక్తిగా తిలకించారు. సూది బెజ్జం దూరేంత సన్నని రంధ్రాలు కలిగిన శిల్పకళను ఆసక్తిగా తిలకించారు. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు వెలుగు మారినా గర్భగుడిలోని శివలింగంపై ఒకే విధంగా వెలుగు పడేలా చేసిన కాకతీయుల ఖగోళ, వాస్తు నైపుణ్యాన్ని కొనియాడారు.ప్రతి శిల్పం ఆనాటి శిల్పుల ప్రతిభను, భారతీయ సంస్కృతి వైభవాన్ని భావితరాలకు చాటిచెప్పేలా ఉందని ప్రశంసించారు. కాకతీయుల సాంకేతిక పరిజ్ఞానం, నిర్మాణ శైలి, కళానైపుణ్యం అద్భుతమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పర్యటన సమన్వయ అధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి రఫిక్, పర్యాటక సమన్వయ అధికారి ధర్మా నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భర్త చేతులో భార్య హత్య

రోకలి బండతో భార్యను హతమార్చిన భర్త?

ధరూర్ మండలం ఓబులోనిపల్లిలో దారుణ ఘటన



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 03)

జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ఓబులోనిపల్లి గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కురువ జమ్ములమ్మ అనే మహిళను ఆమె భర్త గోపేన్న రోకలి బండతో దాడి చేసి హత్య చేసినట్లు సమాచారం.భార్యాభర్తల మధ్య జరిగిన వివాదమే ఘటనకు కారణమా? ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసి పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం. జమ్ములమ్మ మృతికి గల అసలు కారణాలు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

అంగన్వాడీలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం

చిన్నారులకు యూనిఫామ్‌లను పంపిణీ చేసిన సర్పంచ్ పసుల కార్తీక్



, జేడీ మల్లంపల్లి అక్టోబర్ 3(మీడియా టుడే):

మండలంలోని మహమ్మద్ గౌస్‌పల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పసుల కార్తీక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చిన్నారులకు యూని ఫామ్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిన్నారులకు పౌష్టికాహారం, పరిశుభ్రత, ఆరోగ్యం,సమతుల్య ఆహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం ఎంతో ముఖ్యమని తెలిపారు.చిన్నారుల విద్య,ఆరోగ్యం,పోషణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతనిప్పుల రఘు,పంచాయతీ కార్యదర్శి మహేందర్,అంగన్వాడీ సూపర్‌వైజర్,అంగన్వాడీ టీచర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ, అక్టోబర్ 3 (మీడియా టుడే):

మిర్యాలగూడ మండలం గోగువారి గూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ జంగా వెంకటయ్య యాదవ్ ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి చేతిని కోల్పోవడంతో శనివారం ఆయనను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగ క్షేమాలతో పాటు ఆరోగ్య పరిస్థితి, ఘటన వివరాలను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రస్తుత ఆపత్కాలంలో జంగా వెంకటయ్య కుటుంబానికి తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎస్ కే జిందా, కాంగ్రెస్ నాయకులు కట్టబోయిన రామలింగం యాదవ్, సారెడ్డి శంకర్ రెడ్డి, నాగరాజు యాదవ్, బొడ్డు నరేష్ యాదవ్, కురుపయ్య, దైద మురళి, వెంకటేశ్వరరావు యశోద, నీరుడు అనిల్ సర్పంచ్ చిలకల మురళి యాదవ్, యాదవ సంఘం జిల్లా నాయకులు మెండే సైదులు యాదవ్, కంచుగుంట లింగయ్య యాదవ్, బొడ్డు సోమలింగం, భోగి గౌతమ్, వార్డు సభ్యులు భోగి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

గాలిపల్లి శ్రీ సాయి విద్యానికేతన్ ఉపాధ్యాయులు

తిప్పరపు స్పందన , సావనపెల్లి అనిత కు ఘన సత్కారం



రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 02


ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో పద్మనాయక కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షత వహించారు.జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే,సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు,రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి,డీటీవో శ్రీనివాస్,డీఎస్పీ నాగేంద్రచారి, వివిధ ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ సాయి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు తిప్పరపు స్పందన , సావనపెల్లి అనిత , లకు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వారిని కార్యక్రమంలో అతిథులు ఘనంగా సన్మానించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులను విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కరస్పా డెంట్ సుదగోని రమేష్ తిప్పరపు స్పందన , సావనపెల్లి అనిత ను శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ కల్యాణి , ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థుల్లో సామాజిక స్పృహ పెంపొందించి, ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలి

విద్యార్థుల మనస్తత్వాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ సరైన మార్గనిర్దేశం చేయాలి

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 03

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని (ఎ)టీపీఎస్ టీ అర్ ఎస్ ఎం ఎ. రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించారు.విద్యార్థుల్లో సామాజిక స్పృహను పెంపొందించి, వారు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. విద్యార్థులతో తల్లిదండ్రులతో పాటు ఎక్కువ సమయం గడిపేది ఉపాధ్యాయులేనని, కాబట్టి వారి ప్రవర్తన, ఆలోచనా విధానం, మనస్తత్వంలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన సమయంలో సరైన మార్గనిర్దేశం చేయాలని , పిల్లలు తమ సమస్యలను తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులతో కూడా పంచుకునే అవకాశం ఉన్నందున పాఠశాలల్లో వారికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఆధునిక సాంకేతిక యుగంలో సామాజిక మాధ్యమాలు సమాచార వినియోగానికి ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికీ, వాటి అధిక వినియోగం వల్ల విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి, సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా, విజ్ఞతతో వినియోగించేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు.విద్యార్థులు ఆపదకర పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు వాటిని ఎలా గుర్తించాలి, ఎలా స్పందించాలి, ఎవరిని సంప్రదించాలి అనే అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాలో షీ టీమ్ బృందం ఆధ్వర్యంలో గుడ్ టచ్--బ్యాడ్ టచ్, బాలల రక్షణ, సైబర్ భద్రత తదితర అంశాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, (టీ అర్ ఎస్ ఎం ఎ)రాష్ట్ర నాయకులు శివరాత్రి యాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, డి.టి.ఓ. శ్రీనివాస్, టీ అర్ ఎస్ ఎంఎం ఎ జిల్లా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్, కరస్పాండెంట్లు, ఉత్తమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోతీనగర్‌లో SIR ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే



కూకట్‌పల్లి, అక్టోబర్ 03 (మీడియా టుడే ప్రతినిధి)

మూసాపేట డివిజన్ మోతీనగర్ వార్డు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ూ×= ఓటరు జాబితా పరిశీలన, నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం కబీర్ నగర్‌లో మహిళల కోరిక మేరకు నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. మోతీనగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించి, రామారావు నగర్ నుంచి కబీర్ నగర్ వరకు నాళా పనులు, డివైడర్, రోడ్లు, డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, డివిజన్ నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వరల్డ్‌స్కిల్స్‌లో సిల్వర్ మెడల్ సాధించిన మెహ్రున్నిసా బేగంకు ఘన సన్మానం

కూకట్‌పల్లి, అక్టోబర్ 03 (మీడియా టుడే ప్రతినిధి)



బాలానగర్‌కు చెందిన మెహ్రున్నిసా బేగం 48వ ఔశీతీశ్రీ.ూఎఅశ్రీశ్రీం ాష్ట్రుఅస్ట్రుఅ 2026 అంతర్జాతీయ పోటీల్లో ాశీస్ట్రఅర్అఎం ఉ ఖీతీవఅస్ట్రవ్ట్రీ ఖీశీతీఘ్రుతీ.ుఅఅస్ట్ర విభాగంలో భారత్ తరఫున సిల్వర్ మెడల్ సాధించిన సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించి అభినందించారు.మెహ్రున్నిసా బేగం సాధించిన విజయం బాలానగర్‌తో పాటు తెలంగాణ, దేశానికి గర్వకారణమని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులు తమ ఆసక్తికి అనుగుణంగా స్కిల్స్, టెక్నాలజీ, స్పోర్ట్స్, ఆర్ట్స్, వృత్తి విద్య తదితర రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, నాయకులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

చిన్న పిల్లలకు టీకాలు వేసిన వైద్య సిబ్బంది

ఆలేరు ఆర్సీ, అక్టోబరు03/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం రోజు ఆత్మకూరు(ఎం)ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది చిన్నపిల్లలకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ చిలుకూరి సత్యనందం, ఏఎన్ఎం పరాకాల మమత, ఆశాకార్యకర్త రాచమల్ల రజిత, చిన్న పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డాక్టరేట్ సాధించిన కప్రాయిపల్లి వాసి దాశమ్మ

ఆలేరు ఆర్సీ, అక్టోబరు03/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం ఖప్రాయిపల్లి గ్రామానికి చెందిన బుంగ దాశమ్మ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ డిగ్రీని అందుకున్నారు.విశ్వవిద్యాలయ చరిత్ర విభాగం ప్రొఫెసర్ బి. లావణ్య పర్యవేక్షణలో "తెలంగాణ రాష్ట్ర జానపద కళలు మరియు చేతివృత్తులు – ప్రాచీన, ఆధునిక పర్యాటక ఉత్పాదనగా విశ్లేషణ" అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించినందుకు గాను దాశమ్మకు ఈ డాక్టరేట్ లభించింది.ఈ పరిశోధనలో తనకు సహకారాన్ని అందించిన పర్యవేక్షకులు ప్రొఫెసర్ బి. లావణ్యకు, తన తల్లిదండ్రులు బుంగ వెంకయ్య, మాణెమ్మలకు, సోదరులు పరశురాములు, అశోక్‌లకు దాశమ్మ ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ప్రాంతమైన ఖప్రాయిపల్లి నుండి డాక్టరేట్ సాధించిన దాశమ్మకు పరిశోధకులు, విద్యావేత్తలు, బంధుమిత్రులు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

సోమేశ్వర ఆలయ ప్రాంగణంలో మహా ప్రదక్షణ నిర్వహించిన భక్తులు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు03/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలన ుపాక గ్రామంలోని శ్రీ చండిక సహిత సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగ ణంలో మహా ప్రదక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు గౌండ్ల మఠం సోమయ్య మాట్లాడుతూ ప్రతినెల అరుంధతి నక్షత్రమున మహా ప్రదక్షణ కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ– వెంకటేష్, శ్రీనివాస్, ఐలయ్య, రఘుపతి రెడ్డి, కొండల్, అరుణ, భాగయ్య, గోవర్ధన్ రెడ్డి, అంకిరెడ్డి శ్రీనివాస్, గంగాధర్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సేవాభావానికి సన్మానం సమాజ సేవకులకు బీజేపీ ఘన గౌరవం

మోదీ జన్మదినం సందర్భంగా 'సేవా సంకల్ప్ అభియాన్'లో అంగన్వాడీ, ఆశా వర్కర్లు, బీఎల్వోలకు సత్కారం-బీజేపీ మోత్కూర్ మండల శాఖ

ఆలేరు ఆర్సీ, అక్టోబరు03/మీడియా టుడే:



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినం సందర్భంగా, ఆయన ప్రజాసేవకు గుర్తింపుగా జాతీయ బీజేపీ నిర్వహిస్తున్న "సేవా సంకల్ప్ అభియాన్"లో భాగంగా బీజేపీ మోత్కూర్ మండల పార్టీ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, బీఎల్వోలను ఘనంగా సన్మానించారు. బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాలడుగు, దత్తప్పగూడెం, పనకబండ గ్రామాలకు చెందిన ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, బీఎల్వోలను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి, జిల్లా కోశాధికారి గుజ్జా సోమనర్సయ్య గుప్తా మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న అంగన్వాడీ, ఆశా వర్కర్లు, బీఎల్వోల సేవలను గుర్తించి గౌరవించడం అభినందనీయమన్నారు. ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తున్న వారికి గౌరవం కల్పించడం ద్వారా సేవా స్ఫూర్తిని మరింత ప్రోత్సహించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గౌరు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్, పనకబండ ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం,గ్రామ శాఖ అధ్యక్షులు నాలపోగుల వెంకన్న, నాయిని ఉపేందర్, ఆళ్ల శివప్రసాద్, ముక్కాముల గణేష్, కందికట్ల అజయ్, ముక్కాముల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరులో మెడిసిటీ హాస్పిటల్ మెడికల్ క్యాంప్



ఆలేరు ఆర్సీ, అక్టోబరు03/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో మెడిసిటీ హాస్పిటల్ వారి సహకారంతో గ్రామ సర్పంచ్ జనగామ సుధారాణి శ్రీపాల్ రెడ్డి మరియు ఉప సర్పంచ్ గాజుల దశరథ ఉ గ్రామ వార్డ్ మెంబర్స్ ఆధ్వర్యంలో మహా మెడికల్ క్యాంప్ నిర్వాహకులు గ్యాదపాక మల్లేష్ మరియు గాజుల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కొల్లూరు గ్రామ పంచాయతీ ఆవరణలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పిసిసి జనరల్ సెక్రెటరీ పిఎసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్ రెడ్డి. ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజనా బాలమణి భాస్కర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పారునంది భాస్కర్ ఆలేరు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వరరాజు ఆలేరు చేనేత సంఘం అధ్యక్షులు దాసి శంకర్ ఆలేరు రెండో వార్డ్ కౌన్సిలర్ మార్క్ మరియు ఆలేరు మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్ శారజీపేట పిహెచ్సి సిహెచ్ఓ సత్తమ్మ ఆలేరు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గ్యాదపాక దీప మరియు కొల్లూరు మాజీ సర్పంచ్ గాజుల నరసయ్య యాదవ్ పిల్లలమర్రి శెంకరయ్య కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు యాదవ్ ఆలేరు రాఘవ సేవా సంస్థ అధ్యక్షులు మహేష్ కొల్లూరు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు శివరాత్రి లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దారా బాలస్వామి కొల్లూరు గ్రామ పంచాయతీ సెక్రటరీ కొల్లూరు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గ్యాదపాక సునీత మరియు కొల్లూరు గ్రామప్రజలు అందరు పాల్గొని విజయవంతం చేయటం జరిగింది.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఆలేరు ఆర్సీ, అక్టోబరు03/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండల కేంద్రానికి చెందిన బుషిగంపల లక్ష్మీ ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. ఆమెకు సొంత ఇల్లు, భూమి లేదా జాగా ఏదీ లేకపోవడంతో పాటు భర్త, పిల్లలు కూడా లేరు. ఈ పరిస్థితుల్లో ఆమె అంత్యక్రియలకు ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ విషయాన్ని వాట్సాప్ గ్రూపుల ద్వారా తెలియజేయగానే స్పందించిన దాతృత్వ హృదయాలు తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించారు. అలా సేకరించిన సహాయాన్ని 19,300 రూపాయలను ఈ రోజు మృతురాలి కుటుంబ సభ్యులు (అన్నదమ్ములకు) అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా స్పందించి తమ వంతు సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షులు నాతి రాజు గౌడ్, నాయకులు రాచమల్ల సత్తయ్య, లోడి మధు గౌడ్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెలుగూరి మయూరి సత్యనారాయణ, గౌడ్ శివాజీ యువజన మండలి ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, శివాజీ యువజన మండలి ఉపాధ్యక్షులు మల్ల క్రాంతి, వార్డు సభ్యులు గట్టు విశాల్, గౌడ సంఘం యువ నాయకులు లోడి రవి గౌడ్, వీరసారపు నరహరి గౌడ్, పంజాల రాజు గౌడ్, లోడి మహేష్ గౌడ్, లోడి సత్తయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆలేరు ఆర్సీ, అక్టోబరు03/మీడియా టుడే:

తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి, రహదారులు, భవనాలు మరియు ప్రజలకు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై మంత్రితో చర్చించారు.

నానో యూరియాపై ప్రదర్శన క్షేత్రం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు03/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో గజ్జెల్లి శంకరయ్య పొలంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) పథకంలో భాగంగా నానో యూరియా వాడకంపై ప్రదర్శన క్షేత్రంను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయంను సులభతరం చేయడం, నిలువ మరియు రవాణా చేయడం సులభం, లేబర్ ఖర్చు తగ్గుతుంది పర్యావరణ పరిరక్షణ చేస్తుంది రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది అధిక దిగుబడి కోసం మరియు రైతుల ఆదాయం పెరుగుతుంది నాణ్యమైన ఆహారంను సాధ్యం చేస్తుంది భూమి యొక్క సమతుల్యతను కాపాడు తుంది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అంబటి వేణు, గ్రామ సర్పంచ్ సుంకరి మంజుల, సుంకరి పర్శరాములు మరియు రైతులు పాల్గొన్నారు.

బీజేపీ మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడిగా మక్సూద్



ఆలేరుఆర్సీ,అక్టోబరు03/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రానికి చెందిన ఎండి మక్సూద్ జిల్లా బిజెపి మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడిగా గురువారం నియమితులయ్యారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్ష పదవిని ఇచ్చిన జిల్లా పార్టీ అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం శాయశక్తులా తన వంతు కృషిని కొనసాగిస్తానని ఆయన చెప్పారు. మోడీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాల ప్రచారాన్ని గడపగడపకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు.

యూనోటీ పీజీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ డే



ఆలేరు ఆర్సీ, అక్టోబరు03/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం రాయగిరి గ్రామంలో గల యూనిటీ పీజీ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థుల ఓరియంటేషన్ డేను యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. యూనిటీ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లు సోమ చందు ,పి గోవర్ధన్ రెడ్డి యూనిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత, యూనిటీ ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా నాణ్యమైన విద్యను అందిస్తూ అనేక ఉద్యోగ అవకాశాలు పారిశ్రామిక అవకాశాలు ఎదగడానికి ఎంబీఏ కోర్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని మరియు సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో పి సునీత , హెచ్వోడి జి సురేష్, ఉపాధ్యాయ బృందం వి రాధ , సంపత్, యమునా, ప్రవీణ, మహమ్మద్ ఖలీల్ ,ముస్తఫా, సబియా,వాణి మరియు విద్యార్థినీ--విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆలేరు ఆర్సీ, అక్టోబరు03/మీడియా టుడే:

ప్యాకేజీ--15 పనులను ముందస్తు ముగింపునకు (ప్రతీప-జశ్రీశీంబతీవ) తీసుకెళ్లేందుకు కేబినెట్ ఆమోదం లభించేలా ప్రత్యేక చొరవ చూపిన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ఆలేరు నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పెండింగ్‌లో ఉన్న ప్యాకేజీ--15 కాలువ పనులను పూర్తి చేసేందుకు మంత్రి సహకారంతో కీలక ముందడుగు పడింది. సవరించిన అంచనాలతో త్వరలోనే పనులను పూర్తి చేసి, ప్యాకేజీ--15 ద్వారా ఆలేరు నియోజకవర్గంలోని రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని బీర్ల ఐలయ్య తెలిపారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

ఆలేరు ఆర్సీ, అక్టోబరు03/మీడియా టుడే:



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి, సంక్షేమ అంశాలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, వివిధ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు.ఆలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందించాలని బీర్ల ఐలయ్య కోరారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

కోదాడ నియోజకవర్గంలో రెండు విడతల్లో 5,500 ఇందిరమ్మ ఇండ్లు

పైలట్ ప్రాజెక్టు కింద 1,023 ఇండ్లు -- ఇప్పటికే 521 గృహప్రవేశాలు

మరో 3 వేల మంది లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది

నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి -- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



అనంతగిరి, అక్టోబర్ 03 (మీడియా టుడే)–:

కోదాడ నియోజకవర్గంలో అర్హులైన పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తెలిపారు.అనంతగిరి మండలం వసంతాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై రెవెన్యూ, హౌసింగ్ శాఖల అధికారులు, ఎంపీడీవోలతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కోదాడ నియోజకవర్గానికి రెండు విడతల్లో మొత్తం 5,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, ప్రస్తుతం అవి వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు.పైలట్ ప్రాజెక్టు కింద నియోజకవర్గంలో 1,023 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. మండలాల వారీగా మోతె మండలంలో 150, నడిగూడెంలో 224, మునగాలలో 155, అనంతగిరిలో 141, చిలుకూరులో 156, కోదాడ మండలంలో 197 ఇండ్లు మంజూరై వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. వీటిలో 521 ఇండ్లకు ఇప్పటికే గృహప్రవేశాలు పూర్తయ్యాయని తెలిపారు.అదేవిధంగా కోదాడ పట్టణంలో ఇటీవల 560 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.కోదాడ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద గుడిసెల్లో నివసిస్తున్న 357 మందిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు సిద్ధం చేశామన్నారు, అలాగే సొంత స్థలం ఉండి ఇల్లు లేని మరో 198 మందికి కూడా మంజూరు పత్రాలు అందించినట్లు తెలిపారు.నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రస్తుతం సుమారు 3 వేల మంది లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తెలిపారు.

రాజ్యాంగబద్ధమైన ఎన్నికల వ్యవస్థను దెబ్బతీయిస్తున్న ప్రధాని, కేంద్ర హోం మంత్రి , చీఫ్ ఎలక్షన్ కమిషనర్లు వెంటనే రాజీనామా చేయాలి

ఆలేరు ఆర్సీ, అక్టోబరు03/మీడియా టుడే:



ప్రధాని మోడీ కేంద్ర హోం మంత్రి అమీషా పటేల్ ,చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్తో ఏకపక్ష నిర్ణయాలు చేయించి పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి తీవ్ర ప్రమాదకరంగా మారాయని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. రాజ్యాంగబద్ధమైన నిర్ణయాలను చేయిస్తూ సర్ పేరుతో దాదాపు 13 కోట్ల ఓట్లను తొలగించారని రాజ్యాంగం నిబంధనలను ఉల్లంఘిస్తూ రాజ్యాంగాన్ని కలవరపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా వ్యవహరించవలసిన అధికారపక్షంతో పాటు ఎన్నికల కమిషనర్ రాజ్యాంగబద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం విచారకరం. ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమీషా,ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్లు రాజీనామా చేయాలి. ప్రజాస్వామ్య మనుగడను కాపాడాలని ఆయన కోరారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి... బడే నాగజ్యోతి



తాడ్వాయి, అక్టోబర్ 3 (మీడియా టుడే):
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. తాడ్వాయి మండలంలో దండుగుల మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టభద్రులను కలిసి నిరుద్యోగం, ఉద్యోగ అవకాశాలు, విద్యారంగ సమస్యలను వివరించి పార్టీ అభ్యర్థికి మద్దతు కూడగట్టాలని సూచించారు. 22-ఏ జాబితా పేరుతో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పేదలు, రైతుల భూములపై అనిశ్చితి నెలకొనడం ఆందోళనకరమని అన్నారు. రైతులకు సకాలంలో యూరియా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మేడారం అభివృద్ధికి రూ. 300 కోట్లు ఖర్చు చేశామని చెబుతున్న ప్రభుత్వం, ఆ అభివృద్ధిని క్షేత్రస్థాయిలో చూపించాలని డిమాండ్ చేశారు. మేడారంలో తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, రవాణా వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. కార్యకర్తలే పార్టీకి బలమని, వారి సమస్యలకు అండగా ఉంటామని నాగజ్యోతి తెలిపారు. సమావేశంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారిని సులోచన రాణి

నడిగూడెం, అక్టోబర్ 03. మీడియా టుడే:



ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని మంచి ఫలితాలు సాధించాలని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారిని సులోచన రాణి కోరారు. శనివారం నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం సరఫరా చేసిన ఉచిత యూనిఫాం లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం రాత పుస్తకాలు యూనిఫార్మ్ షూస్ బెల్ట్ ఐడి కార్డ్ తో పాటు బ్యాగులు పంపిణీ చేస్తుందని త్వరలో బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్న భోజనం అందించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. ఈ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవుతూ ఇక్కడ ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ నాయక్ అధ్యాపకులు డాక్టర్ జాన్ పాషా కృష్ణ మహేష్ ఈశ్వర్ నాగరాజు శ్రీనివాసరావు డాక్టర్ కోళ్ల శ్రీనివాస్ వెంకటేశ్వరరావు తేజశ్రీ రజిత సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారంలో నూతన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజల రాకపోకలకు మెరుగైన సౌకర్యం

నాణ్యతతో పనులు పూర్తి చేయాలని సర్పంచ్ ఆదేశం



ఏటూరునాగారం, అక్టోబర్ 3 (మీడియా టుడే):
ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 9వ వార్డులో శ్రీ వీరభ్రహ్మేంద్రస్వామి దేవాలయం సమీపంలో నూతన రోడ్డు నిర్మాణ పనులకు శనివారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు శంకుస్థాపన చేశారు. నూతన రోడ్డు నిర్మాణంతో వార్డు ప్రజలతో పాటు దేవాలయానికి వచ్చే భక్తులకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, ఎక్స్ ఎంపీపీ తూరం పద్మ, తుమ్మ మల్లారెడ్డి, ఎండి వలీ బాబా, తాడూరి రఘు, కర్ర రవీందర్, చంద లక్ష్మీనారాయణ, కుమ్మరి చంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పంచాయతీ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

మంత్రి జూపల్లి కృష్ణారావు

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి (అక్టోబర్ 3)



వనపర్తి జిల్లా పానుగల్ మండలం మాధవరావుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి జూపల్లికృష్ణారావు కు గ్రామ సర్పంచి రోడ్డు కృష్ణయ్య స్వాగతం పలుకుతూ ఆహ్వానించినారు నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవ అనంతరం గ్రామస్తులతో మంత్రి మాట్లాడుతూ మీ గ్రామంలో ఒక మంచి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్మించి ఇవ్వడం జరిగింది మీరు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు అన్ని సౌకర్యాలుస్వాతి మౌలాలి వార్డు సభ్యులు గ్రామ ప్రజలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు

సిద్దిపేట జిల్లా రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా అంగడి కిరణ్ కాంత్ ఏకగ్రీవ ఎన్నిక



సిద్దిపేట జిల్లా మీడియా టుడే ప్రతినిధి, అక్టోబర్ 3
సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం దామరకుంట గ్రామానికి చెందిన అంగడి కిరణ్ కాంత్ ఇటీవల అల్వాల్ లోని పల్లవి మోడల్ స్కూల్ లో జరిగిన తెలంగాణ రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా అంగడి కిరణ్ కాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ అధ్యక్షులు నరేష్ మైనాల ప్రధాన కార్యదర్శి మామిడి శ్రీధర్, కోశాధికారి దాడి శ్రీనివాస్ మరియు ఇతర జిల్లాల ప్రధాన కార్యదర్శులు అధ్యక్షులు పాల్గొన్నారు. అనంతరం అంగడి కిరణ్ కాంత్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అసోసియేషన్ అభివృద్ధి కోసం నా సాయి శక్తుల కృషి చేస్తానని అన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత రాజనీతి శాస్త్ర స్టడీ మెటీరియల్ పంపిణీ



నడిగూడె, అక్టోబర్ 03. మీడియా టుడే:
సూర్యాపేట జిల్లా నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ఉచితంగా రూపొందించిన రాజనీతి శాస్త్రం (పొలిటిక్స్) స్టడీ మెటీరియల్‌ను సూర్యాపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధి కారిణి (ణ×జూ) బి. సులోచ నారాణి శనివారం ఆవిష్కరించి, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ పుస్తకాలను రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కొల్లు శ్రీనివాస్ స్వయంగా రూపొందించి, విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ణ×జూ బి. సులోచనారాణి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, స్వయంగా సొంత ఖర్చులతో స్టడీ మెటీరియల్‌ను ముద్రించి అందించిన డాక్టర్ కొల్లు శ్రీనివాస్‌ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. విజయా నాయక్, అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

అక్టోబర్ 9 కరీంనగర్ లోని ఫిలిం భవనంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి జానపద సాంస్కృతి జాతర జానపద కళాకారులు విజయవంతం చేయండి అని పిలుపు

వలస సుభాష్ వ్యవస్థాపక అధ్యక్షులు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా
హుస్నాబాద్ పట్టణంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో లో కరీంనగర్ లోని ఫిలిం భవన్ ఈ నెల 9న తెలంగాణ రాష్ట్ర స్థాయి జానపద సాంస్కృతి జాతర నిర్వహిస్తున్నట్టు సంకల్ప సంస్థ వ్యవస్థాపక వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ తెలిపారు వారు మాట్లాడుతూ జనం నుండి వచ్చింది జానపదం అలాంటి జానపదాన్ని భావితారాలకు అందించేందుకు మా సంకల్ప సంస్థ కలల పట్ల సంస్కృతి పట్ల కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు జానపద కళాకారులు మహిళా కోలాటం బృందాలు యక్షగానం బతకమ్మ ఆటపాట తెలంగాణ సంస్కృతి ప్రతిబింబే విధంగా జానపద కళాకారులచే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి జానపద కళాకారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమానికి వచ్చే కళాకారులు సమాచారం కోసం ఈ సెల్ నెంబర్ ను 9 4 4 0 9 8 8 0 0 1 సంప్రదించాలని పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు అంతరించిపోతున్న జానపద కళలకు అడ్డుకట్ట అడుగంటి పోతున్న పల్లె వాతావరణం కి అడ్డు చెయ్యి కనుమరిగి పోతున్న సహజ జీవనశైలికి వెలుగు కిరణం కలలు 64 వీటిని చతశష్టి కళలు అంటారు ఇందులో వృత్తి కళలు కూడా ఉన్నాయి కలనే వృత్తిగా చేసుకుని జీవించడమే కళగా మలుచుకొని బ్రతుకు బండి లాగుతున్న జాతులు ఉన్నాయి అవివారికి సహజంగా వచ్చినయ్ కళా జీవితంలో ఒక భాగం జనం నుండి సహజంగా ఏర్పడిన కలలే జానపదాలు వాటిని ప్రదర్శించి ప్రతిబింబ చేయడమే నేడు మా సంకల్ప సంస్థ నుండి కృషి చేస్తున్నామని అందుకు జానపద కళాకారులు తెలంగాణ రాష్ట్ర జానపద సంస్కృతిక జాతరకు వచ్చి వారి కళా ప్రదర్శన ఇచ్చి మేం తెలపెట్టిన తెలంగాణ రాష్ట్ర స్థాయి జానపద సాంస్కృతిక జాతర ప్రధాన ఉద్దేశం అందుకే మా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ జానపద కళాకారుల కోసం కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు కార్యక్రమం వచ్చిన కళాకారులకు ఉచితంగా ప్రదర్శన సర్టిఫికెట్లు ఇస్తామని ఆయన తెలిపారు అశేష అనుభవం కళా నైపుణ్యము ప్రదర్శించే మహా జాతరకు కళాకారులకు ఆహ్వానమని జానపద కళలను సంరక్షించి భావితరాలకు అందించడమే మా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆశయం అని వలస సుభాష్ తెలిపారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంకల్ప సంస్థ కోఆర్డినేటర్ సంఘ శ్రీధర్ తెలంగాణ ధూంధాం కళాకారుడు తాడూరి సురేష్ సీనియర్ కళాకారులు చల్ల గోశేద స్వామి రావు వెలిశెట్టి రంగయ్య ఏఎంసి డైరెక్టర్ పత్తిపాక త్రిమూర్తి సభ్యులు తదితరులు పాల్గొన్నారులి

ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన సూర్యాపేట జిల్లా రైతులు



నడిగూడెం, అక్టోబర్ 03. మీడియా టుడే:
జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (చీఫ్‌అశీఱుశ్రీ వీఱంంఱుశీఅ శీఅ చీఫ్‌బఱుశ్రీ ళ్ళుతీఎఱఅస్త్ర -- చీవీచీళీ) ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లాకు చెందిన 55 మంది రైతులు పల్నాడు జిల్లాలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన బయో రిసోర్స్ సెంటర్ (దీ=జ)ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయ విధానాలను పరిశీలించే అవకాశం కల్పించేందుకు ఈ క్షేత్ర సందర్శన నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీపీఎం అమల కుమారి మరియు కే వి కే గడ్డిపల్లి శాస్త్రవేత్త అరిగెల కిరణ్ రైతులకు వివిధ రకాల కషాయాలు, ప్రకృతి వ్యవసాయ ద్రావణాలను తయారు చేసే విధానంలి వాటి వినియోగం గురించి వివరించారు. అలాగే రైతు సాధికారిక సంస్థద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, రైతులకు అందిస్తున్న సేవల గురించి అధికారులు వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డిఈ కార్యక్రమంలో డీపీఎం అమల కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారులు బి. ముత్యం, ఎం. ఉమేష్ కే వి కే గడ్డిపల్లి శాస్త్రవేత్త అరిగెల కిరణ్‌లితో పాటు సూర్యాపేట జిల్లాకు చెందిన 55 మంది రైతులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన ర్యాలీ



నర్సంపేట అక్టోబర్ 03,మీడియా టుడే.
వన్యప్రాణుల వారోత్సవాల రెండో రోజు కార్యక్రమాల్లో భాగంగా నర్సంపేట అటవీశాఖ పరిధిలో శనివారం పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యాన్ని కాపాడటంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగా నర్సంపేట అటవీశాఖ రేంజ్ కార్యాలయ ప్రాంగణంలో శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వన్యప్రాణుల సంరక్షణ ఆవశ్యకతను వివరిస్తూ అవగాహన ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో వన్యప్రాణులను కాపాడాలని, అడవులను పరిరక్షించాలని, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం పాకాల జీవవైవిధ్య ఉద్యానవనంలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యానవన పరిసరాలను పరిశుభ్రం చేసి, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. అడవులు, వన్యప్రాణులు, జీవవైవిధ్యం పరస్పరం అనుసంధానమై ఉన్నాయని, వాటి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి నరేష్, అటవీ విభాగ అధికారులు, బీట్ అధికారులు, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది, అటవీశాఖ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వన్యప్రాణుల వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అటవీశాఖ సిబ్బంది చురుగ్గా పాల్గొని పరిసరాల పరిశుభ్రతతో పాటు వన్యప్రాణుల సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఒడగాంలో రహదారికి వెలుగులు

- గ్రామం నుంచి జాతీయ రహదారి వరకు 16 విద్యుత్ స్తంభాలు.బల్బుల ఏర్పాటు



భైంసా అక్టోబర్ 03 మీడియా టుడే జిల్లా ప్రతినిధి
నిర్మల్ జిల్లా భైంసా మండలం ఒడగాం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన చీకటి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామ సర్పంచ్ సునంద బాయి, ఉప సర్పంచ్ వాగ్మారే దిగంబర్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సహకారంతో గ్రామం నుంచి జాతీయ రహదారి వరకు 16 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి బల్బులు అమర్చారు. గ్రామం నుంచి జాతీయ రహదారి వరకు రాత్రి వేళల్లో పూర్తిగా చీకటి ఉండటంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు భయపడేవారు. ముఖ్యంగా రాత్రి సమయంలో రహదారిపై విషసర్పాలు కనిపించకుండా పోవడంతో పాదచారులు తీవ్ర ఆందోళనకు గురయ్యేవారు. దీంతో గ్రామానికి రాత్రి వేళల్లో రావాలన్నా, వెళ్లాలన్నా చీకటి పడకముందే రాకపోకలు పూర్తి చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేది. సర్పంచ్, ఉప సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల అభిప్రాయాలను సేకరించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి గ్రామం నుంచి జాతీయ రహదారి వరకు విద్యుత్ స్తంభాలు, బల్బులు ఏర్పాటు చేయించారు. విద్యుత్ దీపాలు ఏర్పాటు కావడంతో రాత్రి వేళల్లో రహదారి మొత్తం వెలుగులతో కనిపిస్తుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై రాత్రి సమయాల్లో కూడా భయపడకుండా రాకపోకలు సాగించవచ్చని సర్పంచ్ సునంద బాయి, ఉప సర్పంచ్ వాగ్మారే దిగంబర్ తెలిపారు. సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ప్రభుత్వానికి, విద్యుత్ శాఖ అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు శంకర్ చంద్రే, విశ్రాంత ఉద్యోగి సదాశివ దేరే, కదం మోహన్ రావు పటేల్, నవనీత్ మెంబర్, పద్మినిబాయి చక్రధర్, ఏండ్ల మహేందర్ రెడ్డి తదితర గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

చిలుకూరు--బేతవోలు మార్గంలో రూ.కోటితో డబుల్ లేన్ బ్రిడ్జి ప్రారంభం

బ్రిడ్జిని ప్రారంభించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

50 ఏళ్ల నాటి సింగిల్ లేన్ బ్రిడ్జి స్థానంలో నూతన నిర్మాణం

12 గ్రామాల ప్రజలకు సులభతరమైన రాకపోకలు

సుమారు 50 వేల మందికి ప్రయోజనం



చిలుకూరు,అక్టోబర్ 3 మీడియా టుడే
చిలుకూరు--బేతవోలు మార్గమధ్యలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌పై 11.500 కి.మీ. వద్ద రూ.కోటి వ్యయంతో నూతనంగా నిర్మించిన డబుల్ లేన్ బ్రిడ్జిని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించిన సింగిల్ లేన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో, ప్రజల రాకపోకల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రూ.కోటి వ్యయంతో నూతన డబుల్ లేన్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. నూతన బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో చిలుకూరు, బేతవోలు, కొండాపురం, మాధవగూడెం, కరక్కాయలగూడెం, బూరుగడ్డ, పోలేనిగూడెం, బరాకత్‌గూడెం, చెన్నారిగూడెం, ఆచార్యులగూడెం, కొమ్ముబండ తండా, జెర్రిపోతులగూడెం గ్రామాల ప్రజల రాకపోకలు సుగమమయ్యాయని పేర్కొన్నారు. ఈ మార్గం ద్వారా నిత్యం వివిధ అవసరాల నిమిత్తం ప్రయాణించే ప్రజలకు నూతన బ్రిడ్జి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, సుమారు 50 వేల మందికి ఈ బ్రిడ్జి ద్వారా ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు గ్రామాల మధ్య కనెక్టివిటీని మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సీఈ నాగభూషణం, ఈఈ సత్యనారాయణ, ఎంపీడీఓ ముక్కపాటి నరసింహారావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా నిర్వహిస్తున్న స్కానింగ్ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు

నెక్కొండ, కాశిబుగ్గ లో తనిఖీలు చేపట్టిన అధికారులు

.స్కానింగ్ మిషన్లు సీజ్, కేసులు నమోదు



వరంగల్, అక్టోబర్ 3, మీడియా టుడే
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి గారి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లాలోని నెక్కొండ, కాశీబుగ్గ ప్రాంతాల్లో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న స్కానింగ్ కేంద్రాలపై శనివారం అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పోర్టబుల్ స్కానింగ్ మిషన్లను సీజ్ చేసి, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. నెక్కొండలోని ఉపేందర్ ఆసుపత్రిలో అనుమతి లేకుండా స్కానింగ్ కేంద్రం నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి ఆదేశాలతో, పోలీస్, రెవెన్యూ శాఖల సమన్వయంతో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాజిదా, సిబ్బంది ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీలో స్కానింగ్ కేంద్రానికి అవసరమైన రిజిస్ట్రేషన్ లేకుండా, సంబంధిత అర్హతలు లేని డాక్టర్ పార్థ, బి ఎ ఎం ఎస్, ఎం డి, (ఆయుష్) స్కానింగ్ నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అలాగే లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించి, స్కానింగ్ మిషన్‌ను సీజ్ చేసి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. స్కానింగ్ మిషన్‌ను అద్దెకు ఇస్తున్నట్లు గుర్తించిన గణేష్ మరియు లింగ నిర్ధారణ కోసం కేసులను తీసుకువస్తున్నట్లు గుర్తించిన పద్మను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న స్కానింగ్ మిషన్, మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా కాశీబుగ్గలోని వివేకానంద కాలనీలో గర్భిణులకు అనుమతి లేకుండా స్కానింగ్ నిర్వహిస్తూ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ప్రోగ్రాం అధికారి సయ్యద్ ఇక్తిదార్ అహ్మద్, వైద్య సిబ్బంది, ఇంతేజార్‌గంజ్ పోలీసు, రెవెన్యూ అధికారుల సహకారంతో తనిఖీ నిర్వహించారు. తనిఖీలో రిజిస్ట్రేషన్ లేని ఒక పోర్టబుల్ స్కానింగ్ మిషన్ను గుర్తించారు. చిర్ర మాధవి అనే స్టాఫ్ నర్స్, సంబంధిత అర్హతలు లేకుండానే, తన నివాసంలో తన సమీప బంధువు నిరోషతో కలిసి స్కానింగ్ నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. లింగ నిర్ధారణ పరీక్షల కోసం గర్భిణులను తీసుకువస్తున్నట్లు గుర్తించిన నిరోష, గణేష్‌ల పై కూడా కేసు నమోదు చేశారు. స్కానింగ్ మిషన్‌ను దిలీప్ అనే వ్యక్తి విక్రయించినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు అధికారులు తెలిపారు. స్కానింగ్ మిషన్‌తో పాటు సంబంధిత వస్తువులను, నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నెక్కొండ, కాశీబుగ్గ ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీలలో, లింగ నిర్ధారణ పరీక్షల అనంతరం ఆడ శిశువు అని తేలిన గర్భిణులను గర్భస్రావం కోసం మహేందర్ అనే ఆర్ ఎం పి, మహబూబాబాద్ వద్దకు, అలాగే నెక్కొండ నుండి డాక్టర్ అంజన్ కుమార్ వద్దకు పంపుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ వ్యవహారాలకు సంబంధించి గర్భస్థ పూర్వ, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం, 1994 నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి, తదుపరి దర్యాప్తును పోలీసులు కొనసాగిస్తున్నారు. జిల్లాలో అనుమతి లేకుండా స్కానింగ్ కేంద్రాలను నిర్వహించడం, లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం లేదా వాటికి సహకరించడం చట్టవిరుద్ధమని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి తెలిపారు. ఇటువంటి కార్యకలాపాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల సమన్వయంతో నిరంతర తనిఖీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

నిరుద్యోగ అభ్యర్థులకు పోటీ పరీక్షల పుస్తకాల పంపిణీ



సూర్యాపేట / హుజూర్‌నగర్, అక్టోబర్ 03. మీడియా టుడే
: పట్టణ శాఖా గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు పుస్తకాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందన్‌లాల్ పవార్ సూచన మేరకు ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనూష పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ బండ కవిత అభ్యర్థులకు పోటీ పరీక్షల పుస్తకాలను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అభ్యర్థులు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకుని, లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఛైర్మన్ బచ్చు రామారావు, లైబ్రేరియన్ ఇన్‌చార్జ్ కంచర్ల శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సాహిత్య, సామాజిక సేవకు అరుదైన గౌరవం

రాణి నల్లమోతుకు గౌరవ డాక్టరేట్ -సేవా మార్గంలో విశిష్ట గుర్తింపు

సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ రాణి నల్లమోతుకు డాక్టరేట్

సామాజిక సేవకు దక్కిన ప్రతిష్ఠాత్మక గౌరవం.




హైదరాబాద్ అక్టోబర్ 03(మీడియా టుడే):

సాహిత్య, సామాజిక సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ రాణి నల్లమోతుకు అరుదైన గౌరవం దక్కింది. సేవా రంగంలో ఆమె చేస్తున్న విశిష్ట కృషికి గుర్తింపుగా వెబ్బిక్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 2న ఆమెకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు.విశిష్ట సేవలకు గుర్తింపుసామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవలందిస్తున్న సీతాస్ చారిటబుల్ ట్రస్ట్.సాహిత్య, సామాజిక సేవా రంగాల్లో రాణి నల్లమోతు విశేష కృషి.సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలోని వివిధ వర్గాలకు అండగా నిస్తున్న సీతాస్.ప్రజా సంక్షేమం, సామాజిక అభివృద్ధి కోసం నిరంతరం కార్యక్రమాల నిర్వహణ.ఆమె సేవలను గుర్తించిన వెబ్బిక్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌తో సత్కారం.ఈ గౌరవం సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహాన్ని అందించనుంది.ఈ సందర్భంగా రాణి నల్లమోతు మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించిన వెబ్బిక్ యూనివర్సిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సాహిత్య, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని పేర్కొన్నారు.

జాతీయ స్థాయి పారా క్రికెట్‌లో మాటూరు యువకుడి సత్తా

రాజస్థాన్ స్ట్రైకర్స్ జట్టుకు ఆల్‌రౌండర్‌గా ధనావత్ వస్త్రం నాయక్ ఎంపిక


త్రిపురారం, అక్టోబర్ 3 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)



నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం మాటూరు గ్రామానికి చెందిన పారా క్రికెటర్ ధనావత్ వస్త్రం నాయక్ జాతీయ స్థాయి రేడియంట్ వరల్డ్ పారా క్రికెట్ లీగ్--2026కు ఎంపికయ్యారు. రాజస్థాన్ స్ట్రైకర్స్ జట్టులో ఆల్‌రౌండర్‌గా ఆయన బరిలోకి దిగనున్నారు.గత 15 ఏళ్లుగా పారా క్రికెట్‌లో కొనసాగుతున్న వస్త్రం నాయక్ జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయితో పాటు అంతర్జాతీయ పోటీల్లోనూ పాల్గొని ప్రతిభ చాటారు. గతంలో నేపాల్, శ్రీలంకల్లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో భారత్ తరఫున ఆడారు.నల్లగొండ జిల్లా పారా క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన ఆయన నాయకత్వంలో జట్టు ఐదుసార్లు విజేతగా, మూడుసార్లు రన్నరప్‌గా నిలిచింది. ఆయన ప్రతిభ, నాయకత్వ సామర్థ్యాన్ని గుర్తించిన దివ్యాంగుల క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ఆఫ్ ఇండియా (డీసీసీబీ) రేడియంట్ వరల్డ్ పారా క్రికెట్ లీగ్‌లో ఆడే అవకాశం కల్పించింది.అక్టోబర్ 6 నుంచి 11 వరకు ఆగ్రాలోని జేపీ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో ఈ లీగ్ జరగనుంది. భారత్‌తో పాటు శ్రీలంక, నేపాల్, యూఏఈ దేశాలకు చెందిన పారా క్రికెటర్లు ఈ పోటీల్లో పాల్గొననున్నారు.జాతీయ స్థాయి వేదికపై రాజస్థాన్ స్ట్రైకర్స్ తరఫున వస్త్రం నాయక్ బరిలోకి దిగనుండటంతో మాటూరు గ్రామంతో పాటు నల్లగొండ జిల్లా ప్రజలు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుని దశదినకర్మలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 03: రామన్నపేట ప్రతినిధి



రామన్నపేట మండలం ఇస్కిల్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పైళ్ల ప్రతాపరెడ్డి దశదినకర్మలో వారి ఇంటి వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం,మాజీ సర్పంచ్ బందెల యాదయ్య, నాయకులు పైల్ల వెంకటరెడ్డి,కోళ్ల కిషన్, సుర్కంటి నరసింహారెడ్డి, జెట్టి శివప్రసాద్,చొప్పరి నరసింహ,ఆవుల శ్రీధర్, కావటి లింగయ్య, పోషబోయిన భద్రయ్య, దడిపల్లి మహేష్,ఎడ్ల సురేష్,పోతుల స్వామి, కొండగడప చింటూ,సుర్వి సతీష్,సుర్కంటి నరేందర్, రెడ్డి పోషబోయిన శేఖర్ జడల శాంతి,పబ్బు సాయి,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న


అన్నదానం మహాదానం -మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి



గజ్వేల్ అక్టోబర్ 03మీడియా టూ డే

సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట ఆంజనేయస్వామి ఆలయం వద్ద శనివారం పితృపక్షాల సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సి సంతోష్ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని పితృపక్షాల సందర్భంగా ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. అనంతరం కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ ఇటిక్యాల మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని, పితృపక్షాల సందర్భంగా ప్రతిరోజు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని పితృపక్షం రోజుల్లో అన్నదానం సేవా కార్యక్రమం నిర్వహిస్తే పితృదేవతలకు మోక్షం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయని అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి అయిత సత్యనారాయణ అత్తెల్లి లక్ష్మయ్య,దొంతుల సత్యనారాయణ, మల్యాల భద్రయ్య, ఉప్పల కృష్ణమూర్తి, దూబకుంట ప్రభాకర్, కాశీనాథ్, కైలాస ప్రశాంత్,ఉమేష్,గందే సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన పార్టీలో భారీ చేరికలు



గజ్వేల్ అక్టోబర్ 03మీడియా టూ డే

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో తెలంగాణ రక్షణ సేన గజ్వేల్ ఇన్చార్జి కొట్టాల యాదగిరి ఆధ్వర్యంలో వర్గల్ మండలానికి చెందిన వివిధ పార్టీల యువకులు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు వారిని తెలంగాణ రక్షణ సేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కొట్టాల యాదగిరి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవడానికి కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేసిన తెలంగాణ రక్షణ సేన పార్టీ వైపు ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచే ఏకైక పార్టీ తెలంగాణ రక్షణ సేన అని అన్నారు.రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన పోటీ చేస్తుందని, గడపగడపకు తెలంగాణ రక్షణ సేన పార్టీని తీసుకుపోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎడ్ల నర్సింలు,గజ్వేల్ మండలం ఎస్ సి సెల్ విభాగం అధ్యక్షులు లింగని రాజు, తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరిన వారు ప్రశాంత్, నందు,కే బాను,ఎన్ భాను,ఎస్ భాను,చింటూ, లక్కీహర్ష, వేణు, రాము, అఖిల్,వినీల్,అరవింద్, తదితరులు పాల్గొన్నారు

శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 3:

శిల్పారామం మాదాపూర్ లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్ ఉత్సవ్ 2026 సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బెంగళూరు నుండి విచ్చేసిన శ్వేతా ప్రసన్న కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. తరువాత కుమారి గడ్డం వైష్ణవి మరియు కుమారి షర్మిల శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మూషిక వాహన, ఝుమ్ ఝుమ్ తనను, గణేశా పంచరత్న, కృష్ణ శబ్దం, జతిస్వరం, రాగేశ్వరి తిల్లాన, హనుమాన్ చాలీసా, రామదాసు కీర్తన అంశాలను కళాకారులూ కుసుమ, హరిణి, షనాయా, చారిత్రిక, చైత్విక, చిన్మయి, శ్రీనిజ, శ్రీనిధి, ధనుశ్రీ, శాన్వి, ఆకృతి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

ప్రతి ఇంటికి రెండు చెట్లు-ప్రాణం పోసే పని

మనలను మనమే కాపాడుకొంటూ భావితరాలను కాపాడుకుందాం

ప్రభుత్వ పథకమైన "విబి-జీ రామ్ జీ"ని ఉపయోగించుకుందాం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు03/ మీడియా టుడే:



మానవ మనుగడకు ప్రభుత్వ పథకమైన" విబి–జీ రామ్ జీ"ని ఉపయోగించుకుందాం ఆరోగ్య కరమైన జీవితానికి దోహదపడుదాం! మృత్యువుకు ఎంత దగ్గరగా వచ్చాం? మానవ జాతి మనుగడ కోసమై ఉన్నఫళంగా "500" కోట్ల చెట్లు నాటవలసిన అవసరం ఉంది."ఈ వేసవి మామూలు వేసవి కాదు. హెచ్చరిక"ఈ రోజు బయట అడుగు పెడితే మాడిపోతున్నాం.ఉదయం 9 గంటలకే రోడ్లు నిప్పులు కక్కుతున్నాయి. ఫ్యాన్ గాలి చాలటం లేదు,ఏసీ లేనిదే బతకలేం అనే స్థితికి వచ్చాం. కానీ మనం ఎంతకాలం ఏసీలను ఆశ్రయిస్తాం?నిప్పులు కక్కుతున్న నిజాలు:(1).ఉష్ణోగ్రత పెరుగుదల: భారతదేశంలో 45డిగ్రీ సాధారణం అయిపోయింది. రాజస్థాన్, విదర్భలో 49డిగ్రీ దాటుతోంది.56డిగ్రీ వద్ద మానవ మెదడు పని చేయడం ఆగిపోతుంది.60డిగ్రీ కి చేరడానికి మనం చాలా దగ్గిరగా ఉన్నాము.(2).ఏసీ పరిష్కారం కాదు:ఒక ఏసీ బయటకు వదిలే వేడి 10 చెట్లను నరికినంత ప్రభావం చూపుతుంది. మనం చల్లదనం కోసం భూమిని ఇంకా వేడెక్కిస్తున్నాం.(3).చెట్లు ఎక్కడ? భారతదేశానికి ఇప్పుడు తక్షణం 500 కోట్ల చెట్ల అవసరం ఉంది.1970లో 40% ఉన్న అటవీ విస్తీర్ణం, ఇప్పుడు 21% కి పడిపోయింది. మనం ఏం కోల్పోతున్నాం?ఒక పెద్ద చెట్టు రోజుకు "4" మందికి సరిపడా ఆక్సిజన్ ఇస్తుంది. 20 ఏసీలకు సమానమైన చల్లదనాన్ని ఇస్తుంది.భూగర్భ జలాలను పెంచుతుంది.వర్షాలను ఆహ్వానిస్తుంది.కానీ మనం అభివృద్ధి పేరుతో నిమిషానికి "15" చెట్లను నరుకుతున్నాం. ఇది ప్రభుత్వ బాధ్యత మాత్రమేనా? కాదు.ప్రతి పౌరుడి బాధ్యత.ఒక చెట్టు పెరిగి నీడ ఇవ్వడానికి "5 నుండి 7 ఏళ్లు" పడుతుంది. అంటే మనం ఈ రోజు నాటితే, 2032లో ఫలితం చూస్తాం. ఇంకా ఆలస్యం చేస్తే, 60డిగ్రీ భూమిని మన పిల్లలకు అప్పగిస్తాం.ఇప్పుడేం చేయాలి? ఇదే సరైన సమయం. ఇప్పుడు వర్షాకాలం మొదలైంది.భూమి తడిగా ఉంది. మొక్క నాటడానికి ఇదే సరైన సమయం. మీరు చేయాల్సింది కేవలం(2)రెండు అందులో (1).ఈ వర్షాకాలంలో ప్రతీ మనిషి రెండు 2 మొక్కలు చొప్పున నాటండి.మీ ఇంటి ముందు, స్కూల్లో, ఖాళీ స్థలంలో ఎక్కడైనా. వేప, రావి, మర్రి, చింత లాంటి దేశీయ చెట్లు నాటండి. (2).నాటిన మొక్కను చంపుకోకండి. నీళ్లు పోయండి. కంచె వేయండి.అది బతికేలా చూడండి.మనం మారకపోతే, ప్రకృతి మనల్ని మార్చేస్తుంది. ఆ మార్పు "మృత్యువు" రూపంలో ఉంటుంది లేదా చూడాల్సి వస్తుంది. ఏసీ రిమోట్ పక్కన పెట్టి, ఒక పార పట్టుకోండి.మీ పిల్లల ఊపిరి కోసం, ఈ భూమి కోసం ఈ రోజే ప్రతీ ఒక్కరు రెండేసి (2) చెట్లు చొప్పున నాటండి. "ప్రతి ఇంటికి రెండు చెట్లు – ప్రాణం పోసే పని" మనలను మనమే కాపాడుకొంటూ భావితరాలను కూడా కాపాడుకుందాము.

పల్లెర్లలో గుంటక నర్సయ్య పంతులు123వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు03/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల మిత్రమ చేనేత సహకార సంఘ భవనంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం మాట్లాడుతూ చేనేత సహకార సంఘాల స్థాపనకు ఆద్యుడు , చేనేత ఉద్యమ పితామహుడు , పద్మశాలి సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు గుంటక నర్సయ్య పంతులు 123వ జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పిస్తూ భృగ్వాదుల ప్రభావం అనే గ్రంథాన్ని రచించి పద్మశాలిల వంశ చరిత్రను విశ్వవ్యాప్తం చేసిన మహనీయుని జయంతి ఉత్సవాలను , వర్ధంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు . చేనేత వృత్తి పరిరక్షణకు వారు చేసిన కృషి చరిత్రలో మరువలేనిదని వారి సేవలు చిరస్మరణీయమని వారి ఆశయాలు మనందరికి స్ఫూర్తిదాయకమని అన్నారు .

ది చెన్నయ్ షాపింగ్ మాల్ ప్రారంభం

ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

చెన్నయ్ షాపింగ్ మాల్ లో సినీనటి రితికా నాయక్ సందడి.



కోదాడ, అక్టోబర్ 03 (మీడియా టుడే)–: కోదాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ది చెన్నయ్ షాపింగ్ మాల్ ను స్థానిక శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి శనివారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ కోదాడ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రజలకు అత్యాధునిక మోడల్స్, నాణ్యమైన వస్త్రాలు ఒకే చోట లభించేలా ది చెన్నై షాపింగ్ మాల్ అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు.?ఈ ప్రారంభోత్సవ వేడుకలకు ప్రముఖ సినీనటి రితిక నాయక్ ప్రత్యేక అతిథిగా హాజరై సందడి చేశారు. మాల్‌లోని పలు విభాగాలను సందర్శించిన రితిక , నూతన వస్త్ర శ్రేణిని, డిజైన్‌లను ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం వేదికపై పాటలకు సరదాగా స్టెప్పులు వేసి అక్కడున్న యువతలో ఎనలేని జోష్ నింపారు. సినీనటిని చూడటానికి, సెల్ఫీలు దిగడానికి అభిమానులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మాల్ యాజమాన్యం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి, నటి రితిక నాయక్ ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నెని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, కమిషనర్ రమాదేవి, స్థానిక కౌన్సిలర్ కోల్లా కోటిరెడ్డి, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, షాపింగ్ మాల్ నిర్వాహకులు మర్రి వెంకటరెడ్డి పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ పోరాట ఫలితమే 63 మ్యాన్ హోల్స్ సమస్యను పరిష్కరించారు

- ఎర్రం శ్రీనివాసులు అధ్యక్షులు

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 03:



మేడ్చల్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉప్పల్ సర్కిల్ రామంతపూర్ నందు ఏడిఆర్ఎమ్ బాణ=వీ హాస్పిటల్ నుండి ఓల్డ్ రామంతపూర్ వరకు రోడ్డు నిర్మాణం కొరకు ఒక కోటి రూపాయలతో రోడ్డు నిర్మాణం జరిగింది కానీ 63 మ్యాన్ హోల్స్ రోడ్డు సమం చేయకపోవడంతో అంతర్గత ప్రధాన రహదారి పై మ్యాన్ హోల్స్ గుంతల మయంకావడంతో బాటసారులు, వాహనదారులు చాలా ఇబ్బందులు పడ్డారు ఆ రోడ్డు ప్రమాదంగా మారినది ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రోడ్డును బాగు చేయాలని అధికారులకు వినతిపత్రం ఇచ్చినప్పటికీ అధికారులు సమస్యను పరిష్కరించకపోవడంతో రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టాం ప్రజావాణి కార్యక్రమంలో అధికారులతో సమస్యను పరిష్కరించాలని ప్రశ్నించడం జరిగింది. ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ గారు మా విజ్ఞప్తి సంబంధించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు స్పందించిన డిసి గారు రోడ్డుపై గుంతలు గుంతలు గా ఉన్న మ్యాన్ హోల్స్ ను నిర్మాణం చేపట్టి రోడ్డు సమం చేశారు ఈ సమస్య పరిష్కరించిన అధికారులకు, పాలకులకు,కార్మికులకు, నిర్మాణంలో భాగస్వాములైన కార్మికులకు ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రం శ్రీనివాసులు, గోస్ల విజయ్ కుమార్,,తెడ్డు రవీంద్రరావు ,సిద్ధ గొని రాజు పాల్గొన్నారు.

స్వాతంత్రసమరయోధురాలు నున్నాచుక్కమ్మనుపరామర్శించిన బిజెపి పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి నున్నా రవికుమార్

నేలకొండపల్లి అక్టోబర్ మూడు మీడియా టుడే ప్రతినిధ



నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధురాలు నున్నా చుక్కమ్మను శనివారం భారతీయ జనతా పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి నున్నా రవికుమార్. చుక్కమ్మ ఇంటికి వెళ్లి ఆమెనుపరామర్శించి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని. కాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం రవికుమార్ ఆమె దీవెనలను అనుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కోటి హనుమంతరావు. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మీగడ గోపి. మండల నాయకుడు వేలిగేటి గిరి.సుక్కమ్మ మనుమడు నన్నా పాపారావు.తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన

గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ ఐఏఎస్


ములుగు జిల్లా అక్టోబర్03(మీడియా టుడే)



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం గోవిందరావుపేట మండలం బుస్సాపూర్, తాడ్వాయి మండలం మేడారం, వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామపంచాయతీల పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వివిధ దశల్లో ఉన్న నిర్మాణ పనులను పరిశీలించి, పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం సకాలంలో ఖాతాల్లో జమ అవుతోందా అని ఆరా తీశారు. ఆర్థిక సాయం సకాలంలో అందుతోందని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్మాణ పనులు పారదర్శకంగా జరుగుతున్నాయని లబ్ధిదారులు వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ, రెండవ విడతలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, గుడిసెల్లో నివసిస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బిల్లుల మంజూరు విషయంలో లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయకుండా, సకాలంలో వారి ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల మంజూరు కోసం లబ్ధిదారులు మధ్యవర్తులను, దళారులను ఆశ్రయించవద్దని, అర్హత ఆధారంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.ఇళ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మిగిలిన పనులను వేగవంతం చేసి, ఇళ్లను లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, హౌసింగ్ పి.డి. కృష్ణ ప్రసాద్, స్థానిక తహసీల్దార్లు, హౌసింగ్ శాఖ ఏ ఈ లు, ఆయా గ్రామాల సర్పంచులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ ఈఈఈ విద్యార్థుల క్షేత్ర స్థాయి పర్యటన

కోదాడ, అక్టోబర్ 03 (మీడియా టుడే)–:



కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా శనివారం రోజున బీటెక్ ఈఈఈ రెండవసంవత్సరం చదువుతున్న విద్యార్థులు సీలేరు పవర్ ప్లాంట్ ని సందర్శించడం జరిగింది. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో సీలేరు విద్యుత్ సంస్థ సీనియర్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్స్ గణపతిరావు, మరియు డివిజనల్ ఇంజనీర్స్ నీలిమ , లక్ష్మణరావు విద్యార్థినులకు విద్యుత్ ఉత్పత్తి ప్రాధాన్యత గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు.ఈ విజిట్ లో కళాశాల అధ్యాపకులు రామకృష్ణ,నాగన్న, శివప్రసాద్ , విద్యార్థులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, విభాగాధిపతి డాక్టర్ శివాజీ పర్యవేక్షించారు.

మంజీర బార్ అండ్ రెస్టారెంట్‌లో దొంగతనం చేసిన నిందితుడు అరెస్ట్


మిర్యాలగూడ, అక్టోబర్ 3 (మీడియా టుడే):



మిర్యాలగూడ పట్టణంలోనీ మంజీర బార్ అండ్ రెస్టారెంట్ లో భారి దొంగతనం కేస్ లో నిందితుని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు పట్టుకున్నారు. అక్టోబర్ 1వ తారీకు తెల్లవారుజామున మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిది లో గల మంజీర బార్ అండ్ రెస్టారెంట్ లో 1,46,000 రూపాయలు చోరీ జరిగినది. ఇట్టి కేసులో ఎలాంటి ఆధారాలు దొరకకుండా నేరస్తుడు జాగ్రతలు తీసుకున్నాడు. ఈ భారి దొంగతనం కేస్ ను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో మిర్యాలగూడ డీఎస్పీ జి.రవి పర్యవేక్షణలో మిర్యాలగూడ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎమ్. నాగభూషణ రావు, ఎస్ఐ వాస ప్రవీణ్ కుమార్, మిర్యాలగూడ వన్ టౌన్ సిబ్బంది తో రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సిసి కెమెరాలు పరిశీలించి అత్యాధునిక సాకేంతిక పరిజ్ఞానం, సునిశిత పరిశోధన చేసి నేరానికి పాల్పడిన దొంగ హుజూర్నగర్ లో తిరుగుతున్నట్లుగా గుర్తించి, నమ్మదగిన సమాచారం తెలుసుకొని వల పన్ని అట్టి నిందితుని శనివారం మిర్యాలగూడ లో అదుపులోనికి తీసుకోవడం జరిగినది. ఇట్టి నిందితుని విచారించగా ఇతను రెస్టారెంట్లో దొంగతనానికి పాల్పడినది తానేనని ఒప్పుకోగా అతన్ని అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగినది. నిందితుడు రమావత్ సైదులు, తండ్రి రాములు, వయస్సు 22 సంవత్సరాలు, కులం లంబాడ, వృత్తి హోటల్ సప్లయర్, సీతారాంపురం, మిర్యాలగూడ టౌన్.సదరు నిందితుడు 2017 లో ఖమ్మం లో ఒక స్నేహితుడు కార్తీక్ తో కలిసి ఎక్సెల్ బైక్ దొంగతనానికి పాల్పడి పోలీసులు కు చిక్కి జైలు కు వెళ్ళాడు. హైదరాబాద్ లోనే ఉంటూ హైదరాబాద్ లో కెపిహెచ్బి, బాలానగర్, మేడిపల్లి, చందానగర్ వనస్థలిపురం, జీడిమెట్ల, ఎల్బీనగర్, మాదాపూర్ ఏరియాలలో సుమారు ముప్పై పైచిలుకు దొంగతనాలు చేస్తూ పలు మార్లు జైలుకు వెళ్లినాడు. గత కొద్ది నెలల క్రితం చర్లపల్లి జైలు నుండి రిలీస్ అయ్యాక మిర్యాలగూడ కు వచ్చి మిర్యాలగూడ లోనే వుంటూ గత నాలుగు రోజుల క్రితం హాలియా వెళ్లి హాలియా పట్టణంలో సాగర్ రోడ్డులో ఒక టీవీఎస్ జూపిటర్ స్కూటీ ని దొంగతనం చేసి ఆ స్కూటి పై మిర్యాలగూడ కు వచ్చి అదే రోజు రాత్రి ఎన్ఎస్పి క్యాంపులో పడుకొని తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో ఈదులగూడ వద్ద మంజీరా బార్ మెయిన్ డోర్ తాళం పగలగొట్టి లోపలికి వెళ్లి కౌంటర్ లో వున్న సుమారు 1,46,000 రూపాయల డబ్బు, 4 ఫుల్ బాటిల్ల మందు ను దొంగతనం చేయనైనది. ఇట్టి నిందితుని నేరం జరిగిన రెండు రోజులకే నిందితుని పట్టుకోవడం జరిగినది. నిందితుని వద్ద నుండి టీవీఎస్ జూపిటర్ స్కూటీ టీఎస్05ఎఫ్6460, నగదు 1,20,100 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి కేసు ను చేదించడం లో ప్రతేక ప్రతిభ కనపరిచిన మిర్యాలగూడ వన్ టౌన్ సిఐ ఎమ్.నాగభూషణ రావు, ఎస్ఐ లు వాస ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లు డి.బిక్కు నాయక్, జి.రాజా రామ్, కానిస్టేబుల్ లు శీలం వెంకటేశ్వర్లు, నల్లగంతుల శ్రీను, గద్దల హుస్సేన్, రమేశ్, వీరబాబు, నర్సింహా, ప్రసాద్ లను డిఎస్పి ప్రత్యేకంగా అభినందించి ప్రశంస పత్రం లను, రివార్డ్ ను ప్రకటించినారు.

సామ్యూల్ శివ ఫౌండేషన్ ద్వారా 12వ యోజన విద్య కేంద్రం ప్రారంభం

మీడియా టుడే ఖమ్మం (అర్బన్)



ఖమ్మంలో సామ్యూల్ శివ ఫౌండేషన్ ప్రజలకు అందుబాటులో ఉందని తెలిసిన విషయమే. ఇదే ఫౌండేషన్ లో 12వ వయోజన విద్యా కేంద్రముదిగొండ, న్యూ లక్ష్మీపురం సామ్యూల్ శివ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రారం భించినట్లు ఆ సంస్థ ప్రతినిధి రాజచంద్ర ఒక ప్రకటన లో తెలిపారు. సంస్థ ఏర్పాటు చేసిన 12 కేంద్రాల ద్వారా వయోజనులు చదువు నేర్చుకోవడానికి ఆసక్తి ఉన్న వారికి కావలసిన పరికరాలు బోర్డులు, పలకలు, లైట్లు, మొక్కలు, పుస్తకాలు, ట్రస్టు సాకారంతో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్ ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నకిరికంటి సామ్యూల్ శివ , సీయోను ప్లేయర్ టెంపుల్ పాస్టర్ రత్నకుమార్ , ఏఎల్ టీచర్స్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

భాజపా ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శిగా మంద నరసింహా ముదిరాజ్ నియామకం

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 03



యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శిగా సీనియర్ నాయకులు వలిగొండ మండలంలోని సంగెం గ్రామానికి చెందిన మంద నరసింహా ముదిరాజ్ ను ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పి. రామచంద్రం ఆధ్వర్యంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియామకం చేశారు. భాజపా జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శిగా నియామకమైన మంద నరసింహా ముదిరాజ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి పదవి నియామకం చేసిన భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పి. రామచంద్రం కు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ కు మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ కు జిల్లా నాయకులకు మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజులలో భాజపాను బలోపేతం చేయడానికి తన వంతు బాధ్యతగా కృషిచేస్తానని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి చేయడానికి నాయకుల కార్యకర్తల సహకారంతో భారతీయ జనతా పార్టీ కార్యక్రమాలని నిర్వహించి కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు బొల్ల సుదర్శన్ మండల పార్టీ బాధ్యులకు వివిధ మోర్చాల నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఫ్రెండ్లీ క్రీడా పోటీలు ప్రారంభం

హుజుర్ నగర్, అక్టోబర్ 03. మీడియా టుడే

గంజాయి నిర్మూలనకు మద్దతుగా శ్రీ హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి అధ్వర్యంలో జర్నలిస్ట్స్, పోలీస్, అడ్వకేట్స్ లకు నిర్వహిస్తున్న ఫ్రెండ్లీ క్రీడా పోటీలను శనివారం హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి లు ప్రారంభించారు. రేపు ఉదయం 9 గంటలకు సర్కిల్ క్రికెట్, వాలీబాల్, క్యారమ్, షటిల్ టెన్నిస్ పోటీలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కోలా నాగేశ్వరరావు, దుగ్గి ఉషశ్రీ, దొంతగాని రాజారమేష్ నాయకులు షేక్ అలీ వీరమల్ల సుందర్, గువ్వల వీరయ్య, వెంకటయ్య, పీడీ లు కొండా నాగయ్య, బండారు సురేష్, విజయ్ రాముడు, పవన్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

యానివర్సరీ సందర్భంగా రిబ్బన్ కటింగ్



నారాయణఖేడ్ పట్టణంలోని =ూమీచీణ ూా ఖీూూ౧౫ూచీ యానివర్సరీ సందర్భంగా రిబ్బన్ కటింగ్ కార్యక్రమాన్ని గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకర్, మనూరు మండల మాజీ అధ్యక్షులు సుభాష్ రావు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు, ప్రముఖులను =ూమీచీణ ూా ఖీూూ౧౫ూచీ నిర్వాహకులు సన్మానించారు. ఈ సందర్భంగా షోరూమ్ మేనేజర్ సురేందర్ మరియు సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, తమ సంస్థపై వినియోగదారులు చూపుతున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా నాణ్యమైన ఫ్యాషన్ ఉత్పత్తులను వినియోగదారులకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు.కార్యక్రమంలో నిర్వాహకులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,
చెన్నారావుపేట, అక్టోబర్ 03:




చెన్నారావుపేట మండలం అమీన్‌బాద్‌లోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో 10వ తరగతి,0 ఇంటర్మీడియట్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రొఫెసర్, డైరెక్టర్ చిట్ట శ్యామ్ సుందర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు వివిధ విద్యా,కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇతరులను అనుసరించకుండా తమ ఆసక్తి, బలాలు,సామర్థ్యాలు, అభిరుచులను గుర్తించి వాటికి అనుగుణంగా సబ్జెక్టులు, కోర్సులను ఎంచుకోవాలని సూచించారు. భవిష్యత్ కెరీర్‌ను నిర్ణయించుకునే ముందు తమ ఆసక్తి,నైపుణ్యాలను తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒకే కోర్సుకు పరిమితం కాకుండా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కోర్సుల ద్వారా అదనపు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్‌లో మెరుగైన అవకాశాలను పొందవచ్చని వివరించారు.10వ తరగతి అనంతరం ఇంటర్మీడియట్‌లో సబ్జెక్టుల ఎంపిక, ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత విద్య, ప్రొఫెషనల్ కోర్సులు,వివిధ కెరీర్ మార్గాలపై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి,ఉపాధ్యాయులు, 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు భవిష్యత్ విద్య, కెరీర్ ఎంపికలపై స్పష్టత కల్పించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడింది.

బకాయి మిల్లర్ల ఆస్తుల జప్తునకు రంగం సిద్ధం

సీఎంఆర్ బకాయిల వసూలుకు ఆర్ఆర్ చట్టం అస్త్రం

మీడియా టుడే, హైదరాబాద్, అక్టోబర్ 3:



ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ బియ్యం (సీఎంఆర్) అప్పగించకుండా బకాయి పడిన రైస్ మిల్లర్లపై కఠిన చర్యలకు పౌరసరఫరాల శాఖ సిద్ధమైంది. శాఖ కమిషనర్, ప్రభుత్వ ఎక్స్‌అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. స్టీఫెన్ రవీంద్ర ఆదేశాల మేరకు రెవెన్యూ రికవరీ (ఆర్ఆర్) చట్టం కింద బకాయిల వసూలుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది.

అక్టోబర్ 5 నుంచి అధికారులకు శిక్షణ

బకాయిల రికవరీ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా రాష్ట్రవ్యాప్తంగా పౌరసరఫరాల అధికారులకు అక్టోబర్ 5 నుంచి డాక్టర్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. తనిఖీలు, పంచనామాల నమోదు, వీడియో ఆధారాల సేకరణ, బకాయిల లెక్కింపు, రికవరీ రికార్డుల నిర్వహణపై శిక్షణ ఉంటుంది.

ఏడు రోజుల్లో సమాధానం.. లేకుంటే జప్తు

ప్రభుత్వ ధాన్యం నిల్వల్లో తేడాలు గుర్తిస్తే సంబంధిత మిల్లర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి ఏడు రోజుల గడువు ఇవ్వనున్నారు. గడువులోగా సమాధానం ఇవ్వకపోతే లేదా బకాయిలు చెల్లించకపోతే చట్ట ప్రకారం చర్యలు చేపట్టనున్నారు. మిల్లింగ్ యంత్రాలు, వాహనాలు, బ్యాంకు ఖాతాలు తదితర ఆస్తులను జప్తు చేయడంతోపాటు అవసరమైతే భూములు, ఇళ్ల వంటి స్థిరాస్తులను కూడా స్వాధీనం చేసుకుని బహిరంగ వేలం ద్వారా బకాయిలను రికవరీ చేయనున్నారు.చట్టపరమైన చర్యలను పక్కాగా అమలు చేసేందుకు డీటీలు, ఏసీఎస్‌ఓలు, ఏఎంలు, డీఎంలు, డీసీఎస్‌ఓలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు శాఖ వెల్లడించింది.

తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో రైతు మృతి ఘటనపై తహశీల్దార్ వివరణ



మహబూబ్ నగర్. మీడియాటుడే
(అక్టోబర్ 03):-మహబూబ్ నగర్ జిల్లా

కోయిల్‌కొండ తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం చోటుచేసుకున్న రైతు పసుల లావప్ప (50) మృతి ఘటనపై కోయిల్‌కొండ తహశీల్దార్ జి. దీపక్‌రావు వివరాలు వెల్లడించారు.కోయిల్‌కొండ మండలం పార్వల్లి గ్రామానికి చెందిన పసుల లావప్ప తహశీల్దార్ కార్యాలయ ఆవరణలోని చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందినట్లు తహశీల్దార్ తెలిపారు. ఉదయం సుమారు 6.30 గంటలకు ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే ఉన్నతాధికారులు, పోలీసులకు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నిబంధనల ప్రకారం ప్రాథమిక విచారణ చేపట్టిన అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.భూ వివాదంపై కుమారుడి వాంగ్మూలంమృతుడి కుమారుడు పసుల కురుమూర్తి పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం, పార్వల్లి శివారులోని సర్వే నంబర్ 211లోని వ్యవసాయ భూమికి సంబంధించి కుటుంబ సభ్యుల మధ్య కొంతకాలంగా వివాదం కొనసాగుతున్నట్లు తహశీల్దార్ తెలిపారు.దయ్యాలి లక్ష్మయ్య, పసుల చంద్రశేఖర్, పసుల విష్ణు, దయ్యాల రామకృష్ణ అనే వ్యక్తులు వ్యవసాయ భూమిలోకి ప్రవేశించి హద్దు రాళ్లను తొలగించేందుకు ప్రయత్నించడం, పంటకు నష్టం కలిగించడం, తన తండ్రిపై దాడికి ప్రయత్నించడం, బెదిరింపులకు పాల్పడినట్లు మృతుడి కుమారుడు తన వాంగ్మూలంలో పేర్కొన్నట్లు తెలిపారు.అదేవిధంగా, మృతుడు రాసినట్లు పేర్కొంటున్న సూసైడ్ నోట్‌లో కొందరి పేర్లు ఉన్నట్లు పోలీసుల దృష్టికి వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు. ఆ నోట్‌లో పేర్కొన్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి కుమారుడు పోలీసులను కోరినట్లు వివరించారు. సూసైడ్ నోట్, కుటుంబ సభ్యుల వాంగ్మూలం, ఘటనకుసర్వే నంబర్ 211కు సంబంధించిన రెవెన్యూ రికార్డులను పరిశీలించినట్లు తహశీల్దార్ తెలిపారు. 1954--55 ఖస్రా పహాణీ ప్రకారం సర్వే నంబర్ 211లో మొత్తం 18.39 ఎకరాల పట్టా భూమి ఉన్నట్లు రికార్డుల్లో నమోదై ఉండగా, టిప్పన్ ఆధారంగా నిర్వహించిన క్షేత్రస్థాయి పరిశీలనలో 17.39 ఎకరాల భూమి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.ఈ భూమికి సంబంధించిన భౌతిక స్వాధీన అంశంపై కుటుంబ సభ్యుల మధ్య వివాదం ఉన్నట్లు పేర్కొన్నారు. సంబంధిత సర్వే నంబర్ లో పేర్కొన్న భూమి కి మృతుడికి ఎటువంటి సంబంధం లేదని తహశీల్దార్ వివరించారు.మృతుడి కుటుంబ వివరాలువిచారణలో వెల్లడైన వివరాల ప్రకారం మృతుడు పసుల లావప్ప పార్వల్లి గ్రామానికి చెందినవారని, ఆయనకు కనకమ్మ, మంజుల అనే ఇద్దరు భార్యలు మృతి చెందినట్లు తహశీల్దార్ తెలిపారు. వేణుగోపాల్, కుర్మయ్య, గంగాధర్ అనే ముగ్గురు కుమారులు. సూసైడ్ నోట్, కుటుంబ సభ్యుల వాంగ్మూలాలు, పోస్టుమార్టం నివేదిక, రెవెన్యూ రికార్డులు, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం దర్యాప్తు నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి తలకు తీవ్రమైన గాయాలు

అత్యవసర మెదడు శస్త్రచికిత్సతో రోగి ప్రాణాలు నిలబెట్టిన మలక్ పేట్ యశోదా వైద్యులు

రోడ్డు ప్రమాద బాధితుల్ని కాపాడడంలో సత్వర స్పందన,అధునాతన వైద్యం అత్యంత కీలకం



మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం : రోడ్డు ప్రమాదాల్లో తీవ్రమైన ప్రమాదాల వలన తలకు బలమైన గాయం తగిలినప్పుడు మెదడులో రక్తస్రావం, వాపు ఏర్పడి పుర్రె లోపల ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉంటుంది. ఇటువంటి క్లిష్టమైన పరిస్థితుల్లో మెదడుపై ఒత్తిడిని తగ్గించేందుకు పుర్రె లోని కొంత ఎముక భాగాన్ని తాత్కాలికంగా తొలగించాల్సి రావచ్చు. రోగి పరిస్థితి మెరుగుపడి తదుపరి శస్త్రచికిత్సకు అనుకూలంగా మారిన తర్వాత తిరిగి అమర్చేందుకు వీలుగా తొలగించిన బేసి ఫ్లాప్పు భద్రపరచవచ్చు. ఇలాంటి క్లిష్టమైన కేసులో ఖమ్మం జిల్లా అశ్వాపురానికి చెందిన 29 ఏళ్ల చింతల సురేష్ మలక్ పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంతంగా టీస్ ఫ్లాప్ రీప్లేస్మెంట్ క్రానియోప్లాస్టీ నిర్వహించారు. రోడ్డు ప్రమాదంలో సురేష్ కు తీవ్రమైన ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజ్యూరీ ఏర్పడింది. లెఫ్ట్ ఫ్రంటల్ సబ్డ్యూరల్ హెమరేజ్, హెమరేజిక్ కంట్యూషన్, మాస్ ఎఫెక్ట్స్, మిడ్లైన్ షిఫ్ట్ వంటి తీవ్రమైన సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో తొలిదశలో ఆఫ్ట్ ఫ్రంట్-టెంటెక్-పెరైటల్ డీకంప్రెసివ్ క్రానియక్టమీతో పాటు అవసరమైన న్యూరోసర్జికల్ చికిత్స నిర్వహించారు. ఆ సమయంలో తొలగించిన పుర్రె ఎముక భాగమైన టీసీ సాప్పు యాంటీరియర్ అల్లామినల్ వాల్లో భద్రపరిచారు. తొలి శస్త్రచికిత్స అనంతరం కోలుకున్న సురేష్ పుర్రెలో ఏర్పడిన క్రానియక్టమీ పెక్ట్ తదుపరి చికిత్స కోసం ఆసుపత్రిలో చేరారు.సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డా. శ్రీనివాస్ జిట్ల పర్యవేక్షణలో టీసీ పాప్ రిప్లేస్మెంట్ ఇనియోప్లాస్టీ నిర్వహించారు. ప్రమాదంలో మెదడుకు తీవ్ర గాయాలు రోడ్డు ప్రమాదంలో సురేష్ కు లెఫ్ట్ ఫ్రంటల్ సెట్యూరల్ హెమరేజ్తో పాటు హెమరేజి కంట్యూషన్, మాస్ ఎఫెక్ట్, మీడ్లైన్ షిఫ్ట్ ఏర్పడ్డాయి. అలాగే బైలేటరల్ ఫ్రంటల్, ముఖ్యంగా ఎడమవైపు ఎక్కువగా, టెంపోరల్ నిల్కల్ స్పిసిస్తోసట్రాన్నియిడ్ హెమరేజ్ నమోదైంది.దీంతో పాటు రైట్ ఫ్రంటోటెంపోరల్ సట్యూరల్ హెమరేజ్, ఫాల్సైన్ నిబ్యూరల్ హెమరేజ్, డిఫ్యూజ్ సెరిబ్రల్ ఎడిమా కూడా ఉన్నాయి.రైట్ పెరైటల్, స్క్వామస్,మాస్టాయిడ్ టెంపోర్టెల్ టీన్నే ఫ్రాక్చర్స్, అలాగే రైట్ ఎక్సర్నల్ అడిటరీ కెనాల్ యాంటీరియర్ వాల్ ఫ్రాక్చర్ కూడా ఏర్పడ్డాయి. ఈ తీవ్రమైన మెదడు గాయాల నేపథ్యంలో లెఫ్ట్ ఫ్రంటో టెంపోరో- పెరైటల్ డీకంప్రెసివ్ క్రానియక్టమీ, డ్యూరోటమీ, నిబ్యూరల్ హెమరేజ్ ఎవాక్యుయేషన్, లెఫ్ట్ ఫ్రంటల్ కంట్యూషన్ ఎవాక్యుయేషన్, సిస్టర్నోట మీనిర్వహించడం జరిగింది.యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందనరోడ్డు ప్రమాద ాల్లో సంభవించే తీవ్రమైన తల గాయాలకు సకాలంలో నిపుణులైన వైద్యుల పరీక్ష. అవసరమైన న్యూరోసర్జికల్ చికిత్స అత్యంత కీలకమని మలక్ పెట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. ఆసుపతి డైరెక్టర్ గోరుకంటీ పవన్ , యూనిట్ హెడ్ కె.శీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ, తీవ్రమైన టామాటిక్ బ్లెయిస్ ఇంజ్యూరీస్ తో పాటు తదనంతరం అవసరమయ్యే రీసెన్సక్టివ్ న్యూరో సర్జికల్ ప్రొసీజర్స్ నిర్వహించేందుకు న్యూరోసర్జరీ, న్యూరో కిటికల్ కేర్, అధునాతన దయాగ్న స్టిక్ సేవలు.బహుళ విభాగాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.శరీరంలో బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదిం చాలని సూచించారు. తలకు తీవ్రమైన గాయం తగిలిన తర్వాత స్పృహ కోల్పోవడం, విడిపడి వాంతులు, తీవ్రమైన తలనొప్పి, సీజర్స్, అసాధారణ ప్రవర్తన, అధిక నిద్రమత్తు లేదా శరీరంలో బలహీనత ఉంటే లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రతి విద్యార్థి మంచిగా చదవాలి - ఆటలు ఆడాలి..అన్ని రంగాల్లో రాణించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 03

ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని.. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మహాత్మా జ్యోతి బాపూలే విద్యాలయాన్ని శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని స్టోర్ రూమ్ లో బియ్యం, కూరగాయలు, పండ్లు, నెయ్యి నాణ్యత, గడువు తేదీని తనిఖీ చేశారు. మెనూ చార్ట్ పరిశీలించి.. ఏ ఏ ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నారో పరిశీలించారు. ఈ రోజు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించారా అని ఆరా తీశారు. నెలలో నాలుగు సార్లు చికెన్, రెండు సార్లు మటన్, ప్రతి రోజూ గుడ్డు ఇస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. ఆర్ఓ ప్లాంట్ ను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని.. దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రవేశానికి చాలా మంది పోటీ పడతారని, మంచి అవకాశం వచ్చిందని, వినియోగించు కోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, దీనిని పరిశీలించేందుకు ప్రతి రెసిడెన్షియల్ విద్యాలయాల్లో తనిఖీ కోసం ఒక మండల స్థాయి అధికారులను కేటాయించామని వివరించారు. వారు విద్యాలయం తనిఖీ చేసి.. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, దీంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. తరగతి గదులు, వసతి గదులు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, విలువైన సమయాన్ని వృథా




చేయవద్దని సూచించారు. విద్యార్థులు రోజూ ఆటలు ఆడాలని.. సంగీతం, డ్యాన్స్ నచ్చిన విభాగంలో ఉండాలని సూచించారు. మంచిగా చదివి తమ ప్రాంత విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలవాలని ఆకాక్షించారు. విద్యార్థులు వివిధ వృత్తులు, ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు.

దళిత మహిళ మాధవిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి

హాలియా మున్సిపాలిటీ,
నల్లగొండ జిల్లా, నల్లగొండ జిల్లా బ్యూరో



నల్లగొండ జిల్లాలో దళితులు, గిరిజనులపై దాడులను అరికట్టాలి శనివారం నాడు హాలియాలో కొండేటి శ్రీను కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూనల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పీ.కే. మల్లెపల్లి గ్రామంలో గ్రామ సభ సందర్భంగా దళిత మహిళ వీఓఏ గనిపల్లి మాధవిపై జరిగిన దాడిని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కె.వి.పి.ఎస్.) జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను తీవ్రంగా ఖండించారు.గ్రామ సభ సందర్భంగా గనిపల్లి మాధవిని అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడిన ఘటన అత్యంత ఆందోళనకరమని అన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో కూడా వెలుగులోకి వచ్చిందని,దళిత మహిళపై బహిరంగంగా దాడి చేయడం ప్రజాస్వామ్య సమాజంలో ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు.గ్రామ సభలు ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహి ంచాల్సి ఉండగా,ఒక మహిళను కులప రంగా అవమానించడం,అసభ్య పద జాలంతో దూషించడం, దాడికి పాల్ప డటం తీవ్రంగా ఖండిం చాల్సిన విషయమన్నారు. ాధితురాలికి న్యాయం జరిగేలా అధికా రులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు వర్తించే ఇతర చట్టాల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బాధిత దళిత మహిళకు తక్షణ రక్షణ కల్పించడంతో పాటు,ఆమెకు న్యాయం జరిగేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఇటీవల కాలంలో నల్లగొండ జిల్లాలో దళితులు, గిరిజనులపై కుల దూషణలు, దాడులు,హత్యలు, అత్యాచారాలు వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నప్పటికీ వాటిని అరికట్టడంలో పోలీసు యంత్రాంగం మరింత సమర్థవంతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కొండేటి శ్రీను అన్నారు. దళితులు, గిరిజనులపై దాడులు జరిగితే కఠినంగా వ్యవహరించి, బాధితులకు తక్షణ న్యాయం అందించాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై ఉందన్నారు.నల్లగొండ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పర్యవేక్షించి, జిల్లాలో దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులు, కుల వివక్ష ఘటనలను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు చట్టపరమైన రక్షణ,న్యాయం అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.దళితులు, గిరిజనులపై కుల వివక్షకు, దాడులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు, సామాజిక న్యాయాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ గొంతెత్తాలని కొండేటి శ్రీను పిలుపునిచ్చారు.కుల వివక్షకు తావులేని సమాజం కోసం, దళితులు,గిరిజనుల ఆత్మగౌరవం మరియు రక్షణ కోసం కె.వి.పి.ఎస్. నిరంతరం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కొండేటి నరేష్, కొండేటి

60 అడుగుల రోడ్డును కబళిస్తున్న ఫ్లెక్సీలు

అధికారుల కళ్లు మూసుకుపోయాయా?

ఆసుపత్రులకు వెళ్లే దారిలోనూ ట్రాఫిక్ నరకం! అంబులెన్సులకు దారి ఏది?

ఏసీ గదుల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు.. రోడ్లపై ప్రజలకు నిత్యం అవస్థలు!

భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 3 వినోద్ మీడియా టుడే

జిల్లా కేంద్రంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి సూర్య ప్యాలెస్ ప్రాంతం నుంచి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, సింగరేణి ఆసుపత్రి, జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారే నిదర్శనంగా మారుతోంది. సుమారు 60 అడుగుల వెడల్పు ఉన్న రహదారి అక్రమ ఫ్లెక్సీలు, భారీ కటౌట్లు, అస్తవ్యస్త పార్కింగ్‌తో కుచించుకుపోతున్నా సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారన్న ప్రశ్నలు ప్రజల్లో వెల్లువెత్తుతున్నాయి.

60 అడుగుల రోడ్డు.. ఫ్లెక్సీల ఆక్రమణలో!

నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారికి ఇరువైపులా భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు వెలుస్తున్నాయి. ఐదు అడుగుల వెడల్పు, 10 నుంచి 20 అడుగుల ఎత్తుతో ఏర్పాటు చేస్తున్న ప్రచార బోర్డులు రహదారి అందుబాటును తగ్గిస్తున్నాయి. ప్రజల ప్రయాణానికి ఉపయోగపడాల్సిన రోడ్లు ప్రచారానికి వేదికలుగా మారుతున్నా వాటిని నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం ఎక్కడుందన్నది అంతుచిక్కడం లేదు.

మధువన్ హోటల్ వద్ద పార్కింగ్ సమస్య.. రోడ్డే పార్కింగ్ స్థలమా?

ఇదే రహదారిలో ఉన్న మధువన్ హోటల్ వద్ద పార్కింగ్ సదుపాయం లేకపోవడం వాహనదారులకు మరింత ఇబ్బందిగా మారుతోంది. హోటల్‌కు వచ్చే వినియోగదారులు తమ వాహనాలను రోడ్డుపైనే నిలిపివేస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. వాణిజ్య సంస్థలకు అనుమతులు ఇచ్చే సమయంలో పార్కింగ్ సదుపాయాలను పరిశీలించాల్సిన అధికారులు ఆ బాధ్యతను విస్మరించారా? పార్కింగ్ స్థలం లేకపోతే రహదారినే పార్కింగ్ స్థలంగా మార్చుకునే హక్కు ఎవరిచ్చారు? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ఆసుపత్రులకు వెళ్లే దారిలో అంబులెన్సులకు అడ్డంకులా?



ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, సింగరేణి ఆసుపత్రులకు వెళ్లే మార్గంలోనే ఈ పరిస్థితి నెలకొనడం మరింత ఆందోళన కలిగిస్తోంది. అత్యవసర వైద్య సేవల కోసం వెళ్లే అంబులెన్సులు ట్రాఫిక్‌లో చిక్కుకుంటే బాధ్యత ఎవరిది? ఒకవైపు భారీ ఫ్లెక్సీలు, మరోవైపు రోడ్లపై పార్కింగ్.. మధ్యలో ప్రయాణికుల అవస్థలు. ప్రజల ప్రాణాలతో ముడిపడిన ఈ సమస్యపై అధికారులు ఇంకా ఎందుకు స్పందించడం లేదన్నది పట్టణ ప్రజల ప్రశ్న. మలుపుల వద్ద ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న కటౌట్లు!రహదారుల మలుపుల వద్ద ఏర్పాటు చేసిన భారీ కటౌట్లు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకుండా చేస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతోంది. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, ప్రమాదాలు జరిగిన తర్వాతే మేల్కొంటారా? ప్రజల భద్రతకు ఎవరు బాధ్యత వహిస్తారు?టౌన్ ప్లానింగ్ అధికారులు విధులు నిర్వహిస్తున్నది ఎక్కడ?మున్సిపల్ పరిధిలో భవన నిర్మాణాలు, వాణిజ్య సముదాయాలు, పార్కింగ్ సదుపాయాలు, రోడ్ల ఆక్రమణలు, ప్రచార ఫ్లెక్సీలపై పర్యవేక్షణ చేయాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తోందా? కార్యాలయాలకే పరిమితమై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను విస్మరిస్తున్నారనే విమర్శలకు అధికారులు ఏం సమాధానం చెబుతారు?జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారికే ఈ దుస్థితి ఉంటే మిగతా ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం కనీస రహదారి సౌకర్యాన్ని కల్పించలేకపోవడం బాధాకరం.జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించాలి!సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి రహదారిని ఆక్రమిస్తున్న ఫ్లెక్సీలు, కటౌట్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. మధువన్ హోటల్ పార్కింగ్ వ్యవస్థను పరిశీలించి, నిబంధనల ఉల్లంఘనలు ఉంటే చర్యలు చేపట్టాలి. రహదారిపై అక్రమ పార్కింగ్‌ను అరికట్టి, అంబులెన్సులు సహా అత్యవసర వాహనాలకు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలి.

ప్రజలకు రోడ్లు కావాలా? ఫ్లెక్సీల ప్రదర్శనశాలలు కావాలా?

జిల్లా కేంద్రంలోనే ప్రజలు నిత్యం ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటుంటే పాలకులు, అధికారులు చూస్తూ ఉండిపోవడం దేనికి సంకేతం? ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ స్పందించి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి. కేవలం ఆదేశాలతో సరిపెట్టకుండా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకొని ప్రజలకు రహదారులను తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మహిళా సంఘాలతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,
సంగెం,అక్టోబర్ 03



మహిళా సంఘాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు మహిళలకు స్థిరమైన ఉపాధి, ఆర్థిక స్వావలంబన కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామంలో సంగెం సంగమేశ్వర ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ గోదాం నిర్మాణానికి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి,రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకునేందుకు గోదాం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ప్రతి క్లస్టర్‌లో ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ గోదాంలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందేలా పలు సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.దామెరలో మహిళలతో కలిసి పరకాల ఇందిరా మహిళా డెయిరీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా పాడి పరిశ్రమను మరింత బలోపేతం చేసి గ్రామీణ మహిళలకు స్థిరమైన ఉపాధి, ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు.

జర్మనీ నుంచి వచ్చిన యువకుడు ఆత్మహత్య

- రామంతాపూర్‌లో ఘటన.. కారణాలపై దర్యాప్తు

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 3:



జర్మనీలో ఉద్యోగం చేస్తున్న విద్యాసాగర్ (29) హైదరాబాద్‌కు వచ్చిన మరుసటి రోజే రామంతాపూర్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం.. బాలకృష్ణనగర్‌కు చెందిన మల్లేశం గౌడ్ పెద్ద కుమారుడైన విద్యాసాగర్ అక్టోబర్ 2న తెల్లవారుజామున 3 గంటలకు హైదరాబాద్‌కు చేరుకుని ఉప్పల్ రింగ్‌రోడ్ వద్ద దిగాడు.సాయంత్రం కుటుంబ సభ్యులు అతడికి ఫోన్ చేసినా స్పందించకపోవడంతో బెడ్‌రూమ్‌లో చూడగా విద్యుత్ తీగతో ఉరేసుకుని మృతిచెందినట్లు గుర్తించారు. అతడి వద్ద రెండు మొబైల్ ఫోన్లు, చెవుల్లో ఇయర్‌బడ్స్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు.విద్యాసాగర్ డిప్రెషన్‌తో ఉన్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నప్పటికీ, ఆత్మహత్యకు ఖచ్చితమైన కారణం తెలియదని తెలిపారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆరు గ్యారెంటీల అమలు చేయాలని మండల తహసీల్దార్ వినతి పత్రం

ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 03



: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రజలకు పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరుతూ ఇల్లంతకుంట బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మారవేణి దివ్య . మండల తహసీల్దార్ కు శనివారం రోజు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు మాట్లాడుతూ మహాలక్ష్మి ప్రతి మహిళకు 2500 /- 500 కే గ్యాస్ సిలిండర్ , రైతు భరోసా కింద ప్రతి రైతుకు 7500 రూపాయలు , ఎకరానికి కౌలు రైతులకు 12000 ఇవ్వాలని రైతు కూలీలకు సంవత్సరానికి 12000 ఇవ్వాలని , ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, గృహజ్యోతి ,చేయూత ప్రతి దివ్యాంగుడికి 6016 /- రూపాయలు సాధారణ పెన్షన్లు 4016 /- తక్షణమే ఇవ్వాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి దారునికి చేకూరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హత ఉన్నప్పటికీ పథకాలు అందని వారిని గుర్తించి వెంటనే అమలు చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మ్యాకల మల్లేశం, మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులురాలు కోలునూరి ముత్తక్క, అలువల భారతి, మండల్ నాయకులు జంగిటి అజయ్, భూమల్ల ప్రశాంత్, మారావేణి (రాజు)శ్రీశైలం, రగూడ దేవరజ్,నరిగే మహేష్, శ్రీనివాస్, రమేష్,తదితరులు పాల్గొన్నారు

కొమ్మాలలో ఘనంగా బొడ్డెమ్మ పండుగ వేడుకలు



పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,
గీసుకొండ,అక్టోబర్ 03

మండలంలోని కొమ్మాల గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం సమీపంలోని రాజన్న బండ బతుకమ్మ సెంటర్‌లో బొడ్డెమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, చిన్నారులు అందంగా బొడ్డెమ్మను పేర్చి, సంప్రదాయబద్ధంగా బొడ్డెమ్మ ఆడుతూ పాటలు పాడి సందడి చేశారు.బొడ్డెమ్మ వేడుకలు చిన్నారులకు కేవలం ఆట పాటలకే పరిమితం కాకుండా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసే వేదికగా నిలుస్తున్నాయి. పెద్దల నుంచి సంప్రదాయ పాటలు,ఆచారాలను నేర్చుకుంటున్న చిన్నారులు వాటిని ఉత్సాహంగా ఆచరిస్తూ భావితరాలకు అందిస్తున్నారు. బొడ్డెమ్మ చుట్టూ చిన్నారుల పాటలు,కోలాటాలు,సందడితో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఆధునిక కాలంలోనూ బొడ్డెమ్మ వంటి సంప్రదాయ పండుగలను కొనసాగించడం తెలంగాణ పల్లె సంస్కృతి,సంప్రదాయాల ప్రత్యేకతకు నిదర్శనమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బుర్రి ఉపేంద్ర, పుష్ప, చిట్టె సాంబ, కంచు మమత, జక్కుల లచ్చక్క, రాస అనూష, బట్ట మేకల ప్రత్యూష, పర్షబోయిన సరోజన, కడారి నవిత, అన్న మల్లికాంబ, మండల శిరీష, తాళ్లపల్లి సుగుణమ్మ, మండల వనక్క, తాళ్లపల్లి కళావతి, సంధ్య,పాలడుగుల సావిత్రి, రాజబోయిన సుక్కమ్మ, ఐలమ్మ, దూడే సమ్మక్క, తగరం నిర్మల తదితరులు పాల్గొన్నారు.

గిరిజన తండాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

తిరుపతి నాయక్-బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా
హుస్నాబాద్ , అక్టోబరు 3:



బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన గుగులోతు తిరుపతి నాయక్ శనివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు నేనావత్ రవి నాయక్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ గిరిజనుల హక్కులు, తండాల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతానన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

మండల ప్రజల వినతులపై ఎమ్మెల్యే కుంభం తక్షణమే స్పందన

అధికారులతో మాట్లాడి సత్వర పరిష్కారానికి ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే కుంభం

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 03



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండలోని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో శనివారం రోజు మండల పరిధిలోని ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేని కలిశారు. మండలంలోని వివిధగ్రామాలలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, మౌలిక వసతులు తదితర సమస్యలతో పాటు గ్రామాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే కి వివరించారు. ప్రజల వినతులను, సమస్యలను ఎమ్మెల్యే వినిపించగా వివిధ గ్రామాల వినతులు, సమస్యలపై పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కూడా అధికారులు తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులు కల్పించే దిశగా నిరంతరం కృషి చేస్తానని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి గ్రామ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి పట్టణ అధ్యక్షుడు పొలేపాక జానకి రాములు ఉప సర్పంచ్ మల్గా మాధవి వెంకటేశం వార్డు మెంబర్లు శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త కూర వెంకటేశం శాఖ గ్రంధాలయ అధ్యక్షులు ఆదిమూలం సోమేశ్ మేరు సీనియర్ నాయకులు బత్తిని లింగయ్య కాసుల వెంకన్న కొండూరు భాస్కర్ ఐటిపాముల రవీంద్ర చిలుగూరి సత్తిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కోర్టు ఆదేశాలతోనే భూమి రిజిస్ట్రేషన్

రికార్డుల తారుమారుపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

యాచారం తహసీల్దార్ అయ్యప్ప వివరణ



యాచారం, అక్టోబర్ 3 (మీడియా టుడే):

మండలంలోని నందివనపర్తి గ్రామంలోని సర్వే నంబర్ 361/ఊలోని 5 ఎకరాల 11 గుంటల భూమి రిజిస్ట్రేషన్ వ్యవహారంలో రెవెన్యూ రికార్డులను తారుమారు చేశారంటూ వచ్చిన ఆరోపణలను యాచారం తహసీల్దార్ అయ్యప్ప ఖండించారు. కోర్టు ఆదేశాల మేరకే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. 2021లో దాఖలైన ఊ నం.547/2021 కేసులో ఇబ్రహీంపట్నం సీనియర్ సివిల్ జడ్జి 26-07-2022న తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం జ్యూ నం.18/2023లో భాగంగా 17-04-2025న కోర్టు నుంచి రిజిస్ట్రేషన్ కోసం సంబంధిత పత్రాలు పంపినట్లు తెలిపారు.ఈ వ్యవహారంపై దాఖలైన రిట్ పిటిషన్ నం.35037/2025లో తెలంగాణ హైకోర్టు 19-11-2025న నిబంధనల మేరకు సంబంధిత పత్రాన్ని స్వీకరించి రిజిస్ట్రేషన్ చేసి విడుదల చేయాలని ఆదేశించినట్లు వివరించారు.కోర్టు తీర్పులు, ఆదేశాల ప్రకారమే రిజిస్ట్రేషన్ జరిగిందని, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది రెవెన్యూ రికార్డులను తారుమారు చేయడం లేదా అక్రమంగా మార్పులు చేయడం జరగలేదని తహసీల్దార్ స్పష్టం చేశారు.

ఓటు హక్కుతో చెలగాటమాడితే సహించేది లేదు

- జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా హబ్సిగూడలో ఏఐవైఎఫ్ ధర్నా



మీడియా టుడే, ఉప్పల్,
అక్టోబర్ 3:

ఓటర్ల జాబితా ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని ఏఐవైఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హబ్సిగూడ అంబేద్కర్ కూడలి వద్ద ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్మేంద్ర మాట్లాడుతూ.. అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపు, జాబితాలో మార్పులపై ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని కోరారు. ఓటు హక్కు ప్రజలు పోరాడి సాధించుకున్న రాజ్యాంగ హక్కు అని, దానిపై అనుమానాలు కలిగించే ప్రక్రియలను ప్రశ్నించడం ప్రజల హక్కు అని అన్నారు. ఓటర్లను సంఖ్యలుగా కాకుండా పౌరులుగా చూడాలని కోరారు.ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు సల్మాన్ బేగ్, కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. ఓటర్ల పేర్ల తొలగింపుపై అభ్యంతరాలు, అప్పీల్‌కు తగిన అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కును కాపాడే బాధ్యతతో ఎన్నికల సంఘం వ్యవహరించాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గిరిబాబు, చంద్రశేఖర్, అక్రమ్, సచిన్, ఉదీప్, రాహుల్, ప్రదీప్, భరత్, రాఘవ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణప్రసాద్ మోమోరియల్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు


మీడియా టుడే ఖమ్మం (అర్బన్)



ఖమ్మం : శ్రీ కృష్ణప్రసాద్ మోమోరియల్ పోలీస్ సంక్షేమ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ ఆధ్వర్యంలో చిన్నారులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలను నిర్వహించారు .తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని పాఠశాలలో ఉపాధ్యాయులు బతుకమ్మ ఉత్సవాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థుల ఆట,పాటలు అలరించాయి.
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు,ఉపాధ్యాయులు,చిన్నారులు పాల్గొన్నారు.

ఎగువ మానేరు నీటిని విడుదల చేయాలని బిజెపి నాయకులు రహదారి పై రాస్తారోక

బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్




రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :
మీడియా టుడే , అక్టోబర్ 03

గంభీరావుపేట మండల కేంద్రంలోని పరివాహక ప్రాంత రైతులు వరి నాట్లు వేశారు నిండు పొట్ట దశలో ఉన్నందున ఎగువ మానేరు నిండుకుండలా ఉన్న నీటిని విడుదల చేయకపోవడంతో భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షుడు కోడె రమేశ్ ఆధ్వర్యంలో సిద్దిపేట కామారెడ్డి ప్రధాన రహదారిపై రైతులతో కలసి బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. అధికారులు స్పందించి సాయంత్రం వరకు నిర్ణయాన్ని ప్రకటిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ నీటిని రేపటి వరకు నీటిని విడుదల చేయని యెడల భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో తూములను పగుల కొట్టి నీటిని విడుదల చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సర్పంచ్ పొన్నాల మహేష్ ఉపాధ్యక్షులు యలేందర్ దుర్గేష్ యాదవ్ దేవేందర్ యాదవ్ సర్వోత్తమ్ దేవేందర్ గౌడ్ తిరుపతి రవీందర్ నాయక్ ఎల్లం రాజు శ్రీనివాస్ గౌడ్ అనిల్ మల్లేష్ గౌడ్ రాజేష్ రవీందర్ రైతులు బత్తిని బాలయ్య తొట్ల చిన్న మల్లయ్య పెద్ద మల్లయ్య నర్సింలు సత్యం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలు

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే, వరంగల్, అక్టోబర్ 03



మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, వరంగల్ ఆధ్వర్యంలో గురువారం పలు సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు .అబ్బనీకుంటలోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ చైర్మన్ బేతి అశోక్ బాబు,హనుమకొండ టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్, వైస్ చైర్మన్ శానబోయిన రాజ్‌కుమార్, పాలక మండలి సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం గాంధీజీ సత్యం, అహింస, సేవా మార్గాలను స్ఫూర్తిగా తీసుకుని రక్తదానాన్ని ప్రోత్సహించేలా హాజరైన వారితో రక్తదాన ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం లేబర్ కాలనీలో చేయూత గౌరవ సభ్యుడు కుడికాల శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని చైర్మన్ బేతి అశోక్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ బేతి అశోక్ బాబు, వైస్ చైర్మన్ శానబోయిన రాజ్‌కుమార్, పాలక మండలి సభ్యులను ఘనంగా సన్మానించారు.ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ నూతన పాలక మండలి సభ్యులు తెలంగాణ శాసన మండలి సభ్యుడు, మాజీ మంత్రి బస్వరాజు సారయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సారయ్య పాలక మండలి సభ్యులను సన్మానించి అభినందించారు. రక్తదాన శిబిరాలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పేదలు,నిరుపేదలకు సేవలు అందించే కార్యక్రమాలపై చర్చించారు.ఈ సందర్భంగా చైర్మన్ బేతి అశోక్ బాబు మాట్లాడుతూ గాంధీజీకి పూలమాలతో నివాళులర్పించడం మాత్రమే కాకుండా ఆయన చూపిన సేవా మార్గాన్ని ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అన్నారు. ప్రజల్లో సేవాభావాన్ని పెంపొందిస్తూ రక్తదానం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పేదలకు సహాయం వంటి కార్యక్రమాలను రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పాలక మండలి సభ్యులు కుసుమ సత్యనారాయణ, మామిడాల రమేష్‌బాబు, తోట సంపత్‌కుమార్, మండల పరుష రాములు, పుల్లూరు ప్రవీణ్‌కుమార్, బైరి సోమన్న, కుడికాల వేణు, లక్ష్మీ ప్రసాద్, మూడేడ్ల సతీష్, బేతి రాజు తదితరులతో పాటు అబ్బనీకుంట వాసులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా
హుస్నాబాద్ అక్టోబర్ 3 :




రాజ్యాంగాన్ని రక్షించుకోవడంతో పాటు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు నియోజకవర్గ స్థాయిలో రాజ్యాంగ పరిరక్షణ చైతన్య సదస్సు నిర్వహించాలని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశం తీర్మానించింది. పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో జరిగిన సమావేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి సంబంధించిన అంశాలతో పాటు ఎస్ఐఆర్ అంశంపై చర్చించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా హుస్నాబాద్ మండల కమిటీని ఎన్నుకున్నారు.ఈ మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు గాదెపాక రవీందర్, సావుల మంజుల, బత్తుల స్వరూప, జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, కో-కన్వీనర్ మేకల వీరన్న యాదవ్, జేఏసీ నాయకులు డ్యాగల సారయ్య, ఇల్లందుల లక్ష్మణ్‌గౌడ్, నాంపల్లి సమ్మయ్య, మెతుకు కొమరయ్య, చెప్యాల ప్రకాష్, మార్క అనిల్, వేముల జగదీష్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి,సింగిల్ విండో మాజీ చైర్మన్ బొలిశెట్టి శివయ్య,బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు చిత్తారి రవీందర్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, హుస్నాబాద్ పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డేపల్లి వెంకటరమణ, వెన్నరాజు, ఓయూజేసీ వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ. అస్వర్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు జనగామ రాజ్‌కుమార్,సీపీఐ నాయకులు కొయ్యడ కొమురయ్య, గూడ పద్మ, జంగ విజయ, బీఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్రామిరెడ్డి, బండి పుష్ప, జన జాగృతి కళా సమితి అధ్యక్షుడు ముక్కెర సంపత్‌కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బత్తుల చంద్రమౌళి, పలు సంఘాల నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలి

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు.. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

ఆత్మ చైర్మన్ వినోద్ పాటిల్



నారాయణఖేడ్: వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను సాగుచేసి రైతులు మేలైన దిగుబడులు సాధించాలని ఆత్మ చైర్మన్ వినోద్ పాటిల్ సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున వ్యవసాయ అధికారుల సూచనలను పాటిస్తూ పంటలను ఎంపిక చేసుకోవాలని కోరారు.నాగల్‌గిద్ద మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం ప్రభుత్వం సరఫరా చేసిన శనగ, తెల్లకుసుమ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వినోద్ పాటిల్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగుచేయాల్సిన పంటలకు అవసరమైన విత్తనాలను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. రైతులు నూతన వ్యవసాయ విధానాలను అవలంబించడంతో పాటు సేంద్రియ పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏడీఏ ప్రవీణ్‌చారి, ఆత్మ డైరెక్టర్ శ్రీకాంత్ స్వామి, ఏఈవో రాందాస్, ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

ఆధ్యా 1134 పత్తితో అధిక దిగుబడులు

నారాయణఖేడ్, అక్టోబర్ 2:



నూజీవీడు సీడ్స్‌కు చెందిన ఆధ్యా 1134 పత్తి రకం వివిధ వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడులు సాధించేందుకు అనుకూలంగా ఉందని సంస్థ సీనియర్ రీజినల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మనూర్ మండలంలో నిర్వహించిన ఆధ్యా 1134 పత్తి క్షేత్ర ప్రదర్శన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు రైతులు హాజరై పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యా 1134 పత్తి రకం అన్ని రకాల నేలలకు అనుకూలంగా ఉండటంతో పాటు చీడపీడలను తట్టుకునే లక్షణాలను కలిగి ఉందన్నారు. టొబాకో ట్రిక్ వైరస్‌ను తట్టుకోవడంతో పాటు అధిక వర్షాలు, బెట్ట పరిస్థితుల్లోనూ మంచి దిగుబడులు ఇచ్చే సామర్థ్యం ఉందని వివరించారు. పత్తి ఏరుకోవడం సులభంగా ఉండటంతో పాటు అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసుకునేందుకు ఈ రకం అనుకూలంగా ఉంటుందని తెలిపారు.క్షేత్రంలో ఒక్కో పత్తి మొక్కకు సగటున 60 నుంచి 84 వరకు కాయలు ఉన్నట్లు రైతులు తెలిపారు. ప్రస్తుత పంట పరిస్థితులను బట్టి ఎకరాకు 12 నుంచి 14 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేయడం ద్వారా దిగుబడితో పాటు రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉందని తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకున్నారు.కార్యక్రమంలో స్థానిక డీలర్ సహస్ర ఫర్టిలైజర్స్ యజమాని సుదర్శన్, నూజీవీడు సీడ్స్ టీమ్ లీడర్ ప్రవీణ్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు, స్థానిక రైతులు, పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు. క్షేత్ర ప్రదర్శనలో పంటను పరిశీలించిన రైతులు ఆధ్యా 1134 పత్తి రకంపై ఆసక్తి వ్యక్తం చేశారు.

పర్యావరణ స్పృహ లేని పాలనలో నీళ్ళ ఆధారిత అభివృద్ధి నమూనా

కన్నెగంటి రవి,తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ,టీపీజేఏసీ

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 03:

రాష్ట్రానికి, దేశానికి, ప్రజలకు సేవ చేసే పేరుతో ఎన్నికైన ప్రభుత్వాలకు, ప్రజా ప్రతినిధులకు పర్యావరణ స్పృహ సాధారణ ప్రజల కంటే మరింత ఎక్కువ ఉండాల్సి ఉంటుంది. బడ్జెట్ రూపొందించి ఖర్చు పెట్టే అధికారం, చట్టాలు చేసి, అమలు చేసే అధికారం ఉన్నంత మాత్రాన, అన్ని విషయాలలోనూ జ్ఞానం, అవగాహన ప్రభుత్వాలకు ఆటోమాటిక్ గా ఉంటుందన్న గ్యారంటీ ఏమీ లేదు.ఇలాంటి సమయంలో యూనివర్సిటీలు, శాస్త్రవేత్తల బృందాలు, ఉన్నతాధి కారులు ఆ బాధ్యతను సమర్థంగా, సకాలంలో , ప్రజల, పర్యావరణ కోణంలో ఆలోచించి నిర్వహించకపోతే, ప్రభుత్వాల ముందు చర్చకు పెట్టకపోతే, అవినీతి చక్రంలో తాము కూడా ఒక భాగంగా మారిపోతే, అంతిమంగా ప్రభుత్వ పెద్దల స్వార్థ ప్రయోజనాలే రాష్ట్ర అభివృద్ధి నమూనా రచిస్తాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఎదుర్కుంటున్నది ఈ సంకట పరిస్థితినే. సుదీర్ఘ కాలం పోరాడి ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న ప్రజలు, గత 12 ఏళ్లుగా ప్రభుత్వాలు అమలు చేస్తున్న పర్యావరణ స్పృహ ఏ మాత్రం లేని తప్పుడు అభివృద్ధి నమూనా దుష్పలితాలకు బలవుతున్నారు. తమ చేతుల్లో ఉన్న సహజ వనరులను కోల్పోతున్నారు. హక్కులను కోల్పోతున్నారు. మొత్తంగా తమ భవిష్యత్తును కోల్పోతున్నారు. ముఖ్యంగా నీళ్ళ కోణం లో చూస్తే ఇది స్పష్టంగా కనపడుతుంది. సహజ వనరయిన నీటికి ఎప్పుడూ ఒక పరిమితి ఉంటుంది. ఒక రాష్ట్రానికి, ఆ రాష్ట్రం గుండా ప్రవహించే అంతర్ రాష్ట్ర నదీ జలాలపై అధికారానికి కూడా ఒక పరిమితి ఉంటుంది. ప్రకృతి సహజ వనరైన నీళ్ళకు ఉండే పరిమితులను దృష్టిలో ఉంచుకోవడం అన్నిటి కన్నా ముఖ్యం. వాతావరణంలో వస్తున్న మార్పులు,పెరుగుతున్న ఉష్ణోగ్రతలు,భారీ వర్షాలు , అకాల వర్షాలు, ఆకస్మిక వరదలు, నీటి నిల్వకు ఉండే రిజర్వాయర్ల పరిమితులు, ఆయా రిజర్వాయర్లలో వచ్చే నిర్వహణా సమస్యలు, నదీ జలాలను రిజర్వాయర్ లకు చేర్చడానికి "లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ" అయ్యే అదనపు ఖర్చులు సరిగా లెక్క వేసుకోవలసి ఉంటుంది. ముఖ్యంగా నదుల నుండీ నీళ్ళను లిఫ్ట్ చేయడానికి, బోరు బావుల నుండీ పైకి తోడడానికి భారీ విద్యుత్ అవసరం. రాష్ట్ర బడ్జెట్ లో అందుకయ్యే ఖర్చు, ఆ నిధులకు ఉండే పరిమితులు, భూగర్భ జలాలు వేగంగా అడుగంటిపోవడం, రాష్ట్ర సగటు వర్షపాతానికి అనుగుణంగా, భూగర్భంలోకి నీరు ఇంకక పోవడం, భూగర్భంలో రాతి పలకలు, భారీ రసాయన ఎరువుల వినియోగం వల్ల, నీటిని నిలవ చేసుకునే సామర్థ్యాన్ని మన భూములు కోల్పోవడం, ఫలితంగా మన బావులు, బోరు బావులు వేగంగా ఎండిపోవడం – ఇవన్నీ కూడా సహజ సిద్ధంగా ఉండే పరిమితులుగా అర్థం చేసుకోవడం చాలా అవసరం. కానీ తెలంగాణ ప్రభుత్వాలు ఈ విషయాలపై కనీస అవగాహన లేకుండా, దృష్టి లేకుండా వ్యవహరిస్తున్నాయి. ప్రభుత్వ పెద్దలకు పర్యావరణ స్పృహ ఎలాగూ లేదు. వాతావరణంలో వస్తున్న మార్పుల గురించి, రాబోయే రోజుల్లో నీటికి ఏర్పడే కొరత గురించీ, ప్రపంచమంతా రోజూ చర్చించుకుంటున్న అంశాలు, మన ప్రభుత్వ పెద్దల చెవికి ఎక్కడం లేదని, వాళ్ళు ప్రోత్సాహిస్తున్న అభివృద్ధి నమూనా స్పష్టంగా మన ముందు కనపడుతుంది. 2019 నుండీ ఇప్పటి వరకూ రాష్ట్రంలో అవసరానికి మించి, వరి సేద్యానికి ఇచ్చిన ప్రోత్సాహం ఇందుకు ఒక బలమైన ఉదాహరణ. కెసిఆర్ ప్రభుత్వం కోటి ఎకరాల మాగాణం పేరుతో వరిని ప్రోత్సాహిస్తే, రేవంత్ ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ పేరుతో వరి సేద్యం మరింత పెరగడానికి కారణమయ్యింది. 50 రూపాయల విలువైన ఒక కిలో బియ్యం పండించడానికి 5000 లీటర్ల నీళ్ళు (కిన్లే వాటర్ బాటిల్ ధర ప్రకారం చూస్తే లక్ష రూపాయలు) కావాలనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటే, వరి సేద్యానికి ఎంత భారీ నీటి వినియోగం జరుగుతుందో తెలుస్తుంది. రాష్ట్ర అభివృద్ధి నమూనాలో భాగంగా ముందుకు వచ్చిన ఇథనాల్ కంపనీలు మన ప్రభుత్వాలకు పర్యవరణ స్పృహ లేదనడానికి మరో పెద్ద ఉదాహరణ. ఒక లీటర్ ఇథనాల్ తయారీకి కనీసం 8 నుండీ 10 లీటర్ల నీళ్ళు అవసరం. అంటే ఒక ఇథనాల్ కంపెనీకి రోజూ లక్షల లీటర్ల నీరు అవసరం. నీటి కొరత ఉండే తెలంగాణ రాష్ట్రంలో 30 ఇథనాల్ కంపెనీలకు అనుమతులు ఇవ్వడం ఎవరి ప్రయోజనాల కోసం? ప్రభుత్వాలకు ఉన్న మరో మోజు ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం. ఒక ఆయిల్ పామ్ మొక్కకు రోజూ 300 లీటర్ల నీరు అవసరం. సంవత్సరం పొడవునా అంత నీరు అందితేనే ఆ మొక్క బలంగా ఉంటుంది. ఎల్ నినో లాంటి పరిస్థితులు, భారీ ఉష్ణో గ్రతలు, తీవ్ర నీటి కొరత ఉన్న తెలంగాణ లో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడం నేరమే అవుతుంది. నిజానికి 1500 మిలీ మీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం, ఎప్పుడైనా 25 నుండీ 30 డిగ్రీల సగటు ఉష్ణోగ. ఉష్ణోగ్రతలు, 85 శాతం గాలిలో తేమ ఉండే వాతావరణ పరిస్థితులు అవసరమైన ఆయిల్ పామ్ సాగును , రాష్ట్రంలో ఏ మాత్రం అనువు గాని జిల్లాలు, ప్రాంతాలలో కూడా ప్రోత్సహించడం ఈ ప్రభుత్వానికి పర్యావరణ స్పృహ అసలు లేదనడానికి మరో ఉదాహరణ. తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి నగరీకరణ, డాటా సెంటర్ ల మోజు పుట్టింది. గ్రామాలను నాశనం చేసి ఫ్యూచర్ సిటీ నిర్మించడం, కొత్త కొత్త డాటా సెంటర్ ల నిర్మాణానికి కంపనీలతో అవగాహనా ఒప్పందాలు చేసుకోవడం ఇందులో భాగమే.ఈ రెండూ కూడా నీటిని అత్యధికంగా కోరుకునేవే. నగరాల పజలకు తాగు నీటి సరఫరాలో కూడా ఇప్పటికే కొరతను ఎదుర్కుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి విచక్షణ లేకుండా , రాష్ట్రంలో 5000 మెగావాట్ల సామర్థ్యంతో డాటా సెంటర్ లను ప్రోత్సహిస్తామని ప్రకటించడం చూస్తే, ప్రభుత్వ పెద్దలు, మంత్రులు, ఎంత నేరపూరితంగా ఆలోచిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. కొన్ని జిల్లాల ప్రజలు వినియోగించే తాగు నీటికి సరి సమానంగా ఒక కాంపౌండ్ లో ఉండే డాటాసెంటర్ నీటిని ఉపయోగిస్తుందనే సమాచారాన్ని ప్రజలకు చెప్పకుండా , బడా డాటా సెంటర్ ల నిర్మాణం కోసం ఒప్పందాలు చేసుకోవడం చూస్తే ఏమనాలి? 2016 లోనే డాటా సెంటర్ పాలసీ తెచ్చిన కెసిఆర్ ప్రభుత్వం, దానిని అమలు చేస్తున్న రేవంత్ ప్రభుత్వం ఒకే అభివృద్ధి నమూనాకు బొమ్మా, బొరుసూ గా ప్రజలు అర్థం చేసుకోవాలి. నీళ్ళ లాంటి సహజ వనరును ప్రజల నిజమైన అవసరాలకు ఉపయోగించాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, వికారాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్ లాంటి కరువు పీడిత ప్రాంతాల ప్రజలు ఒక వైపు ఆందోళనలు చేస్తున్నారు. మరో వైపు, దానికి భిన్నంగా నీటిని కార్పొరేట్ కంపనీలకు ప్రభుత్వాలు ధారాదత్తం చేస్తున్నాయి. గజ్వేల్ ప్రాంతంలో కోకోకోలా బాట్లింగ్ కంపెనీకి మిషన్ భగీరథ నీటిని బీఆర్ఎస్ ప్రభుత్వం సరఫరా చేస్తే, అమెజాన్ డాటా సెంటర్ కు, ఇథనాల్ కంపనీలకు ఇప్పటి ప్రభుత్వం మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తున్నది. అభివృద్ధి పేరుతో సాగుతున్న ఈ అభివృద్ధి నమూనా అత్యంత అప్రజాస్వామికమైనది. సామాజిక న్యాయానికి భిన్నమైనది. పర్యావరణ వ్యతిరేకమైనది.

దీనిని ప్రజలు ప్రతిఘటించాలి...

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా 9వ జాతీయ పోషణ మాసం



భూపాలపల్లి/గణపురం మీడియా టుడే అక్టోబర్ 3

గణపురం మండల కేంద్రంలో ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్స్ అరుణ రజిత ఆధ్వర్యంలో 9వ జాతీయ పోషణ మాసం రైతు వేదికలో ఘనంగా జరిగాయి సూపర్వైజర్స్ అరుణ రజితలు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పోషకాహార ప్రాముఖ్యత చిరుధాన్యాలు తృణధాన్యాలు ఆకుకూరలు కూరగాయలలో లభించే విటమిన్స్ మినరల్స్ గురించి వివరించారు 9వ జాతీయ పోషణ మాసం సందర్భంగా ఆకుకూరలతో చిరుధాన్యాలు వాటి ప్రాముఖ్యత స్త్రీలకు గర్భిణీలకు పిల్లలకు ఎంతో అవసరమని వారు వివరించారు అంతేగాక శ్రీమంతాలు అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించడం జరిగాయి ఈ కార్యక్రమంలో గణపురం ఉపసర్పంచి ఓరుగంటి కృష్ణ హెల్త్ డిపార్ట్మెంట్ ఓహెచ్ఓ రాజు ఏఎన్ఎం శ్రీలత అంగన్వాడీ టీచర్స్ ఆయాలు ఆశలు గర్భిణీలు బాలింతలు తల్లులు పిల్లలు పాల్గొనడం జరిగింది

క్లినికల్ ఫార్మసీలో నైపుణ్యాలు పెంచుకోవాలి: ఐపీఏ చైర్మన్ డాక్టర్ రమేష్ అడేపు

- ఫార్మ్-డి విద్యార్థులకు సూచన

. హోలీ మేరీ ఇన్స్టిట్యూట్‌లో క్లినికల్ ఫార్మసీ ప్రాక్టీస్‌పై వన్‌డే వర్క్‌షాప్



మీడియాటుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి (పన్నాల వివేకానంద రెడ్డి)అక్టోబర్ 3:

మారుతున్న వైద్యరంగానికి అనుగుణంగా ఫార్మ్-డి విద్యార్థులు తమ నైపుణ్యాలను ఎప్పటి కప్పుడు మెరుగుపరు చుకోవాలని ఐపీఏ (హాస్పిటల్ డివిజన్) చైర్మన్ డాక్టర్ రమేష్ అడేపు సూచించారు. ప్రిస్క్రిప్షన్‌ను సమగ్రంగా పరిశీలించి విశ్లేషించడంతో పాటు క్లినికల్ ఫార్మసిస్ట్‌లు, రోగుల మధ్య సమర్థవంతమైన పరస్పర సంబంధం అవసరమని తెలిపారు. మేడ్చల్ జిల్లాలోని కీసర మండలం బోగారం గ్రామంలోని హోలీ మేరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం 'క్లినికల్ ఫార్మసీ ప్రాక్టీస్'పై వన్‌డే వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రమేష్ అడేపు, హిట్స్ చైర్మన్ డాక్టర్ అరిమంద సిద్ధార్థ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రిస్క్రిప్షన్ విశ్లేషణపై అవగాహన: ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ అడేపు మాట్లాడుతూ,... ప్రిస్క్రిప్షన్‌ను క్షుణ్ణంగా పరిశీలించి విశ్లేషించడం ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చన్నారు. క్లినికల్ ఫార్మసీలో వస్తున్న ఆధునిక విధానాలను అధ్యయనం చేసి, వాటిని ఆచరణలోకి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. రోగి సంరక్షణలో క్లినికల్ ఫార్మసిస్ట్‌ల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

రోగి సంరక్షణకు ప్రాధాన్యం:


ఫార్మ్-డి విద్యార్థులకు క్లినికల్ ఫార్మసీ ప్రాక్టీస్, రోగుల సంరక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రిస్క్రిప్షన్ ఆడిటింగ్, విశ్లేషణ, రోగుల సంరక్షణలో క్లినికల్ ఫార్మసిస్ట్‌ల పాత్ర, ఆధునిక క్లినికల్ విధానాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

నూతన విధానాలను అందిపుచ్చుకోవాలి:

ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. రఘునందన్ మాట్లాడుతూ,.. విద్యార్థులు క్లినికల్ ఫార్మసీలో వస్తున్న కొత్త విధానాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, భవిష్యత్‌లో పేషెంట్ సేఫ్టీకి ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ సాయికిరణ్, సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథి డాక్టర్ రమేష్ అడేపును ఘనంగా సత్కరించారు.

సమ్మేటివ్ అసెస్‌మెంట్ బాహ్య మూల్యాంకనం ప్రారంభం

నర్సంపేట అక్టోబర్ 03,మీడియా టుడే.



వరంగల్ జిల్లా నర్సంపేట మండల పరిధిలోని 12 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 9వ తరగతి విద్యార్థుల సమ్మేటివ్ అసెస్‌మెంట్ బాహ్య మూల్యాంకనం శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నర్సంపేటలో ప్రారంభమైంది. ఈ బాహ్య మూల్యాంకనంలో తొమ్మిది మంది సహాయ పరీక్షకులు పాల్గొని విద్యార్థుల సమాధాన పత్రాలను నిబంధనల ప్రకారం మూల్యాంకనం చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి శిబిర అధికారి (క్యాంప్ ఆఫీసర్)గా నర్సంపేట మండల విద్యాధికారి భిక్షపతి వ్యవహరిస్తున్నారు. మూల్యాంకన కేంద్రం ఇన్‌చార్జిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ. రామకృష్ణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మూల్యాంకన ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు సీఆర్‌పీలు రవీందర్, సుధీర్, అనిల్, జస్ట్ శ్రావణ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ భరత్ తమ సేవలను అందిస్తున్నారు. మూల్యాంకనం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఆర్యవైశ్యులను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ నిరసన

ఎడ్మ సత్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు.. దిష్టిబొమ్మ దహనం



మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధిఅక్టోబర్ 03

కల్వకుర్తి పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులను కించపరిచేలా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు శుక్రవారం నిరసన చేపట్టారు. పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించి ఎడ్మ సత్యం దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఏ సామాజిక వర్గాన్నీ కించపరిచేలా మాట్లాడటం సరికాదని, ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తులు అన్ని వర్గాల మనోభావాలను గౌరవించాలని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పోలీసులకు ఫిర్యాదు

అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంపై ఫిర్యాదు చేశారు. ఆర్యవైశ్యులను కించపరిచేలా చేశారని ఆరోపిస్తున్న వ్యాఖ్యలపై సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలు నిర్ధారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.తమ సామాజిక వర్గాన్ని అవమానించేలా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల గౌరవం, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు శాంతియుతంగా నిరసన చేపట్టామని తెలిపారు. పోలీసులకు అందించిన ఫిర్యాదుపై సమగ్రంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు బచ్చూ రామకృష్ణ, పాపిశెట్టి రామ్, ఆమనగల్ పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేష్, వివిధ మండలాల ఆర్యవైశ్య సంఘం నాయకులు దాచేపల్లి దాచేపల్లి శ్రీను గోవింద్ శ్రీను ఆకుతోట రవికుమార్ పోలా హరికృష్ణ యుగంధర్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

గౌడ సంఘం అధ్యక్షునికి సభ్యత్వం గురించి వినతి పత్రం

భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే అక్టోబర్ 3



గణపురం మండల కేంద్రం లో నూతన సభ్యత్వం కోసం మన గణపురం గీత పారిశ్రామిక సంఘం ఆఫీసు వద్ద వినతి పత్రాలు గౌడ సంఘం అధ్యక్షులు మర్కా మొగిలి గౌడ్, కారోబార్ గుర్రం సదానందం గారికి సభ్యత్వ వినతి పత్రాలు ఇచ్చిన ఘనపూర్ ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, గుర్రం తిరుపతి గౌడ్, మోటపోతుల రాజన్న గౌడ్,దిండు రమేష్ గౌడ్, పల్లె రాజు గౌడ్, నాయకపు. ప్రసాద్ గౌడ్, మర్కా శ్రీను గౌడ్, మర్కా శివ కుమార్ గౌడ్, దుర్గం. రోహిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

ఆర్యవైశ్యులను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ నిరసన

ఎడ్మ సత్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు.. దిష్టిబొమ్మ దహనం

మీడియా టుడేకల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధిఅక్టోబర్ 03



కల్వకుర్తి పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులను కించపరిచేలా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు శుక్రవారం నిరసన చేపట్టారు. పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించి ఎడ్మ సత్యం దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఏ సామాజిక వర్గాన్నీ కించపరిచేలా మాట్లాడటం సరికాదని, ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తులు అన్ని వర్గాల మనోభావాలను గౌరవించాలని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పోలీసులకు ఫిర్యాదు

అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంపై ఫిర్యాదు చేశారు. ఆర్యవైశ్యులను కించపరిచేలా చేశారని ఆరోపిస్తున్న వ్యాఖ్యలపై సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలు నిర్ధారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.తమ సామాజిక వర్గాన్ని అవమానించేలా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల గౌరవం, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు శాంతియుతంగా నిరసన చేపట్టామని తెలిపారు. పోలీసులకు అందించిన ఫిర్యాదుపై సమగ్రంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు బచ్చూ రామకృష్ణ, పాపిశెట్టి రామ్, ఆమనగల్ పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేష్, వివిధ మండలాల ఆర్యవైశ్య సంఘం నాయకులు దాచేపల్లి దాచేపల్లి శ్రీను గోవింద్ శ్రీను ఆకుతోట రవికుమార్ పోలా హరికృష్ణ యుగంధర్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

గద్వాలలో పర్యటించిన టీఆర్పీ వ్యవస్థాపకుడు మల్లన్న



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 03)

తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న చేపట్టిన పాదయాత్ర ఆత్మకూరు మండలం కేంద్రం నుంచి గద్వాల మండలం కొత్తపల్లి మీదుగా గద్వాల పట్టణానికి చేరుకుంది. గద్వాల పట్టణంలో ప్రవేశించిన ఆయనకు ప్రజల నుంచి ఆదరణ లభించింది. ముందుగా గద్వాల కోటలోని ఎంఏఎల్ డి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కలందర్ బాషా షేక్ ను, అధ్యాపక బృందాన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. గద్వాల చరిత్రను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జోగులాంబ గద్వాల జిల్లాలోని కృష్ణవేణి చౌరస్తాలో ఏర్పాటుచేసిన రోడ్ షో కార్యక్రమంలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారము లభిస్తుందని అన్నారు. పార్టీలకు అతీతంగా బీసీలందరూ ఐక్యమై ఎన్నికల్లో పాల్గొని వారికి గెలుపుకు బీసీలు కృషి చేయాలని పిలుపునిచ్చారు

నేల బిల్కు ఎంపీపీ ఎస్ స్కూల్‌లో సరికొత్త వసతులు

ఎస్‌బీఐ సామాజిక బాధ్యత - విద్యార్థుల ఆరోగ్యానికి భరోసా!

చిన్నంబావి మీడియా టుడే అక్టోబర్ 3



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీస్) నెల్లబిల్కు గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) సోషల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా స్కూల్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ మరియు నూతన టాయిలెట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చిన్నంబావి ఎంఈఓ పి.ఆర్. రాజేందర్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థుల తాగునీటి అవసరాలు, పరిశుభ్రత కోసం ఈ వసతులు కల్పించినందుకు ఎస్‌బీఐయాజమాన్యానికి పాఠశాల హెచ్ఎం జి. రవి మరియుఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనిత. శివరాముడు, శివశంకర్, కరుణాకర్, రామస్వామి, గోపాల్ మరియు గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ఉప సర్పంచ్ కొమురయ్యకు నివాళులు

సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ పరామర్శ



పాలడుగుల నాగరాజు, మీడియా టుడే, చెన్నారావుపేట, అక్టోబర్ 03

మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ ఉప సర్పంచ్ కొత్త కొమురయ్య మృతి పట్ల సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ సంతాపం వ్యక్తం చేశారు.కొత్త కొమురయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన స్వగృహానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు భూక్య సురేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్, తూటి రమేష్, కక్కెర్ల శ్రీను, మాజీ ఉప సర్పంచ్ బానోత్ వీరన్న నాయక్, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లావుడ్యా వెంకన్న, నాయకులు బాధవత్ పెద్ద వీరు, బాధవత్ వీరు, వార్డు సభ్యుడు ఒంటరి రాజు, ఇస్లావత్ వీరు, బాధవత్ సురేష్, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఫయాజ్, బూత్ అధ్యక్షుడు తేజావత్ శివ, కరెడ్ల శివ, పడిదం కట్టస్వామి, బోనగిరి నర్సయ్య, తేజావత్ రాజు, బాధవత్ రవి, లావుడ్యా రవీందర్, చిలుక రాజేష్, పెండ్యాల నగేష్, త్రినేష్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్



నడిగూడెం, అక్టోబర్ 03. మీడియా టుడే:

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం పాఠశాల విద్యకు అత్యధిక నిధులు కేటాయిస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తుందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెస్ ఛార్జీలను పెంచిందన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ఈ ప్రాంత పాఠశాలల్లో మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఓ వెంకటరమణ,విద్యార్థులు పాల్గొన్నారు..

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నిరాశ్రయులైన కుటుంబానికి పూరి గుడిసె

ఏర్పాటు చేసిన మేకల సతీష్‌యాదవ్, శేఖర్‌యాదవ్,



చిన్నంబావి, మీడియా టుడే అక్టోబరు 3

చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామంలో నెల క్రిందటషార్ట్‌సర్క్యూట్ కారణంగా రొడ్డ బిచ్చన్నకు చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమై, ఇంటి సామగ్రి మొత్తం కాలిపోయిన ఘటనలో బాధిత కుటుంబానికిఅదే గ్రామనికి చెందిన మేకలసతీష్‌యాదవ్. రొడ్డ శేఖర్‌యాదవ్ శ్రీశైలంనిర్వాసితులు మేదరి రంగ స్వామి మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి తాత్కాలిక నివాసం ఏర్పాటు చేశారు.గ్రామ సర్పంచ్ కొత్త వెంకట్‌రెడ్డి రూ.15 వేలు, మాజీ సర్పంచ్ చక్రవర్తి రూ.10 వేలు, రొడ్డ శేఖర్‌యాదవ్, మేకలసతీష్‌యాదవ్ కలిసి రూ.12 వేలతో గురిసె ఏర్పాటు చేయించారు.ఇల్లు పూర్తిగాకాలిపోవడంతో కుటుంబానికి ఉండేందుకు ఇబ్బందులు ఏర్పడగా మేకల సతీష్‌యాదవ్, రొడ్డ శేఖర్‌యాదవ్ ముందుకొచ్చి పూరి గుడిసెను ఏర్పాటు చేశారు. అదే గ్రామానికి చెందిన శ్రీశైలం నిర్వాసితుల సభ్యుడు రంగస్వామి కూడా పెద్ద పరిమాణంలో పూరి గుడిసె ఏర్పాటుకు సహకరించారు.సర్పంచ్ కొత్త వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, విపత్తుల సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. ఇల్లు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి తమ వంతు సహాయం అందించామని, భవిష్యత్తులోనూ అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.గూడెం మాజీ సర్పంచ్ చక్రవర్తి ఈ మాట్లాడుతూ, అగ్నిప్రమాదంలో కుటుంబం సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులైన పరిస్థితి బాధాకరమన్నారు. ఇలాంటి సమయంలో గ్రామస్తులు, నాయకులు కలిసి బాధిత కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని, ప్రభుత్వం కూడా స్పందించి శాశ్వత నివాసం కల్పించాలని కోరారు.మేకల సతీష్‌యాదవ్ మాట్లాడుతూ, బాధిత కుటుంబం ఉండేందుకు తక్షణ అవసరంగా పూరి గుడిసెను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి తాత్కాలిక నివాసం ఏర్పాటు చేయడం ద్వారా కొంతమేర ఊరటకల్పించామని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహకారం అందించేందుకు గ్రామస్తులు ముందుకు రావాలని కోరారు.శ్రీశైలం నిర్వాసితుల సభ్యుడు రంగస్వామి మాట్లాడుతూ.. తాను కూడా గూడెం గ్రామానికి చెందినవాడినని, శ్రీశైలం ప్రాజెక్టు నీటిముంపు సమయంలో బతుకుదెరువు కోసం పెబ్బేరుకు వెళ్లాల్సి వచ్చిందని గుర్తుచేశారు. ప్రస్తుతం అగ్నిప్రమాదంతో ఇల్లు కోల్పోయిన కుటుంబం పరిస్థితిని చూసి తనవంతు సహాయం అందించానని తెలిపారు.అనంతరం శ్రీశైలం నిర్వాసితులు డాగోజీరావు. ఎస్ శ్రీనివాసులు రాఘవేంద్ర శెట్టి. జయరాం.సతీష్ యాదవ్ రంగస్వామి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ లేదా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి శాశ్వతంగా ఆదుకోవాలని గ్రామ నాయకులు కోరారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, శ్రీశైలం నిర్వాసితులు, స్థానికులు పాల్గొన్నారు.

అడిషనల్ ఎస్పీ కారుకు తప్పిన ప్రమాదం

టిప్పర్‌ను ఢీకొన్న కారు.. స్వల్పంగా దెబ్బతిన్న వాహనం

ములుగు, అక్టోబర్ 3 (మీడియా టుడే):

ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి రోడ్డులో ఫైర్‌స్టేషన్ సమీపంలో శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ములుగు అడిషనల్ ఎస్పీ (ఏఆర్) ప్రయాణిస్తున్న కారు స్వల్పంగా దెబ్బతింది. పోలీస్‌జూ స్టేషన్‌కు పని నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా మెయిన్‌రోడ్డుకు చేరుకునే సమయంలో కారు ముందున్న టిప్పర్‌ను వెనుక భాగంలో ఢీకొట్టినట్లు సమాచారం. ప్రమాదంలో అడిషనల్ ఎస్పీ ఎలాంటి గాయాలు లేకుండా క్షేమంగా బయటపడ్డారు. కారు స్వల్పంగా దెబ్బతినగా, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

తెలంగాణ రైజింగ్‌నా ?అనుముల ఫ్యామిలీ రైజింగ్‌నా?

దాసోజు శ్రవణ్ కుమార్ - బిఆర్ఎస్ ఎమ్మెల్సీ

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 03:



బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పమని ప్రశ్నిస్తుండు.(1): జీతాలు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నట్లు చెబుతున్నావ్ కదా.. మరి ఖూూ= కంపెనీకి రూ.6,000 కోట్లు ఎందుకు?(2): అసలు ఉద్యోగులేలేని ూవంంవతీఖిష్ కంపెనీకి రూ.200 కోట్ల విలువైన భూమి ఎందుకు?(3): ూఝఽఎష్ట్రప్ర దీఅశీస్త్రతీవవఅ పేరుతో రూ.1,000 కోట్ల పెట్టుబడి వెనుక అసలు నిధులు ఎవరివి?(4): ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాల్సిన సమయంలో వీవఎఱఅశీజవతీ పై ఇంత ప్రత్యేక శ్రద్ధ ఎందుకు?(5): ఒక్కసారిగా 23,000 బదుల మూసివేత గురించి పత్రికల్లో వార్తలు రావడం వెనుక కారణమేంటి?(6): ూష్ట్రశీఎఝ ఐవజవత్రీశీజూవతీం కు ూావీ=ఖ టెండర్లు దక్కడం వెనుక అసలు కథేంటి? (7):విదేశీ పర్యటనల తర్వాత ఎఐబఅఝఱ షోరూమ్‌ల వ్యవహారం ఎందుకు తెరపైకి వచ్చింది?ఇవన్నీ యాదృచ్ఛికాలేనా? ప్రజలకు సమాధానాలు చెప్పు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

భూసేకరణపై మొండిగౌరెల్లి రైతుల భగ్గుమన్న ఆందోళన

భూ జాబితాలో అవకతవకల ఆరోపణలు..

నాగార్జునసాగర్ రహదారిపై రాస్తారోకో

ఆర్డీవో, కలెక్టర్ వచ్చి స్పష్టత ఇవ్వాలని డిమాండ్



యాచారం, అక్టోబర్ 3 (మీడియా టుడే):

మండలంలోని మొండిగౌరెల్లి గ్రామంలో ఇటీవల చేపట్టిన భూసేకరణ ప్రక్రియలో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ బాధిత రైతులు శనివారం తీవ్ర ఆందోళనకు దిగారు. సర్వే నంబర్లు 19, 68, 127 పరిధిలోని భూముల సేకరణలో అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని, భూ జాబితాలో అసలైన రైతుల పేర్లకు బదులుగా బయటి వ్యక్తుల పేర్లు నమోదయ్యాయని రైతులు ఆరోపించారు.తొలుత యాచారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. అధికారుల నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతో ఆందోళనను తీవ్రతరం చేసి కుటుంబసమేతంగా నాగార్జునసాగర్--హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు.

అసలైన రైతుల పేర్లు ఎక్కడ..?

ప్రభుత్వం సేకరించిన భూములకు సంబంధించిన జాబితాలో భూములు కలిగిన అసలైన రైతుల పేర్లు లేకుండా, స్థానికంగా భూములు లేని బయటి వ్యక్తుల పేర్లు నమోదయ్యాయని రైతులు ఆరోపించారు. తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన రైతుల పేర్లను జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. భూసేకరణ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని కోరారు.

కలెక్టర్, ఆర్డీవో రావాలని డిమాండ్

తమ సమస్యపై ఆర్డీవో, జిల్లా కలెక్టర్ స్వయంగా స్పందించి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు రహదారి నుంచి కదిలేది లేదని రైతులు స్పష్టం చేశారు. రాస్తారోకో కారణంగా నాగార్జునసాగర్--హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.


తహసీల్దార్ అయ్యప్ప వివరణ

రైతుల ఆందోళనపై తహసీల్దార్ స్పందిస్తూ.. భూ జాబితాలో పేర్లు రాని అర్హులైన రైతులు తమ భూమికి సంబంధించిన వివరాలు, ఆధారాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. స్థానిక రైతులకు బదులుగా బయటి వ్యక్తుల పేర్లు నమోదై ఉంటే ఆ వివరాలను కూడా అధికారులకు తెలియజేయాలని కోరారు. భూములు, రికార్డులను పరిశీలించి అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

జ్యోతిర్వాస్తు విద్యాపీఠం లో ఘనంగా ఆరుద్రాష్టమి వ్రతం

వ్రత క్రతువుకు హాజరైన జగ్గారెడ్డి,నిర్మలా జగ్గారెడ్డి

2700 మంది మహిళలతో సామూహిక వ్రతం



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, అక్టోబర్ 03.

ఫసల్ వాడిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో పీఠాధిపతి మహేశ్వర శర్మ సిద్ధాంతి పర్యవేక్షణ లో ఆరుద్రాష్టమి వ్రత క్రతువు కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గారెడ్డి పాల్గొన్నారు. అరుద్రాష్టమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. 2700 మంది మహిళలతో సామూహిక ఆరుద్రాష్టమి వ్రతాన్ని నిర్వహించారు. నిర్మలా జగ్గారెడ్డి సైతం ఈ వ్రతం లో పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా ఆరుద్రాష్టమి మహత్యం, అమ్మవారి విశిష్టత, పూజా విధానాలను నిర్వాహకులు భక్తులకు వివరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రత్యేక పూజలతో ఫసల్‌వాది జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంగేరి శ్రీహరి, జ్యోతిర్వాస్తు విద్యాపీఠం నిర్వాహకులు పాల్గొన్నారు

నైపుణ్య శిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, భాషా ప్రావీణ్యం పెంపొందించుకోవాలి

వికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ



సంగారెడ్డిజిల్లా, మీడియా టుడే బ్యూరో, అక్టోబర్ 03.

విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యతోపాటు వృత్తి నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, భాషా ప్రావీణ్యాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. నైపుణ్య శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు.సంగారెడ్డి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను శనివారం మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాలలోని వివిధ ఒకేషనల్ శిక్షణ విభాగాలను ఆయన పరిశీలించారు. అందిస్తున్న కోర్సులు, శిక్షణా విధానాలు, విద్యార్థులకు కల్పిస్తున్న ఆధునిక సౌకర్యాల గురించి కళాశాల యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి విద్యా ప్రణాళికలు, భవిష్యత్తు లక్ష్యాలు, ఉపాధి అవకాశాలపై చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు పలు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఐటీఐలను ఆధునికీకరిస్తూ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో సాధారణ విద్యతోపాటు నైపుణ్య ఆధారిత కోర్సులు అభ్యసించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకొని, వాటిలో నైపుణ్యం సాధించడం ద్వారా దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా వైద్య, ఆరోగ్య రంగాల్లో నైపుణ్యం కలిగిన సిబ్బందికి ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందన్నారు.నర్సింగ్ విద్యార్థులకు వివిధ దేశాల్లో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు. ఈ అవకాశాలను వినియోగించుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నర్సింగ్ విద్యార్థులకు జర్మన్, జపనీస్ భాషల్లో శిక్షణ అందిస్తోందని తెలిపారు. వృత్తి నైపుణ్యంతోపాటు విదేశీ భాషల్లో ప్రావీణ్యం సంపాదిస్తే అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన అవకాశాలు పొందేందుకు వీలుంటుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, భాషా సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు క్రమశిక్షణతో కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త విషయాలను నేర్చుకుంటూ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని పేర్కొన్నారు. వృత్తి విద్యా కోర్సులు యువతకు స్వయం ఉపాధి పొందడంతోపాటు వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధించేందుకు దోహదపడతాయని అన్నారు.సంగారెడ్డి పట్టణంలో ఆధునిక సౌకర్యాలతో వికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు వృత్తి నైపుణ్య శిక్షణ అందించేలా కళాశాల యాజమాన్యం కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసేలా విద్యా సంస్థలు నూతన కోర్సులు, ఆధునిక శిక్షణా విధానాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు.కళాశాల ప్రారంభంతో సంగారెడ్డి ప్రాంత విద్యార్థులకు ఒకేషనల్ విద్య, నైపుణ్య శిక్షణకు మరిన్ని అవకాశాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సరోగసీ దరఖాస్తులపై కఠిన పరిశీలన

- వైద్య అవసరం, చట్టబద్ధత, పారదర్శకత, నైతిక ప్రమాణాలకు ప్రాధాన్యం.. 5 దరఖాస్తుల్లో 3కు ఆమోదం

మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (పన్నాల వివేకానంద రెడ్డి) అక్టోబర్ 3:

సరోగసీ ప్రక్రియలో వైద్యపరమైన అవసరం, చట్టబద్ధత, పారదర్శకత, నైతిక ప్రమాణాలకు ప్రాధాన్యం ఇస్తూ జిల్లా స్థాయి ఏఆర్టీ/సరోగసీ బోర్డు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించింది. భవిష్యత్ తల్లి--శిశు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి దరఖాస్తును వైద్య, చట్టపరమైన అంశాల ఆధారంగా సమగ్రంగా పరిశీలించిన అనంతరం నిర్ణయం తీసుకుంది. డీఎంహెచ్ఓ డాక్టర్ కె. ఆనంద్ అధ్యక్షతన శనివారం జిల్లా స్థాయి ఏఆర్టీ/సరోగసీ బోర్డు సమావేశం నిర్వహించారు.

వైద్యపరమైన అంశాలపై పరిశీలన

గర్భధారణకు సంబంధించిన వైద్యపరమైన సమస్యలు, గర్భస్థ శిశువును మోసే సామర్థ్యం, ఇతర ప్రత్యామ్నాయ చికిత్సల అవకాశాలు తదితర అంశాలను బోర్డు పరిశీలించింది. ఈ అంశాలపై నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంది. సమావేశంలో గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవీలత, శిశు వైద్య నిపుణులు డాక్టర్ శివ కిరణ్ పాల్గొన్నారు.

5 దరఖాస్తుల్లో 3కు ఆమోదం

సరోగసీకి సంబంధించిన మొత్తం ఐదు దరఖాస్తులను బోర్డు సమగ్రంగా పరిశీలించింది. సరోగసీ (నియంత్రణ) చట్టం--2021 నిబంధనలు, నిర్దేశిత వైద్య ప్రమాణాలు, దరఖాస్తుదారుల అర్హతలు, సంబంధిత పత్రాలను పరిశీలించిన అనంతరం మూడు దరఖాస్తులకు ఆమోదం తెలిపింది. ఆయా దరఖాస్తులకు వైద్య ధ్రువీకరణ పత్రాలను జారీ చేసింది.

అక్రమాలకు తావులేకుండా చర్యలు

సరోగసీ ప్రక్రియలో అక్రమాలు, దుర్వినియోగం, వాణిజ్య



ప్రయోజనాలకు తావులేకుండా చట్టపరమైన నిబంధనలను కఠినంగా అమలు చేయాలని బోర్డు స్పష్టం చేసింది. అర్హత కలిగిన దంపతులకు మాత్రమే పూర్తి వైద్యపరమైన, చట్టబద్ధమైన పరిశీలన అనంతరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తామని డీఎంహెచ్ఓ డాక్టర్ కె. ఆనంద్ తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 3:

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పీఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు యాల్ల అమర్నాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపెల్లి ఆనంద్ రావు అన్నారు. రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడారు. సమస్యలు పరిష్కరించి,ఉపాధ్యాయ సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తామన్నారు. పాఠశాలల, ఉపాధ్యాయుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గాజంగి రాజేశం, జాదవ్ వసంత రావు, గాజుల కిరణ్, బెజ్జంకి హరికృష్ణ, సింగాపూర్ పర్యటనకు వెళ్లి వచ్చిన కదుకుంట్ల అభయ్ రాజ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అంతడుపుల గంగారాజం, దొంతి సతీష్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రాపర్తి నర్సయ్య, కన్నవేని మల్లారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, బొమ్మకంటి రవి కుమార్, రాష్ట్ర కార్యదర్శి లక్కడి రాజరెడ్డి, హైస్కూల్ ఇంచార్జి రాజా రాజశేఖర్, తరంగిని, శోభ, సుజాత, రమ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతీ శిశు మందిరం అభివృద్ధికి రూ.1.10 లక్షల విరాళం

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 3:



రాయికల్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరం అభివృద్ధికి....భవన నిర్మాణానికి సిరికొండకు చెందిన కోడిపెల్లి కుటుంబ సభ్యులు లక్ష పదివేల రూపాయలు విరాళంగా అందజేశారు. సిరికొండ మాజీ ఉపసర్పంచ్ కోడిపెల్లి సునీత రవీందర్ రెడ్డి యాభై వేల రూపాయలు, రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి కోడిపెల్లి కవిత గోపాల్ రెడ్డి వేల రూపాయలు, కోడిపెల్లి రాజమణి గోపాల్ రెడ్డి పది వేల రూపాయలు శ్రీ సరస్వతీ శిశు మందిరం భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు బోడుగం మోహన్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తురగ రాజా రెడ్డి, మామిడాల లక్ష్మీనారాయణ, కడకుంట్ల ప్రభాకర్, కుర్మ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన




రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 3:

రాయికల్ మండలం మూటపల్లి గ్రామపంచాయతీని శనివారం జడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి సందర్శించారు. చేయూత పెన్షన్ దరఖాస్తులను పరిశీలించారు. రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూడాలని, రుపయోగంగా ఉన్న పాత భవనానికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో చిరంజీవి, సర్పంచ్ కీర్తన రమేష్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాల, అల్లిపూర్ పిఎసిఎస్ లకు నూతన చైర్మన్లు





రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 3:

రాయికల్ మండలం ఇటిక్యాల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గా మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, అల్లిపూర్ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గా తంగేళ్ల రమేష్ లను నియమిస్తూ శనివారం ప్రభుత్వం జీవో జారీ చేసింది.13 మంది సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నూతన చైర్మన్లు మాట్లాడుతూ రైతుల సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.

కోర్టు ఆదేశాల మేరకే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయింది

యాచారం, అక్టోబర్ 3(మీడియా టుడే):



నందివనపర్తి గ్రామంలోని భూ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో రెవెన్యూ రికార్డులను తారుమారు చేశారన్న ఆరోపణలు అవాస్తవమని భూ కొనుగోలుదారులు మహమ్మద్ హైమద్, ఖలీల్ సిద్దిక్ తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని స్పష్టం చేశారు.సర్వే నంబర్ 361/ఆూ, ఖాతా నంబర్ 155లోని 5 ఎకరాల 11 గుంటల భూమికి సంబంధించి ఓఎస్ నంబర్ 547/2021లో ఇబ్రహీంపట్నం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు 2022 జూలై 26న విక్రయ పత్రం అమలు చేయాలని తీర్పునిచ్చిందన్నారు. అనంతరం ఈపీ నంబర్ 18/2023లో కోర్టు ఆదేశాల మేరకు సేల్‌డీడ్ రిజిస్ట్రేషన్ జరిగినట్లు పేర్కొన్నారు.తెలంగాణ హైకోర్టులో దాఖలైన రిట్ పిటిషన్ నంబర్ 35037/2025లోనూ 2025 నవంబర్ 19న ఆదేశాలు వెలువడ్డాయని తెలిపారు. కోర్టు నిర్దేశించిన విధానం, స్లాట్ బుకింగ్ ఆధారంగానే రిజిస్ట్రేషన్ జరిగినట్లు చెప్పారు. ఈ ప్రక్రియలో తహసీల్దార్ లేదా రెవెన్యూ సిబ్బంది రికార్డులను తారుమారు చేయలేదన్నారు.భూమి కొనుగోలు చేసినప్పటికీ విక్రేత రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో కోర్టును ఆశ్రయించామని, కోర్టు ఆదేశాల మేరకే రిజిస్ట్రేషన్ పూర్తయిందని కొనుగోలుదారులు తెలిపారు. ఈ వ్యవహారంపై అభ్యంతరాలుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సూచించారు.

అంతారంలో రీ సర్వే నోటీసుల పంపిణీ

రైతుల అభ్యంతరాల స్వీకరణకు అవకాశం

వివరాలను పరిశీలించనున్న అధికారులు



కొడిపల్లి, అక్టోబర్ 3 (వీడియో టుడే)

కొడిపల్లి మండలం అంతారం రెవెన్యూ గ్రామానికి సంబంధించి చేపట్టిన రీ సర్వే ప్రక్రియ పూర్తయినట్లు కొడిపల్లి తహసీల్దార్ తెలిపారు. రీ సర్వేలో నమోదు చేసిన భూముల వివరాల ఆధారంగా గ్రామంలోని సంబంధిత రైతులకు నోటీసులు జారీ చేసి, శనివారం గ్రామంలో వాటిని పంపిణీ చేసినట్లు అధికారులు వెల్లడించారు.రీ సర్వే ద్వారా భూముల హద్దులు, విస్తీర్ణం, ల్యాండ్ పార్సిల్ మ్యాప్స్ (ఎల్‌పీఎంలు), సంబంధిత రైతుల వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు. రీ సర్వేలో నమోదైన వివరాలను రైతులు పరిశీలించుకుని, తమ భూములకు సంబంధించిన వివరాల్లో ఏవైనా అభ్యంతరాలు, తప్పులు లేదా మార్పులు ఉన్నట్లు గుర్తిస్తే నోటీసుల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.రైతుల నుంచి అందే అభ్యంతరాలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన రికార్డులను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పేర్కొన్నారు. రీ సర్వే ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ, రైతులకు తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలియజేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.అంతారం రెవెన్యూ గ్రామం మొత్తం 869 ఎకరాల 22 గుంటల విస్తీర్ణంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. రీ సర్వే ప్రక్రియలో మొత్తం 1,028 ల్యాండ్ పార్సిల్ మ్యాప్స్ (ఎల్‌పీఎంలు), వాటికి సంబంధించిన రైతుల వివరాలను నమోదు చేసినట్లు వెల్లడించారు. భూముల వివరాలు భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావులేకుండా స్పష్టంగా ఉండేలా రీ సర్వే ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు.నోటీసులు అందుకున్న రైతులు వాటిలో పేర్కొన్న తమ భూముల విస్తీర్ణం, హద్దులు, ఇతర వివరాలను పూర్తిగా పరిశీలించాలని అధికారులు సూచించారు. వివరాల్లో ఏవైనా అభ్యంతరాలు లేదా తప్పులు ఉన్నట్లయితే నిర్ణీత విధానంలో సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. రైతుల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిశీలించి, అర్హత ఉన్న మార్పులను నిబంధనల మేరకు రికార్డుల్లో సరిచేసే చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.రీ సర్వే నోటీసుల పంపిణీతో తమ భూముల వివరాలను మరోసారి పరిశీలించుకునే అవకాశం రైతులకు లభించిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు.

బాధితులపై డిఎల్పీవో ఆగ్రహం

విచారణ పేరుతో కాలయాపనపై గ్రామంలో తీవ్ర నిరసన ! -? సమగ్ర విచారణ జరపకుండానే సంతకాల కోసం ఒత్తిడి?

? అధికారి తీరుపై మండిపడుతున్న బానోజీపేట బాధితులు -? ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరిగినా దక్కని న్యాయం !

నర్సంపేట, అక్టోబర్ 03 మీడియా టుడే న్యూస్

నర్సంపేట మండలం బానోజీపేట గ్రామంలో స్థానిక సమస్యలు, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ బాధితులు సమర్పించిన వినతిపత్రంపై అధికారులు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులే, ప్రశ్నించిన బాధితులపై నిరసన వ్యక్తం చేస్తూ దూషించడం పట్ల గ్రామంలో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.?అసలేం జరిగింది??బానోజీపేట గ్రామానికి చెందిన కొందరు బాధితులు గ్రామపంచాయతీలోని కొన్ని అంశాలపై విచారణ జరిపి న్యాయం చేయాలని దిగువ స్థాయి అధికారుల నుండి డివిజనల్ పంచాయతీ అధికారి (ఙూూ) గారికి దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు అందజేసిన సమయానికి స్పందించని అధికారులు, రెండు వారాల తర్వాత వెరిఫికేషన్‌కు వస్తామని చెప్పారు. అయితే, బాధితులకు ఎలాంటి అధికారిక సమాచారం లేదా రశీదు (=వషవఱజూ) ఇవ్వకుండా కేవలం గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా మౌఖికంగా వర్తమానం పంపడంతో బాధితులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.?విచారణ చేయకుండా సంతకాల ఒత్తిడి:?ఇటీవల గ్రామానికి వచ్చిన డిఎల్పీవో, పంచాయతీకి సంబంధించిన రికార్డులు, వెరిఫికేషన్ బుక్స్ అన్నింటినీ స్వాధీనం చేసుకుని, "వారం రోజుల్లో విచారణ పూర్తి చేసి చెప్తాను" అని తెలిపారు. అయితే, అసలైన సమాజ విచారణ (ూబఎశ్రీఱష ఎవతీఱటఱషa్‌ఱశీఅ) పూర్తికాకుండానే, విచారణ పూర్తయినట్లుగా ఐదుగురు బాధితులను సంతకాలు చేయాలని డిఎల్పీవో ఆదేశించారు.?దీనిపై స్పందించిన బాధితులు --- "ఇంకా క్షేత్రస్థాయి విచారణే పూర్తికాలేదు, మా ముందేం విచారించకుండానే సంతకాలు ఎలా పెడతాం?" అని ప్రశ్నించారు. బాధితుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయిన సదరు డిఎల్పీవో, "సంతకాలు పెడితే పెట్టండి, లేకపోతే మానెయ్యండి" అంటూ నిర్లక్ష్యంగా, బాధితులను తీవ్రంగా దూషిస్తూ మాట్లాడారని బాధితులు ఆరోపిస్తున్నారు.?ప్రజాస్వామ్యంలో న్యాయం జరిగేది ఎలా??ప్రజా సమస్యలను పరిష్కరించి, అక్రమాలను వెలికితీయాల్సిన బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న అధికారి ఇలా బాధితులపై దౌర్జన్యంగా మాట్లాడటంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. "ప్రజలకు న్యాయం చేయాల్సిన అధికారులే ఇలా నిర్లక్ష్యంగా మాట్లాడితే ఇక మాకు న్యాయం ఎక్కడ జరుగుతుంది? ప్రజాధనాన్ని కాపాడాల్సిన అధికారులే ఇలా వ్యవహరిస్తే ఎవరికి చెప్పుకోవాలి?" అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.?ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, సమగ్ర విచారణ జరిపించి, బాధితులపై దుర్భాషలాడిన సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని బానోజీపేట గ్రామ బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

తుమ్మలతో సర్వోత్తం రెడ్డి భేటీ

- రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి మర్యాదపూర్వక సమావేశం
- తుమ్మల నాగేశ్వర్ రావుతో ఎన్నికల అంశాల చర్చ



ఖమ్మం, అక్టోబర్ 3 :
నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు తాజా రాజకీయ పరిణామాలు, పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటర్ల భాగస్వామ్యం, ఎన్నికల ప్రక్రియలో అవగాహన పెంపు వంటి అంశాలు సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. నియోజకవర్గ పరిధిలోని యువత, ఉద్యోగార్థులు, విద్యావంతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా అభిప్రాయాల మార్పిడి జరిగినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలు కీలకంగా మారుతున్న తరుణంలో పట్టభద్రుల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాల్సిన అవసరాన్ని నాయకులు చర్చించినట్లు తెలుస్తోంది. ఓటర్లతో మరింత చేరువ కావడానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం. పట్టభద్రుల ఓటర్ల నమోదు, ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడం, ప్రజాస్వామ్య వ్యవస్థలో వారి పాత్ర వంటి అంశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని సమావేశంలో ప్రస్తావించినట్లు తెలిసింది. ఎన్నికల సమయంలో ప్రతి ఓటరు తన హక్కును వినియోగించుకోవడం ముఖ్యమని నాయకులు అభిప్రాయపడినట్లు సమాచారం. నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి భవిష్యత్ కార్యాచరణ, ప్రచార కార్యక్రమాలు, ప్రజలతో మమేకం అయ్యే విధానాలపై కూడా సమావేశంలో చర్చ జరిగినట్లు రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి. ఈ భేటీ అనంతరం రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి మంత్రికి కృతజ్ఞతలు తెలియజేయగా, ప్రజలకు సేవ చేసే లక్ష్యంతో ముందుకు సాగాలని తుమ్మల నాగేశ్వర్ రావు ఆకాంక్షించినట్లు పార్టీ నాయకులు వెల్లడించారు.

పిల్లల డిజిటల్ భద్రతకు..

మొదటి పేజీ తరువాయి

పిల్లల రక్షణ కోసం మహిళల భద్రత విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక సైబర్ ప్రయోగశాలలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ భద్రతపై అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులనే సైబర్ అవగాహన దూతలుగా తీర్చిదిద్దుతూ తోటి విద్యార్థులకు భద్రతా సూచనలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పిల్లల హక్కుల పరిరక్షణలో విద్యా వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. పాఠశాల విద్యాశాఖతో న్యాయ సేవల సంస్థలు కలిసి పనిచేస్తున్నాయని, ఉపాధ్యాయుల ద్వారా పిల్లలకు చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు వేలాది మంది బాలల సంరక్షణ అధికారులకు ప్రత్యేక శిక్షణ అందించామని వెల్లడించారు. పిల్లలు సైబర్ నేరాల బారిన పడకుండా తల్లిదండ్రులు కూడా అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ కోసం ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అత్యవసర సైబర్ ఫిర్యాదుల కోసం 1930, బాలల సహాయ వాణి కోసం 1098 సంఖ్యలను ప్రతి తల్లిదండ్రి, ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని సూచించారు. న్యాయం అంటే కేవలం నేరస్తుడికి శిక్ష విధించడం మాత్రమే కాదని, బాధితుడి జీవితాన్ని తిరిగి గాడిలో పెట్టడం, గౌరవాన్ని పునరుద్ధరించడం, ముఖ్యంగా పిల్లల కోల్పోయిన బాల్యాన్ని తిరిగి అందించడమే నిజమైన న్యాయమని పేర్కొన్నారు. న్యాయ సేవల ప్రాధికార సంస్థల కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతుతో నిలుస్తుందని స్పష్టం చేస్తూ, ఉచిత న్యాయ సేవల కోసం సిద్ధం చేసిన సంచార లోక్ అదాలత్ వాహనాలను ఈ సందర్భంగా ప్రారంభించారు.


జవహర్ ద్వీప్‌కు..

మొదటి పేజీ తరువాయి

సముద్ర పర్యావరణ పరిరక్షణలో ఓడరేవుల పాత్ర కీలకమని కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ పేర్కొన్నారు. పరిశుభ్రమైన పోర్టులు, కాలుష్య రహిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణలో జవహర్ ద్వీప్ ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. దేశంలోని ఇతర ఓడరేవుల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రత ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. జవహర్ ద్వీప్ సాధించిన ఈ గుర్తింపు పర్యావరణ పరిరక్షణ దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు.

డంపింగ్ యార్డులో కార్మికుడి మృతి

- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్
- రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి
- భద్రతా లోపాలపై విచారణ చేపట్టాలి
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 3:
కాప్రా సర్కిల్ పరిధిలోని రామ్‌కీ సాజెట్ డంపింగ్ యార్డులో విద్యుత్ షాక్‌కు గురై శివ అనే కార్మికుడు మృతి చెందిన ఘటనపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనాస్థలాన్ని సందర్శించిన ఆయన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అనంతరం డంపింగ్ యార్డు వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డులో పనిచేస్తున్న కార్మికుల భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ విషాద ఘటన చోటుచేసుకుందని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని అధికారులను కోరారు. ఘటనకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం అందించడంతో పాటు కుటుంబంలోని ఒకరికి ఉపాధి కల్పించాలని బండారి లక్ష్మారెడ్డి కోరారు. కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం, సంబంధిత సంస్థలు తక్షణమే స్పందించాలని అన్నారు. శివ కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్, యంత్రాల నిర్వహణ బాధ్యతలు చూసే సంస్థల పాత్రపై పూర్తిస్థాయి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డులోని యంత్రాలు, విద్యుత్ వ్యవస్థలు, భద్రతా ప్రమాణాలను వెంటనే పరిశీలించి లోపాలను సరిదిద్దాలని సూచించారు. కార్మికులకు అవసరమైన రక్షణ పరికరాలు తప్పనిసరిగా అందించాలని అన్నారు.ఈ సందర్భంగా కొందరు కార్మికులు చెత్త బండ్‌కు సిద్ధమవుతున్నట్లు తెలియజేయగా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చెత్త బండ్ కార్యక్రమాన్ని చేపట్టవద్దని ఎమ్మెల్యే కోరారు. సమస్యల పరిష్కారం కోసం చట్టబద్ధమైన మార్గాల్లో పోరాటం కొనసాగించాలని సూచించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా డంపింగ్ యార్డుల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని బండారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్మికులు, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ ఆందోళన

- అక్టోబర్ 6న జిల్లా కేంద్రాల్లో నిరసనలు
- నవంబర్ 1న ఢిల్లీ ముట్టడికి పిలుపు
- ఎన్నికల సంఘం తీరుపై మహేష్ గౌడ్ విమర్శలు



హైదరాబాద్, అక్టోబర్ 3:
ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. అర్హత కలిగిన లక్షలాది మంది పౌరుల ఓట్లు తొలగిస్తున్నారంటూ ఆరోపించారు. ఈ అంశంపై ఇండియా కూటమికి చెందిన అన్ని రాజకీయ పార్టీలు కలిసి దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. అక్టోబర్ 6న జిల్లా ప్రధాన కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమాలు చేపడతామని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. అనంతరం అక్టోబర్ 8న ఇండియా కూటమి పక్షాలన్నీ కలిసి లోక్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం ఈ పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని పేర్కొన్నారు. నవంబర్ 1న "ఛలో ఢిల్లీ" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని ప్రతిపక్ష పార్టీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, దాన్ని కాపాడటం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘం వ్యవహార తీరుపై కూడా మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో నిజమైన ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా జరగాలని కోరుతూ ఈ అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారంటూ విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను స్వతంత్రంగా పనిచేయనివ్వాలని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఇండియా కూటమి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ఆందోళన కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు.

ప్రేమ వ్యవహారం విషాదాంతం

- ప్రియురాలిపై దాడి చేసిన యువకుడు
- భవనం పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నం
- చికిత్స పొందుతూ యువకుడి మృతి





విజయవాడ, అక్టోబర్ 3:
విజయవాడ నగరంలోని న్యూ రాజరాజేశ్వరి పేటలో శనివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రేమ వ్యవహారంలో తలెత్తిన విభేదాల నేపథ్యంలో ఓ యువకుడు తన ప్రియురాలిపై పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో యువతి తీవ్రంగా గాయపడగా, అనంతరం యువకుడు భవనం పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం, మహాలక్ష్మి, చిన్నారావు కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. అయితే ఇటీవల వారి మధ్య అనుమానాలు, వ్యక్తిగత విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో శనివారం ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదం ఘర్షణకు దారితీసింది. ఆగ్రహానికి గురైన చిన్నారావు పదునైన ఆయుధంతో మహాలక్ష్మిపై దాడి చేసినట్లు సమాచారం. దాడిలో మహాలక్ష్మి మెడ భాగంలో తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే ఆమెను సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు ప్రత్యేక నిఘా ఉంచినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, దాడి అనంతరం చిన్నారావు సమీప భవనం పైకి వెళ్లాడు. కొద్ది సేపటి తర్వాత భవనం పై నుంచి కిందికి దూకడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు అతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించే ప్రయత్నం చేశారు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న చిన్నారావు పరిస్థితి విషమించడంతో అనంతరం మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఘటనకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

శ్రీసిటీలో బాయిలర్

మొదటి పేజీ తరువాయి



తీవ్ర గాయాలతో మరో ఇద్దరిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ వారు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ కూడా ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది అత్యంత బాధాకరమైన సంఘటన అని పేర్కొంటూ మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆయన, గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర హోంమంత్రి అనిత కూడా ఘటనపై స్పందించి తిరుపతి జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించడంతో పాటు మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ప్రమాదానికి గల కారణాలను గుర్తించేందుకు అధికారులు విచారణ చేపట్టగా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103